శ్రీధరాయనమః.

TL. 13

శ్రీరామచంద్రచరణారవింద మిళిందాయమానమానస

సకలశాస్త్రార్థవారిరంస

పైడిమఱ్ఱి పద్మనాభాధ్వరిరంసకృపాభూషణ

పర్వతరాజతనయ

వేంకటపతి

విరచితంబగు

చంద్రాంగదచరిత్రము.

ట.4243
1990

ఇది

శ్రీమదముద్రితగ్రంథచింతామణ్యధిపతియగు

పూండ్ల రామకృష్ణయ్యచే బరిష్కరింపబడి

పీఠికాసహితముగ

శ్రీమత్సరస్వతీనిలయముద్రాక్షరశాలయందు

ముద్రితమై

పూండ్ల రామకృష్ణయ్యగారిచే

ప్రకటితమయ్యెను.

నెల్లూరు.

1897

రిజిష్టర్డు కాపిరైటు.

TEL
1394

ప్ర క ట న ము.

ఈచంద్రాంగదచరిత్రమును మేము పెక్కువ్రాఁతప్రతులతోఁ దప్పులసరిజూచి పీఠికతోఁ జేర్చి ముద్రింపించి ప్రకటించి 1867 వ సంవత్సరపు 25-వ ఆక్టు ప్రకారము రిజస్టర్డుకాపిరైట్టు చేయించియున్నారము గావున దీనిని మఱెవ్వరుముద్రింపఁగూడదు.

ఇట్లు,
పూండ్ల రామకృష్ణయ్య.
శ్రీ "అముద్రితగ్రంథచింతామణి"
పత్రికాధిపతి.
నెల్లూరు.

శ్రీ

లక్ష్మీనృసింహాయనమః.

---

1. క॥ శ్రీపూండ్లవంశరత్నక । లాపా హృతకాకవిప్రలాపా గోప
శ్రీపార్యాపకృపాయు । ద్దీపితసాహిత్య రామకృష్ణామాత్యా॥

2. తే॥ అవధరింపుముచంద్రాంగదావనీంద్ర
చంద్రచరితప్రబంధముఁజదివిచదివి
యస్మదీయాశయమువ్రాసియంపినాఁడఁ
గానఁబ్రకటింపుమయ్యతద్గ్రంథమునను॥

3. క॥ సంకటములుడిపివ్రజసు । కంకటమైభక్తజనులఁగాచురఘుపతిన్
వేంకటపతికవినృపతివి । శంకటమతిఁగొల్చియిట్టిసత్కృతిఁజేసెన్॥

4. ఉ॥ ఉత్తమసత్కథాళిఁజెలువొందెడుస్కాందమునందెసంగు బ్ర
హ్మోత్తరఖండమందలరుచుండెడునిక్కథఁబెంచియేనాగిన్
గ్రొత్తగనాకృకబ్బమునుగూర్పఁదలంచియుఁదత్ప్రయత్నమే
నిత్తఱిమానికొంటి నది యీకృతిసాటిగఁజెప్పఁజాలమిన్॥

5. క॥ సీమంతినీశిరోమణి । సీమంతినివర్ణనంబుసేయఁగఁబుణ్య
శ్రీమహితులుదగుదురుగా । కీమహిఁ దులువలకుమాకదెట్లు లభించున్॥

6. ఉ॥ అంగద లేఖకాధమకృతామితదోషములెల్లదిద్ది,చం
ద్రాంగదగాథ ముద్రితమొనర్చిసమీకు విరించిభోగి-
ద్రాంగదవారిదాంగుల కృపాతిశయంబుననబ్బుగాక
ద్రాంగదముఖ్యసర్వబిరుదాంకములోనౌకపీంద్రచం॥

ఇట్లు,

పర్లాకిమెడి
గంజాముమండలము.

విన్నవించుచున్న మచ్చ వేంకటకవి,
శుద్ధాంధ్రనిరోష్ఠ్యనిర్వచనకుశచరిత్రాద్యనేకాంధ్రగ్రంథకర్త

శ్రీ శ్రీధరాయనమః.

విషయానుక్రమణిక.

(ప్రథమాశ్వాసము.)

అవతారిక.	౧
కృతినాయకవర్ణనము.	౩
షష్ఠ్యంతములు.	౫
కవివిషయికము.	౬
కథాప్రారంభము.	౬
నిషధాఖ్యపురవర్ణనము.	౬
సౌధవర్ణనము.	౯
విప్రవర్ణనము.	౧౦
క్షత్రియవర్ణనము.	౧౦
వైశ్యవర్ణనము.	౧౦
హాలికవర్ణనము.	౧౧
చాతుర్వర్ణ్యవర్ణనము.	౧౧
గజవర్ణనము.	౧౧
తురగవర్ణనము.	౧౨
వారనారీవర్ణనము.	౧౨
పుష్పలావికావర్ణనము	౧౩
ఉద్యానవర్ణనము.	౧౩
సస్యవర్ణనము.	౧౩
మరుద్వ్యాలజాలవర్ణనము.	౧౪
రాజవర్ణనము.	౧౪
ఇంద్రసేనుఁడు తనయాభికాంక్షం దన సతితోఁ దెలుపుట.	౧౫
విష్ణ్వర్చనాభివర్ణనము.	౧౬
ఇంద్రసేనుఁడు మనోభీష్టసంసిద్ధిం దనకాంతతో నుడువుట.	౧౭
సాక్షాత్కరించినవిష్ణువర్ణనము.	౧౮
విష్ణుస్తవము. దశావతారాదికము.	౧౯
దౌహృదవర్ణనము.	౨౧

పుత్రోత్పత్తి. నామకరణము.

(ద్వితీయాశ్వాసము.

చంద్రాంగదుబాల్యదశాభివర్ణనము. ౨౫
యౌవనవర్ణనము. ౨౬
నిదాఘవర్ణనము. ౨౮
మృగయులేతెంచి కానుకలిడి తమపగ్గెలుగ్గడించుట. ౩౦
తలుచగుమెకము లేవనింగలవని రాజడుగఁ జెంచులుబదులిడుట. ౩౩
వేఁటకాయత్తపడి ప్రయాణమైపోవుట. ౩౪
అటవీవర్ణనము.
మృగయావిహారవర్ణనము.
చంద్రాంగదుఁడొకగొఱవకం దఱుముకొని పోవుచు నాక చిన్నారింజూచి చొక్కుట.

(తృతీయాశ్వాసము.)

తాఁదఱుముకొనివచ్చినగొరవంకయొక్క స్త్రీయైమంపలించుట ౪౯
చిత్రసేనపుత్రికోదంతము. ౫౦
సత్యప్రతిజ్ఞుఁడనువిప్రుఁడొకఁడు రాజుంజూడవచ్చి సీమంతినిందీవించుట ౫౧
విప్రుఁడుతనవాక్యపాలనముకైమర్గంగూర్చికలధౌతగిరిం దపమాచరింప నింద్రుండులికి తపోవిఘ్నమొనర్ప రతిపతిసహితముగ మేనకాదుల నంపుట. ౫౧
మునియాశ్రమ వనమహిమన్నంయునకు వసంతుఁడు వర్ణించిచెప్ప నాలించుచు మేనకమునింగాంచుట. ౫౮
మునింగాంచిమేనక ప్రతినలుపలుకుచు సమీపించియందఱుఁజేరి తపముఁజెఱుప వివిధోపాయంబులఁబ్రవర్తిల్లివిఫలులై తన్మహత్వమునకు వెరగంది యింద్రునకావృత్తాంతముం దెల్పజగ్గలి త్రిదివంబువారందఱు వలసలుసాగుటకు యత్నించుట. ౫౯
ఈశ్వరుఁడుపార్వతికి నింద్రాదులతెఱంగెఱుంగింప నయ్యుమ తపసికోరిక నెఱవేర్పఁ బ్రసన్నయై వరంబొసంగుట. ౬౮
శారికారూపంబుననున్న చిత్రరేఖోదంతము. ౬౭
చంద్రాంగదుఁడా చెలిం దనకుఁగూర్పఁజిత్రరేఖచే నొప్పించుకొని సేనాసమేతుఁడై పురంబునకేగుట. ౬౯

(చతుర్థాశ్వాసము.)

చంద్రాంగదుఁడు విరహమున వితర్కించుట.

వర్షర్తువర్ణనము.

శరత్కాలవర్ణనము

హేమంతర్తువర్ణనవ

శిశిరర్తువర్ణనము.

వసంతర్తువర్ణనము.

నర్మసఖుఁడు చేరంగనిపేఁటకుఁబోయినతఱిఁదాఁజూచిన చెలిని చంద్రాంగదుఁడువర్ణించిచెప్పుట.

చిత్రసేనపుత్రివివాహవర్ణనము.

వనవిహారవర్ణనాదికము.

వార్విహారవర్ణనాదికము.

మనోజపూజాభివర్ణనము.

విమలతనపుత్రియగు సీమంతిని విరహిణియగుటఁదెలిసి తనసఖియగు చిత్రరేఖం దలంప నది యేతెంచుట.

(పంచమాశ్వాసము.)

నిషధన్విరహమునఁ గుందువాఁక రాకొమరు

వాని చిత్రఫలకమును చిత్రరేఖయొసంగుట

చిత్తరువుంజూచి సీమంతిని పరితపింపనమన

సూర్యాస్తమయవర్ణనము.

సాయంసమయాదివర్ణనము.

తారకోదయాదివర్ణనము.

చంద్రోదయవర్ణనము.

వెన్నెలవచనము.

వెన్నెటసీమంతినీకాంత యలయుట.

చంద్రదూషణము.

మన్మథదూషణము.

మలయమారుతోపలంభనము. ౧౨౮.

వేకువ వర్ణనన

సూర్యోదయవర్ణనము. ౧౩౧

స్వయంవరాగతరాజవర్ణనాదికము. ౧౩౧

స్వయంవరాగతసీమంతినీవర్ణనము. ౧౩౩

సీమంతిని చంద్రాంగదుని వరించుట. ౧౩౪

(షష్ఠాశ్వాసము.)

వివాహాదికము. ౧౪౧

చిత్రసేనుఁడుతనయల్లునకుం గూఁతునకు నరణములిచ్చుట. ౧౪౬

విమలసీమంతికి బుద్ధులెఱింగించి పంపఁ జంద్రాంగదుఁడు నిజపురంబునకై బయలువెడలుట. ౧౪౪

స్వయంవరాగతులగు రాజు లసూయచేఁ దెరువాఁగి కయ్యమొనర్ప సేనానియగు యుగంధరుండు జన్యంబునవారినెల్ల నోడించుట. ౧౪౮

చంద్రాంగదుఁడు తనరాకను గెలుపును తండ్రికిఁ జెప్పి పంపఁ బురమలంకరింపఁ దత్ప్రవేశమొనర్చుట. ౧౫౬

శ్రీ శ్రీధరాయనమః.

చంద్రాంగదచరిత్రము.

ప్రథమాశ్వాసము.

అ వ తా రి క.

శ్రీగౌరీపతికార్ముకంబునిజదోర్వీర్యంబునన్గాకుదం
బై గాథేయమునీశ్వరప్రియతరంబై భార్గవామేయబా
హాగర్వాతిశయంబు దా నరణమియ్యజ్ఞానకీకాంతతో
రాగంబొప్పగృహప్రవేశమగుశ్రీరామున్మదిన్గొల్చెదన్ ||

మ|| శమిమూర్ధన్యునిరాణిరాపడినమైజాడ్యంబుముక్కంటిచా
పమునగ్గల్గుగురుత్వమామరవరాపత్యంబుకన్దృప్తి వా
ర్ధిమహోద్యద్వివదోషముగ్రదశవక్త్రీభృచ్ఛిరోభారము
న్నమమొందింపఁగవెజ్జురాలయినకాంతన్భక్తిభావించెదన్

ఉ|| ఆర్జవమొప్పనన్నమనమారసిరత్నసహస్రగూఢపా
దూర్జితశక్తిభారముసహోదరుఁడూనిచరించులీలఁదా
నార్జవమొప్పనన్నమనమారసిరత్న సహస్రగూఢపా
దూర్జితశక్తిభారమిలనూనినయాభరతున్భజించెదన్ |

శా|| శ్రీరామానుజనామధేయముభళీ రేసార్థతంజెందఁజ
త్కూరాభ్యస్థితిమైమెలంగిశరభంగోద్యద్గతింగాంచిదు
ర్వారప్రక్రియనున్నయప్పతికపారప్రేమఁగల్పించువి
స్మేరాగ్ర్యస్తుతమిత్రమైత్రినలసౌమిత్రింమదిన్గొల్చెదన్ ||

ఉ|| విఘ్నములేకయెల్లదొడవీరులలోపలనెవ్వఁడేనిశ
త్రుఘ్నసమాఖ్యమించనొకరుండుఁజరించెనెయంచుశూరతా
నిఘ్నగతత్రయీభటులునెమ్మదినెన్నఁగఁబేరుఁగాంచుశ
త్రుఘ్నుమనంబులోనఁదలఁతున్గొలుతున్వినుతుల్ఘటించుచున్ ||

సీ|| శ్రీవత్సభవశోభచెలువుమీఱెనయారెయంగజాతవిలాసమనువుపఱచి
ప్రకటచక్రజఘనప్రభమించెమఝూరెయతనుప్రతాపంబులందఁజేసి
నందకోరుద్యుతులందమొందెభళీరెసతతదర్పకరణోద్ధతిఘటించి
కృష్ణవేణీచ్ఛాయగెరలెమేలౌరారరక్తినానంగవిభ్రమముఁగొల్పి
యనుచునగుచుండునిజకాంతనపుడుజూచి ఆళిసెఫలికిలిభళీభళికలతె

లనుచునట్లనెపలికినవ్వాలయఁజేయు।నంబుజాక్షుండుమముఁబ్రోచుననుదినంబు॥

మ॥ ప్రళయాభీలఘనాఘనారవసమారంభంబులౌపోటుఁగూఁ
తలదైత్యోదరముల్బగిల్చిమఱియుంతన్వీకతద్రక్తధా
రలుగ్రోలన్గమకంబుగాఁదెఱచువక్త్రంబోయనంబెజ్జమిం
పలరందాలుచుపాంచజన్యముమదీయాభీష్టముల్సేయుతన్॥ ౭.

ఉ॥ కన్నులకింపునింపుటకుఁగైకొనునా బలుసాహసంబునీ
కన్నులకింపునింపనివగన్ఘటియించెనటంచునేరము
ల్సన్నగిలంగఁజేయుటకుశౌరికరంబునవ్రాలిమన్నన
న్గన్నశితారనిర్మథితనక్రముచక్రమునాశ్రయించెదన్॥ ౮.

మ॥ అలమార్తాండుఁడితఃపురాహతమదాపత్తాళీవినిర్భిన్నమం
డలుఁడైయాతనికేలవ్రాలెమనలన్దండించబోధించులీ
లలనంచున్వెఱదానవుల్బెదరిపార్లంబారయుద్ధాగ్రకుం
డలితంబై తగుశార్ఙ్గిశార్ఙ్గమొసఁగున్మాకోరుకోర్కుల్వెసన్॥ ౯.

సీ॥ అఖిలలోకాధిపత్యనిధానమనుదినంబరసికాపాదుకాలాహియనఁగ
విమతకాంతలలోచనములనీరొదవించుదోఃప్రతాపకృశానుధూమమనఁగఁ
దతకీర్తివల్లీమతల్లికయల్లుకొనంగనిల్పినయుపఘ్నంబనంగ
జయలక్ష్మిసమదరాతుసబలార్ణవమునకొదుకకీఁదెడుతెప్పకొయ్యయనఁగ
సాహసపుమల్లుఁడడరియుత్సాహలీల।సతతమునులాగుఖురళికాస్తంభమనఁగ
విశ్రుతంబయిజగములవినుతికెక్కు। మాధవునిచేతిగదమమ్ముమనుచుఁగాత॥

మ॥ తళుకుంబైఁడిపరుంజుపైమొసలివాదర్పాంధరక్షోధిరా
డ్బలహృన్మారణహేమకుండహుతభుక్ప్రాదుర్భవజ్జ్వాలిక
న్దలపింపంబెడిదంపుపయ్యలుఁగుదన్మధ్యోదయత్కృత్యనా
వెలుగొందన్జెలువొందునందకముగావించుంజయోత్సేకమున్॥ ౧౧.

సీ॥ నిజపురాణత్వకణ్గజపాతినిగాఢపలితాయితాననపాండిమంబు
దంష్ట్రికార్గళితాహితతఘటోగ్రకవాటకుఁచికాయితశాతచంచుకంబు
గ్రసనార్థహృతనాగకచ్ఛపాధికభారనమ్రీకృతనిశాతనఖముఖంబు
లక్ష్మీశచేలాంచలత్యక్తసక్తకాంచనదళాయితగరుత్సముదయంబు
పరమతేజఃపరాభూతహరిరథంబు। నిరుపమానత్వరాతీతహరిరథంబు
నీరరుహగృహారక్తమనోరథంబు । సారెఁజేకూర్చునస్మన్మనోరథంబు॥ ౧౨.

సీ॥ కర్బురవరగోత్రకాండాసనప్రౌఢిదనుజపురోద్యానదమనగరిమ

విషరాశిలోఁగొనువిక్రమక్రమశక్తివిజయవేద్యసమీకవిభ్రమంబు
సుదృగంజనాంబకస్ఫురదాత్మవిఖ్యాతిఘనమారపురదాహకరణపటిమ
కలధౌతరుచిఁగేరుకాయసంపదకల్మిరామానుబంధగౌరవవిలాస
మెన్నఁబ్రత్యక్షహరవృత్తినెఱుఁగఁదెలుప।వసుధమునిరాజవర్ణితవర్ణితాను
భావసంపదనాశ్చర్యమావహిల్లఁ।దనరుపావనిఁదతకృపావనిఁదలంతు॥ ౧౩.

సీ॥ గాయత్రినడఁకువఁగావించువచనంబుపంచమవేదాఖ్యఁబరగుభాష
వరలబ్ధవర్ణతవాసికెక్కినమాటయర్థగౌరవవృత్తినలరువాక్య
మధితసూర్యామోదియైయొప్పుభాషితమార్యాత్మపరితోషియైనలపిత
మానర్ఘరాఘవంబైనవాక్పటిమంబుసదలంకృతిఘటించుసరసవాణి
గలకవుల నాకుభవ వ్యాస కాళిదాస। భారవి మయూర బాణ మురారి దండి
ముఖులనఖిలవైదుష్యసమ్ముఖులనమృత।సఖసుఖాస్పదకవితాభిముఖులఁదలఁతు

తే॥ గీ॥ ఎన్నదంధ్రభాషాచార్యునన్నపార్యు। సుగుణకవితావిధాభాజిసోమయాజి
ననఘవిద్యావితంద్రునెఱ్ఱనకవీంద్రుఁ। బరకళాధామునలచెదల్వాడభీము॥ ౧౪.

సీ॥ ఉసికొల్పశబ్దంబులొకకొన్నిపచరించిక్రూరమార్గాన్వేషరూఢిఁగాంచి
యర్థచోరక్రియహారితఁబెనుపొందికడిమిమైపట్టుపట్టెడలనరిగి
ఘనపాకశయ్యలేకడలేకచరియించివడిమీఱుకలవార్తవలనమించి
రసదాళిసరిపదరచనగానకపోల్చియనువైనతలఁపులుగనకనిల్చి
యడరుకాకవిగ్రామసింహములుగవియ। పటులునిజవచోదండసంహతులబెదరు
పరుపకుండినధారుణీపాలసభల।కలఁగఁబాఱకసుకవులుమెలఁగుటెట్లు॥ ౧౫.

వ॥ అనియిష్టదేవతా నమస్కారణంబును; సుకవిమతపురస్కారణంబును; కుకవితిరస్కారణంబునుంగావించి చంద్రాంగదచరిత్రానుబంధంబగు నాకృమహాప్రబంధంబునవరస నిబంధబంధురంబుగా రచియింపఁబూని తత్కృతికి నిఖిలలోకైకకర్తయెకానిభర్తయగుటకునొరుఁడర్హుండుగాఁడని విచారించిసకలజగన్నాయకుండునుమదభీష్టదాయకుండునునగుసీతానాయకుంగృతినాయకుంగాఁబ్రార్థించి భక్తజనదురితలతాలవిత్రంబగుతదీయచరిత్రంబభివర్ణించెద॥ ౧౬.

కృతినాయకవర్ణనము.

సీ॥ భార్గవిప్రోషితపతికయైవిహరింపగరుడుఁడెక్కఁడువేగగతులుమఱవ
దివ్యమానులమతుల్ధ్యేయశూన్యతనొందహరుబత్తళికటిత్తయగుచునిలువఁ
దనరుప్రామినుకుటొదలగాటసరిమాయభాస్కరమధ్యంబుపాడువడఁగ
వెల్లనైతెల్లదీవియరాజకముగాఁగబలివాకిలియదక్షకలనఁజెంద

నవనికామోదమొసఁగనమ్రామరవృష । భరతలక్ష్మణశత్రుఘ్నపరమసహజ
ధామనిస్తంద్రుఁడగుచుశ్రీరామచంద్రుఁ । డజభవానందకారియైయవతరించె ॥

క॥ ఆరామవిభుఁడుదశరథ । భూరమణునిపంపుఁబూనిపూర్వసుపర్వ
స్ఫారభుజాధికగర్వని । వారితమునిసప్తతంత్వవనదీక్షితుఁడై ॥ ౧౯.

మ॥ వడితోఁబుట్టువుతోడఁగూడియఁటవిశ్వామిత్రునాజ్ఞప్తిఁగా
రడవిందాఁబ్రతిపక్షులన్మునిమివేఁటాడంగనూహింపుచున్
నడిపించెందనచేతిపత్రికిమదాంధీభూతయైత్రోవనె
క్కుడుజూపంబ్రతిపక్షితాటకదిదృక్షుల్ చూచివర్ణింపఁగన్ ॥ ౨౦.

మ॥ అరుదారన్రఘువీరుఁడొక్కతఱిబాల్యక్రీడమారీచము
ష్కరుమేనాశుగయుక్తిగాలిపటముంగావింటనాడింపుచున్
సారిదిన్దక్కినదైత్యకోటితలబంతుల్ గోర్చిమెప్పించెస
త్వరబాహాకుశలత్వమేర్పడఁగవిశ్వామిత్రమౌనీశ్వరున్ ॥ ౨౧.

ఉ॥ శ్రీవెలయంగనాత్మపదరేణులవంబులఁద్రోవ ఱాతి ల
జ్జావతిఁజేసిరాఘవుఁడుజంభవిభేదిసహస్రనేత్రిల
జ్జావతియైగనుంగొనఁగసానుజుఁడైమునిరాజసన్నుతు
ల్లావుకొనంగఁజొచ్చెమిధిలాపురిఁగౌశికువెంటనర్మిలిన్ ॥ ౨౨.

మ॥ గురునాచాదమనోజ్జ్వలన్నిటలదృక్కోదండమాకేలదు
స్తరదోశ్శౌర్యశిఖిస్ఫురజ్జనకరాట్సంధాసువర్ణాతిభా
స్వరసంభూషితజానకీపరిణయోత్సాహంబునన్భార్గవా
దరణీయాధికతేజుఁడైప్రమదమందంజేసెసాకేతమున్ ॥ ౨౩.

శా॥ వాల్లభ్యంబుఘటింపఁదండ్రిపనుపన్వ్యాజప్రమోదంబునన్
విల్లుండమ్ముఁడుఁదోడుగా వెడలెనుర్వీజాతచిత్తంబురా
గిల్లంజేయుచురామభూవిభుఁడుసాకేతంబుసాకేతమై
యొల్లంబోవఁగఁజూచుపౌరసుజనవ్యూహంబులాహాయనన్ ॥ ౨౪.

చ॥ అపరిమితానురాగమనునాతరమిచ్చిగుహుండుపంపని
ష్కపటకిరాతసూతియనిసావరవాహినినద్వితీయుఁడై
తపనకులప్రదీపకుఁడుదాఁటిదృఢవ్రతపాలితాత్ముఁడై
కృపమదిఁదోపఁబావలొసఁగెన్భరతున్మరికిన్మరల్చుచున్ ॥ ౨౫.

ఉ॥ ఒకపొలదిండితొయ్యలికినొయ్యననవ్వులనాసరేఁచియో
షికనదియిచ్చరానెదురువెట్టుఖరప్రముఖాదితేయకం

టకవరబంధుజీవనధనంబఖిలంబుహరించిపల్లవా
ధికవరులీలఁజెందివినుతింగనియెక్ రఘురాముఁడత్తఱిక్ ॥ ౨౬.

మ॥ కితవాచారముఁబూనిపెద్దలయెడంగీడ్పాటునొందించుదు
ర్మతిదానుంజెడునంతదాఁజెడుటెకాగ్రమ్గ్గించునాత్మీయసం
తతియన్మాటనిజంబుజేయుటకునోనాఁగూలెమారీచుఁడు
ద్ధతిహాలక్ష్మణయంచురామమహిభృన్నారాచపాతంబునక్ ॥ ౨౭.

మ॥ అతులప్రాభవధామరామనృపపాదాంగుష్ఠసేవాగరి
ష్ఠతమైదుందుభియస్థికూటమెగిరాడంజొచ్చెఁదద్బాణసం
గతమైతెంపువహించెఁదాళములుపాకద్వేషిబాహాతిఘు
ర్షితముల్గానసహాయముంబొరయుసుగ్రీవాప్తబంధుల్ బలెక్ ॥ ౨౮.

శా॥ తారాపద్ధతియోగ్యసంచరణమాత్మంగోరునిందాత్మజుం
దారాపద్ధతియోగ్యసంచరణమందంజేనిసంప్రీతిమైఁ
దారాపద్ధతియోగ్యసంచరణమాత్మంగోరుసుగ్రీవునిక్
దారాపద్ధతియోగ్యసంచరణమందంజేసెరాముండిలక్ ॥ ౨౯.

సీ॥ దనుభవాధికబలధ్వంసనంబదియెంతయధికతమస్ఫూర్తియణఁచుటెంత
తామసావలిఁబట్టిదండించుపనియెంతదివిజులకండలుదినుటయెంత
ప్రతివాహినీశగౌరవములోఁగొనుటెంతగురుపలాశులఁబడఁగొట్టుటెంత
పరసార్వభౌమసంపదలుగైకొనుటెంతయధికదర్పకతేజమార్చుటెంత
యనుచునడచిరిపతిమౌళినగమచరులు । జిష్ణులుప్రతాపులుద్దండశీలఘనులుసా
ధ్వసులుగుణోగ్రులుప్రభంజనులితనవ। సంఖ్యనిధులురావ్రికారచరులునగుట॥

క॥ ఈరీతిఁజేరివనచర । వీరులుదశకంఠకంఠవిదళనకలనా
ప్రారంభపచోజ్జృంభణ । రారాముఁడుశరధిమదహరస్థితిఁజూపెక్ ॥ ౩౦.

మ॥ మునుపేరాఁకలిఁదాటక్రాంగరుధిరంబుంగ్రోలివెన్కన్సుబా
హునిమాంసంబుభుజించియంతనశనాయోదన్యలంబానియు
న్మనముప్పొంగఖరాదిరాక్షసులకండల్మెక్కిజీర్ణింపకుం
డినసుప్పొంగడలిన్గపాయముగనానెక్ రాముబాణంబిలక్ ॥ ౩౧.

సీ॥ నానటద్భ్రుకుటిభృన్నఖరాయుధధ్వస్తదశకంఠబిరుదకేతనమనంగ
వనచరాకృష్టరావణబాహుపాలితవిజయాంగనామణివేణియనఁగఁ
బ్లవగకల్పితముక్తివివరిపాలోలవైశ్రవణవైవాహికాసనమనంగఁ
జాపముఖాబద్ధపౌలస్త్యభూసమాక్రమణసోపానసూచితోరణమనంగఁ

గపిగజవిపాటితోదన్వదుపరితలగ । తాసురేశసామ్రాజ్యలక్ష్మీసమగ్ర
కేళికావాసలంకాబ్జనాశమనఁగఁ । గట్టెసేతువుజానకీకాంతుఁడపుడు॥ ౩౩

క॥ దశముఖునినొకనిఁదునిమెన్ । దశరథతనయుండునిశితనారాచములన్
దశముఖులుసహస్రముఖులు । దశదిశలన్నిగుడియద్భుతస్థితిదోఁపన్॥ ౩౪

మ॥ దివిషన్నాథుఁడుజిష్ణుఁడై శిఖికడున్దేజస్వియై మిత్రసం
భవుఁడుద్దండభుజాగ్రుఁడై పిశితభుక్పాలుండునిర్జాతిశా
త్రవుఁడై యప్పతివాహినీశ్వరఘనస్థానీయుఁడై గాడ్పుగం
ధవహుండై ధనిశ్రీదుఁడై గిరిశుఁడుద్యద్భూతియై ముంగలన్॥ ౩౫

క॥ నివిచినుతింపఁగనింద్రా । దులతోడంగూడిదశరథుఁడుగనుఁగొనను
జ్జ్వలకీర్తిరఘుప్రవరుం । డలఘుపరాక్రముఁడులక్ష్మణాగ్రజుఁడెలమిన్॥ ౩౬

మ॥ జలదంబున్నిరసించుక్రొమ్ముడిపయిన్సంపంగిపూదండలై
కళలందేఱుమెఱుంగుఁజెక్కులపయింగాశ్మీరపత్రంబులై
యలరుంగెంజిగిమోవియావకరసంబై మేనఁజెంగావియై
వెలయంగీలలువహ్నివెల్వడినబృథ్వీసంభవంగైకొనెన్॥ ౩౭

చ॥ సరసిజబాంధవుండుప్రభచంద్రుఁడుచంద్రికశబ్దమర్థమం
బరమువిభుత్వమంబుధియభంగతరంగములట్లనీవుమ
చ్చరితమనంటినిచ్చధ్రువుచాట్పుననున్నతిఁగాంచుమంచున
ప్పరముఁడురాఘవేశ్వరుఁడుపట్టముఁగట్టెఁగృపన్విభీషణున్॥ ౩౮

చ॥ గురుతరలీలలక్ష్మణునిఁగూడికుబేరరథాధిరూఢుఁడై
ధరణిజకెంతయున్మదిముదంబుఘటింపఁగబాల్ప్రియోక్తులన్
సరణినచింపుచున్ప్లవగనాథవిభీషణులంటివెంటరా
నురుగతినేగెరాఘవుఁడయోధ్యకుమంజులహర్మ్యమధ్యకున్॥ ౩౯

మ॥ శమిరాడ్వర్గముప్రొల్లసత్కరగతస్వర్గాపవర్గంబుడా
సీమహానర్గళవేదమంత్రములనాశీర్వాదముజ్జేసెప
ట్టముఁగట్టెన్రఘురాముసద్గుణగణాఢ్యప్రేమునేఁడాదిస
త్యములైమించుమనుక్తులంచుమటిబ్రహ్మంబట్టఁగావేదముల్॥ ౪౦

షష్ఠ్యంతములు.

క॥ ఏవంవిధగుణతతికిన్ । సేవకరక్షాతిదక్షసీతలమతికిన్
గోవిదవినుతాకృతికిన్ । బావనకరకృతికినాకుభవకృతకృతికిన్॥ ౧

క॥ ఘోరారాకారావిర్భవ । పారావారాభిమానభంజకశరవి

ప్రథమాశ్వాసము.

స్ఫారాచారాదృతికిన్ । దారాదారాపహప్రతాపోన్నతికిన్ ॥ ౨.

క॥ శర్వాణీహితనుతికిన్ । గీర్వాణీకృతవిరోధినృపసమితికినం
తర్వాణీడ్యధృతికిఁగిం । కుర్వాణీభూతకీశకుంజరపతికిన్ ॥ ౩.

క॥ శాఖామృగలేఖానుగ । రేఖాశుగదమితరిపుశరీరునకు భుజా
శాఖాజయలేఖాకర । శాఖానఖరునకు విజయశరనికరునకున్ ॥ ౪.

క॥ ధారాధరవర్ణునకును । గారాసినికృత్తకుంభకర్ణునకున్ శ్రీ
కారసదృక్కర్ణునకును । ధీరారిప్రాణవాతదృక్కర్ణునకున్ ॥ ౫.

క॥ శ్రితగాధేయునకు మహా । యతయతికులమౌళిమణిదృగాధేయునకున్
హతదైతేయునకుఁ బదా । నతకేకయజేయునకు వినయజేయునకున్ ॥ ౬.

క॥ నుతధామునకును బాణా । కృతసీతారామునకు నకించనరక్షా
చితవీక్షాపేక్షాసం । తతవరకరుణాభిరామునకు రామునకున్ ॥ ౭.

కవివిషయికము.

సీ॥ సకలసత్కవిపూజ్యసుకవిత్వసామ్రాజ్యనిర్వాహకుఁడు పెద్దపర్వతన్న
వివిధభాషావార్యవిరచనాచాతుర్యసర్వంకషుఁడు బోడిపర్వతన్న
వరపద్యదాకారవాచాచమత్కారనిరుపమమతిశాలి తిరుమలన్న
అవధానకృతిగర్భకవితాచ్ఛసందర్భకీర్తితప్రజ్ఞుండు కేశవన్న
తనకు నన్నలు గాఁగ నుదనరు గృష్ణ । రాయభూషణకులరామరాజతనయ
కేశవాత్మజపర్వతాధీశు వేంక । టాద్రి సీకావ్య మేనిత్తు నంకితముగ॥

కథాప్రారంభము.

వ॥ ఇవ్విధంబున సకలగుణాభిరామునకు సీతారామునకు నంకితంబుగా నాయొనర్పంబూనిన చంద్రాంగద చరిత్రంబను మహాప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన॥

నిషధాఖ్యపురవర్ణనము.

సీ॥ ఐరావణద్విపకృజ్జిఘ్నాసహానుపమానదంతావళోత్కరంబు
అలఘువాతూలవత్యసహిష్ణుమానసజిత్వరత్వరజాతిసింధుజంబు
ప్రథితపుష్పకకల్పప్రహాసమానానూనసముదగ్రతరవరస్యందనంబు
కేసరిడింభకక్లిబసోఢనిరుపమాచరణవిక్రమదృప్తసైనికంబు
నగుచుఁ దగునప్సరోజనతాగతాద । నర్తకీభాననదాయకనాట్యనిలయ
నానటన్నటినూపురనవ్యచరణ । ఘట్టనంబైన నిషధాఖ్యపట్టణంబు॥ ౮.

సీ॥ జవజితపవనవైజయకేతురంగికమిందుపాణింధమహేమవరణ

మభ్రంలిహాదభ్రవిభ్రమసౌధంబుపరలోలుషన్నృపాలభాసితంబు
నాగేశయప్రియాభోగగేహముకోరకత్తారకోద్యానకలితశాఖి
ఉరరీకృతాధికామరపురీసఖ్యంబుపరిమరిమృజమనఃపండితంబు
రటదళిఘటాసముత్కటకటకటాహ । జటిలమదఝురీకృతనటీవిటషటుత్వ
నటదహార్యదవార్యశుండాలజాల । మోదనంబగునప్పటభేదనంబు॥

క॥ పురకాంతలకానులకుఁ । సరిపడదనిబ్రహ్మయాకసమునారసివే
సరిదానిఁగుండలించిన । సరణిందిఖిముట్టియచటిసాలంబలరుఁ॥

మ॥ అలరున్బంగరుకోటయచ్చటననంతావాసకల్లోలినీ
జలసంక్షాళితపాదవక్త్రమగుచుఁ సంత్యక్తవిద్వేషితా
కలనన్విష్ణుపదంబులోనవెడలంగానీకనెక్కొల్పిని
ర్మలభావంబునగాంచునార్యపురసామాన్యంబునైశ్వర్యముఁ॥

తే. గీ॥ భూమినశ్రుతస్మృతదృష్టపూర్వమైన । బహుళసంపత్పరంపరబాదుకొనిన
గరి[illegible]యనఁగోటమించఁగగణనకెక్కు । నందుపైనుంచునిలువారమనదివంబు॥

ఉ॥ ఎన్నికకెక్కునవ్వరమదేభమునెక్కితదీయసాలసం
ఛన్నమరుత్పురిఁవెడలిసందడినేనుఁగునెక్కిదిడ్డిదూ
రన్నునవ్వరేయనిపురందరుఁడప్పురిపెద్దవాకిట
న్జన్నపుఁగూటికైయరుగుసారెబహిస్థితయజ్ఞవాటికిఁ॥

ఉ॥ ఆనగరంబునిర్మలవియన్ముకురంబునబింబితంబుగా
దానిసురాలయంబనుచుఁదన్నరులన్సురులంచుఁదన్మహీ
జానిఁబురందరుండనుచుసారెవచింతురుగానివానికి
ల్గానకయెచ్చటన్నిరవలంబననుండునెయెట్టివేనియుఁ॥

చ॥ సరనిజసంభవుండుపురసారసగేహినికిఁరచించున
చ్చెరువగునీలపుంగులుపుచెక్కినమేలిపసిండిముద్దుటుం
గరమనమింటితోనాయికన్గనుపట్టెడుగోపురస్ఫుర
ద్గురుతరశాతకుంభరుచిగుంభితసాలముపీటమీటుగఁ॥

చ॥ పగడపుఁగొత్తడంబుజిగిపాకవిరోధిశరాసనంబుగా
నిగరుపుఁగెంపుకొమ్మనునునిగ్గుమెఱుంగుమెఱుంగుచాలుగాఁ
దగుహరినీలగోపురముతళ్కుఘనాఘనమైచెలంగనే
వగఁదలయెత్తిచూచుఁబురవప్రమునప్పరహంససంఘముల్॥

మ॥ అరుదారన్నిఖిలంబుఁదల్లికినిమున్నాస్యంబునంజూపుటల్

బరు లెన్నఁగ నరంచు నందఱకుఁ జూపన్ గృష్ణుఁ డుద్యుక్తుఁడై
పురదంభంబున నిల్పి దాఁ దెఱచు విష్వంగొప్ప నెమ్మోమునన్
వరణంబొప్పు సమస్తవస్తువులలో నన్నిండి గన్పట్టుటన్ ॥ ౧౦.

సౌధవర్ణనము.

పరిఖాంభోనిధిలక్ష్యమాణపురసౌభాగ్యంబు మించున్మహ
త్తరసౌధాగ్రవిలాసినీవదనచంద్రద్రావితేందూపలో
త్కరసాలామృతకూలముద్రుజవియద్గంగాతరంగాహతిన్
దరులుర్లంబడి పెల్లగిల్లి పడు నానాకంబుచందంబునన్ ॥ ౧౧.
రమమాణామరయూథనాథకటనిర్యద్దానగంధానుబం
ధమరుత్పట్టణసాల మెంతయును గిన్కన్ దత్పురీమత్తనా
గములోకన్ మ్మడిఁ గ్రుమ్మ పీఁగునెడ నాగంబూన్చుబలోప్పేటికం
బములో నావిలసిల్లు సౌధములవాప్తస్వర్గసంసర్గతన్ ॥ ౧౨.
పరబలభీకరంబగు నపారసముద్ధతిఁ గాంచి వజ్రియై
పురవరణంబు మూఁడుజగములన్ గయికొన్న మహాభయమ్మునన్
గరకరిమానియొక్కటఁ డొకారముఁ జొచ్చు మహాద్రులో యన
న్నిరుపమలీలసౌధము లనేకము లుల్లసిలున్స్ఫురంబునన్ ॥ ౧౩.
తలతలపారుపత్యములు దద్దయు మించె గిరీశు జెంగట
న్నిలువఁగ నంచు నెంచి యతనిన్విడనాడి తనున్భజించు ద
త్కళలవహించె నొక్కతలగా ననమేడ రహించు జాళువా
కలశము చుట్టు జెక్కినచొకాటపు ముత్తెపురేకుల స్ఫురిన్ ॥ ౧౪.
అక్కట దిక్కులేమి రజతాచల మొక్కఁడు పెల్లగించె వే
ఱొక్కఁడు వంచె మేరువు మఱియొక్కఁడు వింధ్యము నేలపాచెయొం
డొక్కఁడు దూపునగ్గెడపె నుక్కునఁ గ్రౌంచము నంచు నప్పురి
న్డక్కనగట్లయోజ నెగడున్న వరత్నవినూత్నసౌధముల్ ॥ ౧౫.
జతనన్ దత్పురిజంభభిన్నగరమున్ సాధింపఁ గాఁ గోరి యా
ప్సితముల్ చేకుఱ నెత్తుబల్మకరబబ్బిల్లో యనన్మించు నం
చితశక్రోపలసౌధజాలములపై జీమూతసంఘాతము
ద్ధతిమై నెత్తిన యెత్తురాలగమిచందంబంది పెంపొందఁగన్ ॥ ౧౬.
పురసౌధోన్నతసేతుఘుట్టనల నంభోజారిపద్మాప్తులం
దిరవై కప్పుదలిర్పఁ బద్మవదనల్ హేలాగతిన్మిత్రుఁడం

చరవిస్ఫురంకుమునింపఁగానరుణుఁడైజాపట్టెఁగాదేనిభా
స్కరబింబంబునఁగందుజెందునెగదా జాబిల్లియందున్నలే॥ ౧౬.

విప్రవర్ణనము.

సీ॥ విషమదర్శనవృత్తిపీడుసర్వజ్ఞులుకావ్యచాతురిమెచ్చఁగాంచుబుధులు
కలయుక్తివాదించఁగలచతుగాననుల్పరమంత్రములకాసపడనిగురులు
శ్రోత్రసంపదమించఁజాలుమహాశయుల్ ఘనశబ్దవిస్ఫూర్తిఁదనరుకవులు
జ్యోతిర్వ్వరస్ఫూర్తిసాగయుకళాధరుల్ సదలంకృతిఘటించిపాడలుసూరు
లుర్వివళితాపశబ్దములుజ్జగించి। సభఁజరించుసరస్వతీవిభులుదలఁప
దృఢతరబ్రహ్మవిజ్ఞానధీప్రవరులు। విపదురగవిప్రవరులుదద్విప్రవరులు॥ ౧౭.

సీ॥ కనిపైచుటయెకానికంజాతసంభవుండుద్ధరించుటకునైయోపఁడయ్యె
నుద్ధరించులెకానియుదధిరాజశయానుఁడునికినిచ్చుటకుఁబెంపూనఁడయ్యె
నునికినిచ్చులెకానివనజాతబాంధవుండేరుపాటొనరింపనేరఁడయ్యె
నేర్పరించులెకానియిలఁబరాశరసూతియుష్టార్థవిస్ఫూర్తులియ్యఁడయ్యె
వెలయననితమ్ముఁజెందినవేదములకు। సకలశాస్త్రరహస్యభాస్వన్నిరూఢిఁ
బ్రభుతఁగల్పించిదత్క్రియాపరతనెఱపి। సురులమెప్పింతురచ్చటిధరణిసురులు॥

క్షత్రియవర్ణనము.

సీ॥ కమ్మిరెయొంటిరిగానిదొమ్మినొంచుయశంబుజైటిపల్లెలుగూల్చుబలిమికలిమి
అనిఁబారుపోతురొతునడంచికొనుగెల్పుపాలపాపనిఁదాఁచుప్రాభవంబు
సూనాస్త్రుఁదెగటారఁజూచినవిక్రమంబంధకుఁదునుముబాహాతిశయము
బొడ్డుపీడనిబిడ్డపునుకఁద్రెంచినలావుమొగపుఁగేల్ దానిపైఁదెగినపెంపు
మహినినక్షత్రవరశిఖామణితఁదెలుప। రాజశేఖరనామమర్థంబెతనకు
ననుచునగునిందుమగఁటిమిహరుననింద్య। జన్యసమితియప్పరమురాజన్యసమితి॥

సీ॥ ఒకనిచేదబ్బఱకొడిగట్టిగురులఁజంపించినధర్మజాపెంపురోసి
యొకనిమాటునవైరినుక్కణంగించిన నరుశౌర్యమెన్నఁగన్నడయొనర్చి
యొకనితోఁబెనఁగనోపకభంగమొందినవడముడిసత్వంబుగుడుసుపఱచి
యొకటిచ్చిలోనవేఱొకటిఁగోరినయట్టికానీనుగర్వంబుఁగాకుఁజేసి
యహతధర్మనిరతియసహాయశౌర్యమ। హిమయభంగబలసమృద్ధియసమ
దాతృతానిరూఢిఁదాల్తురప్పరిమహా। క్షత్రవరులువిబుధకల్పతరులు॥ ౨౧.

వైశ్యవర్ణనము.

క॥ వినువానికసహ్యంబై। కనఁబడిననిధానసంఖ్యగలగర్వమునన్
ధనపతిననుకొన్నకుబే। రునసంఖ్యానిధుల్హాసింతురుపురీవైశ్యుల్॥ ౨౨.

సీ॥ ఇల్లుమంచము లేక వెల్లిపైఁ దేలాడ శ్రీనాథుఁడౌట వాసింప నేల
కడబిచ్చమెత్తుక కడుపుఁ బోసికొనంగ నైశ్వర్యవంతుఁడౌ టడుగ నేల
తిరిపెంపుఁ జెలఁగంటిదొర పంచ వసియింప ద్రవిణాధిపతి యౌటఁ దడవ నేల
యప్పులవారొత్తి చియడ్డగింపులనుండ సిరిఁ గన్నవాఁ డౌటఁ జెప్ప నేల
ననుచుఁ బకపకఁ బ్రహసించు నతులమహిమ। హరిహరకుబేరనిమ్న గావరుల నెప్పు
డొచ్చములు లేనిసంపదనుల్లసిల్లి। పీటవిహరించు మేటి కిరాట కోటి॥ ౨౩.

హాలికవర్ణనము.

మ॥ బలిచూడామణి తంత్రీవియ్యముదలంపన్లచ్చిఁ గన్నయ్యని
ర్మలతోఁ బుట్టినవాలుఁ గంటియన సర్వజ్ఞావతంసంబుని
శ్చలదానైకధురంధరుండు బుధరక్షాదక్షుఁ డల్లుండు ధ
న్యులు గారే పురిహాలికప్రవరులెందు న్వర్ణనాపాత్రముల్॥ ౨౪.

చ॥ అలవిబుధాలయాహినిలయంబుల నెప్పుడుఁ దోడఁ బుట్టువు
ల్దలకొనియుండఁ గా గిరిసెలన్గణజంబుల కెత్తరామిచే
నిలిచినకుప్ప కావలికి నిల్పుదురప్పురిఁ గొంగుబత్తెపుం
గొలువునకీయకొల్పి హలికుల్పికిరంబు బొసంగు వేలుపుల్॥ ౨౫.

చాతుర్వర్ణవర్ణనము.

మ॥ హరిభక్తుల్ద్విజులొందనందచలధర్మారూఢిసర్వజ్ఞతన్
ధరభూపాలురు గాంతురయ్యరిపురధ్వంసస్థితిన్ రాజశే
ఖరతన్వైశ్యులు నాత్మభూతిపరతన్నాబేరసఖ్యంబుఁ దా
ల్తురు దామేరువహించుటన్హాలికులెంతో గాంతురైశ్వర్యముల్॥

గజవర్ణనము.

సీ॥ పాకమర్దనలీలఁ బాల్పడి విహరించి యాశ్రయాశవిహారమధిగమించి
సహజపంగుక్షయోత్సవకారియైమించి యసురహితోద్వృత్తి నాక్రమించి
ఘనసంచలనదీనకటకోద్ధతి మదించి కడుమహాబలపరాక్రమముఁ గాంచి
కదిసి యక్షమహీనపదముఁ ద్రొక్కి జరించి యంధకహరకేళి నాశ్రయించి
తనరు నాశాగజంబులఁ దలఁచి తలఁచి। వమథుకైతవమనరోసియుమియు దెసల
బలవదరివీరదుర్వారబలనికార। కారణమ్ములు దత్పురీవారణములు॥ ౨౭.

మ॥ పరిఖావారిధిమేరమీఱితముముంపన్ధారుణిన్దాల్పదు
స్తరమంచు న్రవిమధ్యవర్తియగునా సర్వంసహాభర్తకున్

హరికొప్పింపఁగ వచ్చుదిగ్గజములో నాభానుపాణింధమో
పరిభాగస్థపరాగముల్ వెలయఁగన్ బట్టున్ బురీనాగముల్ ॥ ౨౮.

తురగవర్ణనము.

మ॥ అకటా తమ్ములకాలి వేగమున డాయన్లేని పక్షీంద్రు కా
లికిలోనా మిడినాగుకూనలకు జాలింబొందు గాలిన్గకా
పిక లై వచ్చు మనోజభల్లములకున్భీతిల్లుచిత్తంబు సా
టికి రానేర వె హేమ పేరఁబురఘోటీఘోటకవ్రాతముల్ ॥ ౨౯.

చ॥ ప్రముదిత సాదివిభ్రమిత పాణికృపాణియు నాతపత్రదం
డము బిగియన్గఢన్నడుమ నాఁటిన గూటము లై తగన్నగం
టిమి వడి వేడె ముల్గొడుగు నీడల సల్పున రాతిజాతిధై
ర్యము పొడిగా వెసన్విసరునట్టి ఘురట్టము లై పురాశ్వముల్ ॥ 30.

చ॥ తలఁపున కన్నమున్నఁ ద్వరితంబుగ నేగితి మేని మమ్ము సా
దులుగడు వెక్కసంబులని దూరక మానరు వారు దూరుట
ల్దలఁచి తలంపులోన నమెలంగినఁ గుర్రంగ దొకో మనోజయో
జ్జ్వలబిరుదంబటంచుఁ దలవంపులఁ ద్రవ్వకొనున్ బురాశ్వముల్ ॥ 3౧.

వారనారీవర్ణనము.

సీ॥ గళలిప్తకస్తూరికా రేఖలొరిజలు నును జెక్కులజవాది మొనపు మదము
వ్రేలుఁగొప్పులు సల్లవిడిపట్టు గద్దియల్ హారమ్ములలఁతిపోలాని గంట
లలరు నంఘ్రులఁ బైడిగొలుసులు బారీలు నెమ్మేని కొ్రిమ్మించునిండు జాజు
పక్కు లెత్తిన గోటిపసలు సిబ్బెపుఁ బొడల్ భ్రమరకంబులు మొగరంబములును
గానభంగశృంగార సంగతులగతులఁ । గదిసి సరసుల యంతరంగములు గలఁచి
యంగసంభవు మదపు టేనుంగులనఁగ । వఱలుదురు పీటఁబణ్యాలావణ్యవతులు ॥

ఉ॥ హెచ్చిన బొమ్మ కిండ్లఁ గదియించిన చూపుల కోరికోలల
న్మెచ్చము డుంగ నేయుచుఁ జనుంగవదుర్గము క్రింది సీమల
న్బచ్చని వింటి బోయదొర పంపునఁ దెంపునఁ బాంథకోటుల
న్గచ్చెలపట్టునన్దైరువుఁ గొట్టుదురప్పురి వారభామినుల్ ॥ 33.

పుష్పలావికావర్ణనము.

సీ॥ కైదండ నాసఁగ లెక్కలు నేసీ పలికెదు కైదండ నీదు లెక్కలకు రాదు
చనుగుత్తులారకగనుఁ నా సదివి కాదు చనుగుత్తులారకగనఁ దరంబె
వను నొత్తుకొను వేడ్క నైన సీమాటాడెదు నను నొత్తుకొను వేడ్క నైనయవశము

నారదచ్ఛదమునానఁగఁజాలఁగోసరెదునారదచ్ఛదమునానంగనసదె
యనుచుఁదరితీపుఁబెనుచునెయ్యంబునినుచు।కలికిపలుకులునేర్పులుగులుకరింపఁ
బలుకుదురుపల్లవులతోడఁదళుకునగవు । వెన్నెలదలిర్పఁబుప్పలావికలువీట॥

చ॥ పలువరుసల్గనంబడనపారచమత్కృతినారదచ్ఛదం
బలికుచగ్రుచ్చియెత్తులిడుమన్ననుటక్కులవన్నెకాఁడవై
కలయమెలంగుబల్సొగసుకానికినెత్తులువెట్టలేముజా
ణలకడకేగుమంచువిటునవ్వుదురప్పురిపువ్వలావికల్॥ ౩౫.

చ॥ పొలుపగుసారభాతిశయమున్గడుశైత్యమునేటిచంద్రమం
డలమునకెట్టుగల్గెచెలినాకెఱుఁగింపుమటన్నవానిపైఁ
గలవలపింతసేసెననఁగానదిగాదునిమిత్తమీవయిం
దులకనగట్టువాల్చెలికనుంగవనవ్వువిటోక్తిచాతురిన్॥ ౩౬.

ఉద్యానవర్ణనము.

సీ॥ కలకంఠసముదాయములకుభోజనశాల జగహజారంబువసంతమునకు
నజ్జాలయాసూతికాయథాగారంబు గరిడిమందసమీరకాండమునకు
నళిపోతసమితికినాపానసదనంబు సంకేతభవనంబుశైత్యమునకు
శుకముఖద్విజరాజులకుధర్మసత్త్రము నృత్యగేహముబర్హినికరమునకు
మానినీజాతసంజాయమానమాన । దానకలనాధురీణవచోనిదాన
శారికానూనవివిధచేష్టావితాన । జీవనంబనఁదగుఁదత్పురీవనంబు॥ ౩౭.

సీ॥ మదనాశుగవికాసకృదనాహతవిలాససదనానిలసమాససాలవాస
మతివేలమధుపూరశ్రుతివేగసముదారరుతివేదిపికవారయుతమయూర
మమితారిసముదాయనమితాంబుజనికాయగమితాసవనమేయవిమలతోయ
మసమాంచితపరాగరసమానమహిమభాగసమానలీలాగభాసలపూగ
మహిమకరకరనికరదురధిగమనిజ। ధరణిజకుసుమవిసరజపరిమళపరి
మిళితనవసుమామోదితామలసురాగ ।నందనంబొప్పఁదత్పురీనందనంబు॥ ౩౮.

సస్యవర్ణనము.

చ॥ కనుఁగొననయ్యెఁబండియొఱఁగులఁబడియుండెడురాజనంబుచ
య్యనహాలికుల్గమూఁగనినయట్టిమహీమహిళన్మదర్థమై
ఖననముఁజేయఁజూచెదరుగాయనియాంతరశైరవాళిసం
జనితమరందబాష్పములుజాఱఁగమూర్ఛిలివ్రాలుశైవడిన్॥ ౩౯

మరుద్బాలజాలవర్ణనము.

మ॥ తళుకున్బ్రొద్దువెలుంగుక్రొంబసిఁడినిద్దాచోపుడుంగట్టియన్
గొలఁకున్దామరమొగ్గకట్టువలుజిక్కుల్వాపివేఁదేఁటిమే
ల్వాలపుంబిట్టలవేఁటలాడుఁగడుతేవందత్పురారామరే
ఖలఁలేఁగాడుపుబోయతేఁటిజలుడేగన్బట్టితావేకువన్॥ ౪౦.

సీ॥ పరువంపువిరితోఁటబయలుచిప్పిలిరాలఁబుప్పొళ్లవెన్నెలకుప్పలాడి
కొదమతుమ్మదగుంపురొదలచేఁదెలితేనెచెమటగ్రమ్మఁగఁబాఱిచిడుగుడాడి
తొగటాచలుపమేడమగటాకొణిఁగెలోవఁబలకలజీరుకుబండలాడి
పచ్చటాజినుఁగుఁగ్రొంబనులసోరణగండ్లబుడిబుడిఁబొదలిదూబూచులాడి
యలసిబడలికఁగడుదూబఁబడిప్రభాత। సమయరతితాంతకాంతాకుచప్రరోహ
కలితకర్పూరశీతలఘర్మవారిఁ। గ్రోలిమెలఁగుమరుద్బాలజాలమచట॥ ౪౧.

సీ॥ ఆత్మీయజవసైంధవానాసమనుచునోసఖులనైమ్మోకములచక్కినరసి
తెగునిజార్వాకర్షమృగతృష్ణలనుచునోయువతులనఖముఖద్యుతులఁదడవి
యాత్మపోషితమహాహయబృందమనుచునోకాంతలవెడఁదకన్గవలనెమకి
సాపాశ్వమదగంధసంపన్నమనుచునోనవలాలచనుదోయిఁదవిలివెదకి
యచటఁజనతేజియనికిఁదానెఱుఁగకలసి। మఱియుమఱియునురయనెమ్మనముకలిమి
నలరుటంగడిబయలనయ్యలఁతదిఱి। మెల్లమెల్లనఁదిరుగుసమీరణుండు॥ ౪౨.

సీ॥ అచ్చటిబహుకళావ్యాఖ్యాతలకువాచకులుదేవగురుముఖ్యకుశలబుద్ధు
లచ్చటికవివరేణ్యశ్రేణికిని లేఖకులుదేవతాకవికుంజరంబు
లచ్చటిసరసగాయకులకుశ్రుతిదాయకులుసారవైణికకులిశపాణు
లచ్చటివిరుదులనలరుపాత్రములకుదృష్టిపాత్రంబులుదివ్యవనిత
లచటిమదపుటేనుంగులకమరకరటి। యెత్తుగున్నయచటనున్నయుత్తమాశ్వ
ములకునైరాదిలేఖర్షభునితురంగ। మనఁగసురపురిదత్పురంబునకుసరియె॥ ౪౩.

రాజవర్ణనము.

క॥ ఆపురమేలునిజాహవ। భూపతితరిపుక్షమావిభుద్విగుణితసే
నాపరిపాలనతుష్టశ। చీపతిసుతదానుఁడింద్రసేనుఁడుపేర్మిన్॥ ౪౪.

సీ॥ పాదాంగదముదుష్టపరిపంథినృపవచోవాచాలబలచక్రవాళధరము
పన్నగకాటుకకరాటమ్ముఘోరారికుక్షిత్రిసంభృతరోదసీతలమ్ము
కుంకుమగంధంబుకుటిలశాత్రవఘర్మసలిలపంకిలరత్నసానురజము
మౌక్తికహారంబుమదవైరియువతినిశ్వాసనోద్ధహిమనగస్థలహిమాని

తళుకుజిగికెంపుబటువు ప్రత్యర్థి భిన్న । మధ్యరుచిచండమార్తాండమండలంబు
తనవిమలకీర్తికాంతకునగమించు। నతఁడు సౌందర్యనలుఁడు విఖ్యాతబలుఁడు॥

సీ॥ తనప్రతాపాగ్నికిఁ దరుణాంబురుహబంధుబింబంబువిస్ఫులింగంబుగాఁగఁ
దనదానసముదగ్రవననిధానమునకునలినారిఫేనఖండంబుగాఁగఁ
దనకీర్తివల్లి మతల్లికిసురభూరుహంబులుతొల్కిన యంట్లుగాఁగఁ
దనబలోద్ధతరేణుతమమునకబ్జజాండములుఖద్యోతకీటములుగాఁగఁ
దనభుజాశాఖ కాసముద్రపరివేష్టి । తాఖిలావనిమండలమగ్రదళము
గాఁగఁ జెలువొందునత్యుగ్రకదనవిజిత। పరమహీపాళియానరపాలమాళి॥ ౪౬.

సీ॥ తనదానజలధారఘనకీర్తివల్లి కాబృందంబులనుబ్రోదిఁ బెనుపుచుండఁ
దనసమిత్పటిమకందళితప్రతాపాగ్నికీలలుగడువెలుంగింపుచుండఁ
దనకళావిస్ఫూర్తియనవద్యసుమనః పరంపరలకునింపునింపుచుండఁ
దనకృపాదర్శనంబనఘార్తరక్షణరాద్ధాంతి మొకటియేర్పరపుచుండ
వనధివేష్టితనిఖిలోర్విఁ దనదుశాస । నముశిలాశాసనంబయియమరుచుండ
నాదిరాజన్యచరితంబునతిశయింపఁ। బూనివిహరించునాయింద్రసేననృపతి॥ ౪౭.

మ॥ భళిరేమాకిప్రదైననిందడుగుమోపంగల్గెనంచున్నిలిం
పులుమెచ్చంగఁగఠోరనిష్ఠురఖురోద్ధూతక్ష్మాధూళిమి
న్నలమన్ దాడిగనేగిమూఁగినయమర్త్యారాతులంద్రుంచిచే
తులగండూలియడంచియాతఁడిడుబంధుశ్రేణికామోదమున్॥ ౪౮.

క॥ వానలముఁదక్కనమ్ముల । వానలునిగుడింపనవనివారింపఁగలే
వానలతయునీకోపడ । వానలమనిపూరిఁగఅతురరులౌరా రా॥ ౪౯.

సీ॥ చుట్టుఁగంపయెకానిచుట్టఁగావెఅతురుపట్టైనకోటలుపాటిమగలు
లేమట్టికుళ్లాయలేకానిమకుటముల్బానఁగావెఅతురుపూన్కిమెఅసి
తరలిరమ్మనినచేతమకొక్కటియెకానిపేర్కొనవెఅతురుపెదడమామి
నలువొందహరికీర్తనలెకానిబిరుదంబుఁగొలువునఁబొగడించుకొనఁగవెఅతు
రహహకుకురుకుంతలకోసలాంగవంగ । భోజకరహాటగౌళకర్ణాటలాట
మగధనేపాళచోళాదిమనుజవరులు। క్షితినిబాలింపనాయింద్రసేననృపతి॥ ౫౦.

ఇంద్రసేనుఁడుతనయాభికాంతుండనసతితోఁ దెల్పుట.

క॥ విమలయశుఁడతఁడుతనచి । త్తమునన్దనయాభికాంతుదనరఁగనొకనాఁ
డుముదంబుననిజసతియగు। కమలాకమలాయతాక్షిఁగనుఁగొనిపలికెన్॥ ౫౧.

ఉ॥ అంచలు లేనితమ్మిఁ గలిసల్లని లేనికొలంకు రీతిన
భ్యంచితనీరజాకరసమగ్రత లేనివనంబు భాతిసో
క్కించుకరైన ఁజూడఁగ రహించదు మామకరాజ్యలక్ష్మి మో
దించదు మానసంబు గణుతింపఁగఁ బుత్రులు లేకయుండుటన్॥ ౫౨.

సీ॥ ముద్దు లేపాపని మూర్ధమాఘ్రాణంబు జేసి చొక్కనిముక్కు చిలుకముక్కు
తను వెల్లఁ జల్లగాఁ దనయుని నక్కునఁ బొదువని చేతులు మదన చేతు
లనయంబుఁ బుత్రు తిన్ననితొక్కు పల్కు లాలింపని చెవులు రాట్నంపుఁ జెవులు
మొనగాళ్ళ నెక్కించుకొని తనూసంభవుఁ బ్రేమనూఁపని కాళ్ళు పిట్టకాళ్ళు
కొమరుఁ బిల్వని యలపల్కు కొండపల్కు। పట్టిఁ జూడనినును గ్రుడ్లు పెట్టు గ్రుడ్లు
గాన నిక్కము సంతానహీనుఁ డైన। వాని బ్రతుకప్రయోజనమౌను తాంగి॥ ౫౩.

సీ॥ ఆనందవాసనానూనసంపదలకుఁ బరువంపువిరితోఁట పట్టిమాట
భవబంధసంప్రాప్తపరితాపమార్పఁ గాఁ బన్నీటి కాల్వఁ దేట పట్టిమాట
బంధురప్రేమానుబంధలక్ష్మికిఁ బెట్టు పనిఁడి ముక్కలిపీఁట పట్టిమాట
తలిదండ్రులకు ముచ్చటలు దీర్చుకొఱకుఁ గాఁ బరగ నిల్చినమాట పట్టిమాట
చిట్టకపు ముద్దులకు పేఁట పట్టిమాట। యుట్టిపడు తేనియలయూఁట పట్టిమాట
పలుకుఁ దొలికప్పురపుమూట పట్టిమాట। పలుకుఁ జెలిచొక్కటపుఁ బాట పట్టిమాట॥

ఉ॥ ధరనేనోములు నోఁచినన్వరుస నే దానంబులీఁజాలినన్
హరిసేవారతి లేనివానికకటా యాభాగ్యమేల బ్బెడిన్
మరుభూభాగమునన్ని పాసయడఁగింపబూని యేయత్నముల్
బరగన్ జేసిన నీళ్ళు పుట్టునె నదీ ప్రాంతంబునన్ దక్కఁగన్॥ ౫౫.

చ॥ బలికి మణీకిరీటము, సుపర్వులకున్నడతోవ్రి, శూలికి
న్జలకము బిందె, మానిజనాథుని కాంతకు జీవనౌషధం
బలఘుతరంబు నెద్దియది యాశ్రితకల్పకమస్మదీయవాం
ఛలు ఫలియింపఁ జేయదె వెసన్మనమున్నన మిచ్చికొల్చినన్॥ ౫౬.

సీ॥ కరతలామలకంబు కైవల్యసంపద యింటఁ జేరిన పంట యీప్సితంబు
తలఁ బ్రాలు బోసినతన్వంగి జయలక్ష్మి యలకందవిత్తు వంశాంకురంబు
దాచఁ బెట్టిన సొమ్ము దాయలేలెదు భూమి పాయనిజోడు సౌభాగ్యగరిమ
యొడగట్టిన దూలమీడు లేని శుభంబు చేకొద్దికుంచము శేషభూతి
నిగుడు నాయువు తోడఁ కనినిండుకుండ। పేరుకొన్న వివేకంబు పేరుబలఁగ
మురుతరసమగ్ర వైభవంబూఁట చెలమ। హరిపదారాధనైకతత్పరులకబల॥ ౫౭.

సీ॥ ఘోరాఘసముదయక్రూరపన్నగహరిస్యందనంబు, ముకుందవందనంబు
సంసారపరిఖేదసంతప్తజనసుధాస్యందనంబు, ముకుందవందనంబు
తతదురాశాపదాదందహ్యమానాత్మచందనంబు, ముకుందవందనంబు
మానిసంఘాభీష్టదానకళాహరిచందనంబు, ముకుందవందనంబు
నళినభవముఖదేవమానసమిళింద । నందనంబు, ముకుందనివందనంబు
ఘనతరాంతరరిపువర్గకలభపంచ । వదనసందనంబు,ముకుందవందనంబు॥౫౭.
క॥ అటుగావునమనమిపుడో । కుటిలాలకయమ్మురారిఁగొలిచితదీయ
స్ఫుటతరకరుణాలోకన । పటిమన్పుత్రకుని గాంచి బ్రతుకుదమనుచుఁ॥ ౫౮.

విష్ణ్వర్చనాభివర్ణనము.

సీ॥ ఘూర్ణారభరణసంభుగ్నశయ్యాశేషఫణినిపాతాశంకిభావభయము
పర్యంకజలధిసంభవదద్రిసమఘుమంఘుమితభంగాహతిక్షోభనంబు
కీలికీలాతప్తకిరణజ్వాల్యమానాలారుణావాసతాపానలంబు
ప్రళయవాత్యావేగపరిలుఠద్వటపత్రకుక్షితశయనసంకోచితంబు
చందనానందరసమాకరందపూర । పూరితాత్మీయమానసాంభోజసీమ
సుఖవసతిఁగూర్చుహరికివిశుంభదరికిఁ।బూనిసద్భక్తినాయింద్రసేనన్పపతి॥౬౦.
సీ॥ పాలమున్నీటిలోపలనీఁదులాడఁగానవయవంబులఁజేరునట్టిజిడ్డు
పవళించుతటినైనఫణిరాజవిషవహ్నితప్తఘూత్కారసంతాపగరిమ
సన్నుతింపుచుఁజేరుజటివరేణ్యులనోటిబంపుకంపునపెగఁబ్రాఁకువెగటు
అతిరిక్తతాసక్తులగుభక్తులోసఁగినయుప్పచప్పనితిండినాదవునరుచి
నడఁచుశీతలహిమసలిలాభిషేక । చందనాలేపధూపమృష్టప్రశస్త
భక్ష్యభోజ్యోపహారసంప్రాపణమున।శత్రుసమవర్తియారాజచక్రవర్తి॥౬౧
మ॥ తనరంబోటునుపాటులేనిఘనముక్తామంటపాంభోధిభూ
జననేత్రాబ్జతపఃఫలంబయినభాస్వద్వజ్రసింహాసనం
బనుపేరందగుతెల్లదీవిఁగమలాప్రాణేశ్వరున్నిల్పియం
గనయుంజానుభజించునెప్పుడుమహీకాంతుండునిశ్చింతుఁడై॥ ౬౨.
సీ॥ భక్ష్యాదికఃభక్తపద్మాక్షునైవేద్యకాలఘుంటాఘణంఘణరవంబు
ప్రతిదినాగతభాగవతభోజనాహ్వానచణభేరికాధణంధణరవంబు
నతిథిపూజార్ఘ్యపాద్యపయఃప్రవాహాసంభ్రమసంభవద్ఘుమంఘుమరవంబు
హరిమతసంస్థాపకాచార్యవిజయసన్నిహితమర్దళధిమింధిమిరవంబు
నొక్కమొగిఁగూడిమిన్నందెనుదుటుమీఱి ।యర్థిజన్మకుతూహలాహమికబోలె

నాన్నృపాలక శేఖరుఁడలవరించు। జలధిశయన సేవామహోత్సవమునందు॥ ౬౩.

మ॥ హరినామాంకితు లెవ్వరెవ్వరుత దేకాయత్తచిత్తుల్గదా
ధరపాదార్చకు లెవ్వరెవ్వరుతదుద్యద్భక్తియుక్తుల్సితాం
బురుహాక్షాశ్రితు లెవ్వరెవ్వరుత దాప్తుల్వారిచుట్టాలుత
ద్వరసుల్మిత్రుజనంబులావసుమతీబృందారకస్వామికిన్॥

మ॥ హరిఁబూజింపఁగఁదత్కథల్వినఁదదీయాంగంబువీక్షింపఁద
చ్చరణధ్యానమొనర్పఁదత్కృతిఁబఠింపందత్ప్రసూనాఘ్రమం
జరిఁజేర్పన్గరముల్ చెవుల్నయనముల్ స్వాంతంబుజిహ్వాగ్రముక్
శిరముల్నాల్గుడుసంతతంబుపతికింజేకూర్పఁగాఁగోర్కులన్॥ ౬౪

క॥ నృపమౌళితదేకధ్యా। నపరాయణబుద్ధిసొక్కినాఁడుండిరమా
ధిపుఁడుగృపన్నిజవాంఛిత। మతుడొసఁగినయట్టులైననబ్బురపడుచున్॥ ౬౬.

ఇంద్రసేనుఁడుమనోభీష్టసంసిద్ధిననకాంతతోనుడువుట.

మ॥ తనువెల్లన్పులకింపఁగంఠమునగాద్గద్యంబుబాళింపఁగా
చనయుగ్మంబులసమ్మదాశ్రుకణముల్సంధింప,ఫాలస్థలం
బునబద్ధాంజలిసొంపునింప,మదినంభోజాక్షుసాక్షాత్కృతిం
గనిమోదింప,సముత్థితుండగుచుపేడ్కన్గాంతతోనిట్లనున్॥ ౬౭.

గీ॥ అతివవినుపింతువినుమొక్కయద్భుతంబు। మామకసుతాభివాంఛాలతామతల్లి
వేగఫలియింపఁగాఁజేయవేయటంచు। నురగశయనునిఁజింతింపుచున్నయంత॥

సాక్షాత్కరించిన విష్ణువర్ణనము.

సీ॥ వలుదపొక్కిలితమ్మినలుమొగంబులవేల్పుతొలుబల్కుకైవారములునుతింపఁ
గడలిరాయనిపట్టిమెడఁదమానికపుగద్దియనుండినతులనారయఁగఁదెలుప
మవంగడపుఁబెద్దలనయంబుఁదనకునేత్రంబులైదయకుఁబాత్రములుగాఁగ
జెడిదంపుఁబాపరాపడగపానుపుటింటియండఁబాయకకయిదండయొసఁగఁ
దళుకుఁబుత్తడియనుసుచెత్తంబుకట్టెఁ। బట్టిసేనాధిపతిబరాబరులుసేయ
ముదముదైవారముప్పదిమూఁడుకోట్ల। మింటితెరువరిమూఁకలునంటికొలువ॥౬౮

సీ॥ నలువుగాఁబులుఁగురాబలుగుతానిదువాళిదోలువాఁడభయంబుకేలువాఁడు
చెలువుగానలువుగాదలువగాయొనటంచుమెచ్చువాఁడన్నింటమెచ్చువాఁడు
నీటుగాఁగరముమానికపుమాటునమాటుమచ్చవాఁడిదుమానిరచ్చవాఁడు
వెలయఁగాఁజెలిమిచేఁగలిమిచేడియయొక్కనురమువాఁడుదిరియంబరమువాఁడు
పొడుగుపడుగునుగాంచినయడుగువాడు। పిడుగుబడుగునరిపునాంచునుడుగువాడు

చెనుగులుడుగునట్లుగనమ్మఁదోడుగువాఁడుబడుగువడుగురూపునబలినడుగువాఁడు

సీ॥ కరశాఖలజనించువరవృష్ణతరుణపత్రములునాశంఖచక్రములుదనర
గొనబుమైనిండఁబర్వినకౌస్తుభచ్ఛాయవడువుననపరంజివలువజెలఁగ
బహిరీక్షితాంతఃకృపారసస్థిమితశైవాలంబుమాడ్కిఁశ్రీవత్సమమర
నురమెక్కఁసిరితోడనారయుకశిరమెక్కుమహియనహరినీలమకుటమొనర
నలరువిలుకాఁడులవలీదళాయుధములఁ।బూన్చునిజచిహ్నములునాఁగపోలయుగళి
నవ్యమణిమయమకరకుండలములెసఁగ।నించువేడుకసాక్షాత్కరించెమదిని॥ ౭౧

వ॥ ఇట్లుసాక్షాత్కరించినసమ్మహాపురుషునినిట్లుస్తుతియించితి॥ ౭౨.

❋ విష్ణుస్తవము.దశావతారాదికము. ❋

గీ॥ అగమంబులుదొంగిలునాతఁడీతఁ।డనఁగఁజెంపొందుపేరిటనతిశయిల్లు
దనుజుఁబరిమార్చివేదముద్ధాతఁజేర్చి।దనరుకపటాంబుచరమూర్తినినుఁదలంతు॥

గీ॥ ధరముసీమీదనిడివార్ధిఁదఱుచునపుడు।హరునిమెడగందెహరియుగంబందెఁగెంపు
నమరసంఘముకళనొందెనహహతెలిసె।ఘనజగత్కూర్మవగుటఁగాకమఠవర్య॥

సీ॥ కలఁచివారిధిబయల్సేలసికొమ్మునఁగొట్టనంటివచ్చిననాఁచుటుంటపుడమి
కొప్పరించఁగమింటఁగొఱ్ఱెవాడిరోమములఁచొచ్చివచ్చినతొలుల్చుక్కగుంపు
చప్పరింపఁగఁజాటితెప్పగట్టుకవచ్చువిమలఫేనముసుధాసముదయంబు
కకుబంతములచెవుల్సేకలించుఘుటఘుటప్రతినినాదముఘనప్రళయగర్జ
పొరలికఁబయోధిఁజెందినబురుదయొండి।యొడలుజాడింపఁగడరాలిపడినయొడ్డు
పెల్లలజ్జాసనాండముల్పింపుఁగాంచు।తావకమహత్వమునసుమాయావరాహ॥

మ॥ అమరంజుట్టుసరాతిపోల్కినలయాహార్యంబవేలోద్వయ
ద్ధిమహావీచులచాలుగాలితెరలైజెంపొందదంష్ట్రాంకురా
గ్రమునన్ధారుణియొంటికంబముగుడారంబైతగన్వాదశా
ర్యమతేజోహతిఁగండకొప్పసఁగెనూయాదంష్ట్రినిన్నెన్నెదన్॥ ౭౬.

చ॥ కడలిమునుంగనప్పుడమిఁగ్రుక్కఁగొమ్ముననెత్తనందుము
న్నడినయహార్యకూటములునాటిననాటులవెంబడింబడిం
బడిఁబకుసీరధారలుసుపర్వులునించినపుష్పవృష్టికై
వడివెలయించుదంభకిటివర్యునినున్మదినాశ్రయించెదన్॥ ౭౭.

మ॥ త్రిదశారిన్విదళించితన్నఖమసృక్సిక్తవ్యన్నఖాగ్రంబులన్
బదిటన్గాఁగలయట్టిపుట్టువెఱుఁగింపన్దోఁచుచందంబునన్
బొదలన్జజ్జనిఁగూల్చునాకృతితగన్బూరించుదృష్టుల్చలన్

ప్రథమాశ్వాసము.

దమపేతాంకముఁ బాఱఁజూచు నృహరిం దర్కింతు నిన్నెప్పుడున్॥ ౭౯.

చ॥ అడఁకువ మీకు నేమియిడ నక్షయమౌ ననుటన్ని జంబుగాఁ
గొడిదెము దానతోయమడు గుందిగదమ్ముల ముజ్జగంబులన్
దడలుకొలందిగా యెసుగుణ విక్రమహంసపరాగయుక్తిచేఁ
గడలుకొనంగఁ జేయు నలకైతవ వామను నిన్ను నెన్నెదన్॥

మ॥ జతనన్ క్షత్రకులంబుఁ దున్మి యుదయించన్ గల్గు రాజన్యసం
తతి నాక్కుమ్మడిఁ జంపఁ గోరి తదపాదానంబు గా నన్నుభుజం
బతి ఘోరాకృతిఁ జేఁద దుర్గతి నిశిక్షాపేక్ష బోలెందదు
న్నతిఁ బొల్పారు భవత్కుఠారము సఁగున్ మాకోరికల్ భార్గవా॥ ౮౦.

సీ॥ ఫెళఫెళారవ భగ్న భీమకోదండంబు భృగురాము వింటికిఁ బిలుపు దీము
ఘుమఘుమూధిక రుతాకుంఠితాంభోరాశి నిజసాయకమునకు నీరు బదును
కిలకిలధ్వని విశృంఖల రావణశిరోధి యాత్మబాహాప్రతాపాగ్ని కరణి
కహకహోత్తసుబాహు ఘనశిరఃఖండంబు కరలాఘవమునకు బిరుదు ఘంట
విగ్రశూర్పణఖా నాసికాగ్రరంధ్ర। ముగ్రఖరముఖదానవాయుర్ధనాప
హరణమునకుఁ గన్నముగాఁ గనలవరించు। ధన్యునకు నీకు వినుతి కోదండరామ॥

మ॥ పరమక్రూర దశోత్తమాంగుఁడు బుధప్రహ్లాద విద్వేషి యు
ర్వరపైఁ దోఁచినఁ గ్రమ్మరన్ హరిభావం బంది నెమ్మేన నాం
తర రోషానల ధూమసంవృతిఁ బలెన్ నైల్యంబు గన్పట్టెనాఁ
గరజాతంబుల వానిఁ ద్రుంచు మహిజాకాంతున్ని నుంగొల్చెదన్॥ ౮౨

మ॥ నిజపాదోద్భవయౌట మోహమున నెంతే నగ్గాఁగిటం గ్రుచ్చు జ
హ్నుజనాపొందిమ మేనఁ బోల్పెసఁగఁ గదద్యోగంబు చేఁ జేరు సే
రజనీబాంధవ సూతి నానసితవస్త్రంబంకమందన్న మ
స్తజగద్వర్ణితకీర్తి మించు యదువంశస్వామి నిన్నెన్నెదన్॥ ౮౩.

సీ॥ గొడుగువానకుఁ గొండ యడుగువాయఁగ నెత్తు మడుఁగు వారెడు కుడియడుగువాని
ఉడదవాఁ దెఱచి యేర్పడదవానలు మ్రింగు పెడఁదవాటంపుఁ జేరెడఁదవాని
బలిమివా సవు చెట్టు నులిమివా కిటుఁ బెట్టు కలిమి వాలుగ కంటి చెలిమివాని
దరులవల్లవతలో దరులవా తెఱఁగోరి లునిరులవాఁ దుకుఁ బిల్చు కురులవాని
బురుడువా క్రుచ్చఁ గారాని సరుడువాని। నలుగువారలఁ బరిమార్చు నలుఁగువానిఁ
బలుఁగువార్వపు టెక్కెడు గలుగువాని। మేలువాటిల మిము నెంతు మేలువాని॥

మ॥ నరసింహాకృతి మున్ను గన్నయతఁ డెన్నన్ స్మేరయౌటన్ నగుం

ధరకుందెల్లముసేయుకారికబల్మిన్దర్పించుకంసక్షమా
వరకుంభీంద్రమునొంచితద్రదరుచిప్రాప్తావృతాంగంబునన్
గరమొప్పారునినున్భజింతుమదిభక్తస్తోమచింతామణీ॥ ౭౫.

క॥ ఖురనిహతినొరలుదుష్కృత। భరమునఁగికటులదలలుపటపటఁబగులన్
బరిపరిగతులస్సురగముఁ। బఱపెడునెఱరౌతునిన్నుభక్తిఁదలంతున్॥ ౭౬.

సీ॥ తళుకునౌత్తమ్మితేకులయందుఁగలరూపురూపుచల్లనిచూపుఁజూచువాని
నెలవఁకమౌళిపైఁగలమేటినొరపేరుపేరురమ్మునఁదేరుతేరువానిఁ
గఱకుదుండగపురక్కసులఁద్రెంపఁగఁజాలుజాలువాపిడివాలువాలువాని
మిసిమిఁదేరుపసిండిపసిమిగల్గినపట్టుఁబట్టుగామొలచుట్టుఁజుట్టువాని
గుఱులుగడవంగఁజెరిగినకురులవానిఁ। బలుకుఁగపురపులేఁదావిపలుకువాని
ముజ్జగంబులుదనరెడుబొజ్జవాని। విభునినినునబ్ధికన్యకావిభునిఁగొలుతు॥ ౭౭.

వ॥ అనిస్తుతించిన॥ ౭౮.

ఉ॥ కోరిభజించునీభజనకున్మదిమెచ్చితినీతిగౌరవో
దారుఁగుమారునిన్నిరతరాయురుపేతువినీతునిచ్చునీ
హారముఁగొమ్ములెమ్మదినిజాంగనకిమ్మనియిచ్చినవ్యపం
కేరుహపత్రనేత్రుఁడరిగెన్దయమీఱఁజకోరలోచనా॥ ౭౯

చ॥ అనిజగదేకనాయకుఁడుసాదరతన్గరుణించుహారమొ
య్యనఁదననాథుఁడియ్యఁగఁగృతాంజలియైజలజాక్షిభక్తిఁగై
కొనిశిరసావహించితళుకున్గనుఁదమ్ములనుంచిగబ్బిచ
న్నొనలధరించితాల్చెనుసమున్నతనూత్నవిలాససంపదన్॥ ౮౦.

సీ॥ గరిమమీఱమిటారిగబ్బిచన్గుబ్బలమహిమమించెనితంబమండలమున
లఘిమనెక్కొనెఁగపోలద్వయాంచలములనణిమకౌన్నొందెమధ్యస్థలమునఁ
బ్రాప్తిపెంపొందెరూపవిలాసవైఖరిఁబ్రాకామ్యమలరెహృత్పంకజమున
వశతగన్పట్టెమవ్వపుముద్దుఁబల్కులనీశత్వమింపారెనీక్షణముల
నవయవంబులుదాల్చినయందమనఁగఁ। జెలువమందినపుడమిరాచిగురుఁబోఁడి
కంబుధిశయానకరుణాకటాక్షలబ్ధ। హారరాజంబుఁబూనినకారణమున॥ ౮౧.

క॥ అనితరసులభంబగున। వ్వనజోదరదత్తహారవరమాహాత్మ్యం
బునఁగొన్నిదినంబులుచన। జనపతినెమ్మదికిమిగులసంతసమొదవన్॥ ౮౨.

దౌహృదవర్ణనము.

సీ॥ యౌవనగర్వపారావారమంథాద్రియవలగ్నవరనిధానాంజనంబు

గండస్థలీయుగ్మకనకపత్రరసంబులాలితాశాలతావాలభూమి
అత్యంతసురభివ్యాదానాంకురబీజమామ్లానతాకర్షణౌషధంబు
సరసాంగభూషణోచ్చాటనమంత్రంబు నాదాతిమాంద్యసంతానకరణి
శ్రీప్రనిశ్వాసవాసనశంకుప్రతిష్ఠ । యలసతాగతనిద్రాంకురార్పణంబు
భూరిజృంభణసంరంభపూర్వరంగ । మువిదకవుడేరుపడియెగర్భోదయంబు ॥ ౯౩.

మ। కడకొత్తైకగడవెల్లఁబెద్దలనుచున్ గన్పించుకోకున్నసి
యొడమెత్తంబడునట్టులింతయునలావేజూపకీలేవడిన్
బడియుండన్ దగదంచుసత్త్వగరిమన్మధ్యంబుగన్పట్టఁగా
వడిఁజన్నుంగవమెత్తఁబారెఁగరినవ్యాపారమట్లేగదా ॥ ౯౪.

తే. గీ॥ ఎన్నలేమినిగాంచుకయున్నవళుల । సత్త్వసంపదగల్గినసారసాక్షి
యసదులేఁగానువిడనాడెనహహజగతి । నల్పునెభ్భంగిఁగాంచినయట్లగాదె ॥ ౯౫

శా॥ రాజల్లీలలఁగాను శైశవబలద్రాఘిష్ఠమైరోమరే
ఖాజాగ్రత్తరవారిఁబూనియెదురంగాగుబ్బలున్ బ్రాయపున్
డేజఁబెంచుటనాయసారియుగమెంతేఁగిన్కమైఁబూనెనా
రాజీవాయతనేత్రచూచుకములౌరాయొప్పెనున్గప్పనన్ ॥ ౯౬.

తే. గీ॥ కానుసింగంబుప్రాయంపుఁగరినిమెక్కెఁ । దోరమగురీతిఁదగర్భగౌరవంబు
కడఁబడినకప్పుఁగుండలుగరమునన్గ । జనుమొనలునారునీలిమననువుమీఱె ॥

సీ॥ బీరంపుఁజనుఁగవబిగువుజాఱఁగఁబారెఁబడగానుసత్త్వసంపదలఁబొదలెఁ
దుళుకొందుతఱులబిత్తరిసోయగముమాసెనలఁతినూగారుపెంపతిశయిల్లెఁ
గడుదొడ్డకటితటికడకొంచెపడియుండెనతనాభియొకటియున్నతివహించెఁ
దళుకుఁజెక్కులువెల్లఁదనముమెల్లనఁదాల్చెఁగనరానికటమరల్చెనుపునొందెఁ
గలిమిలేములుసతములుగావుగాన । గర్వమెవ్వరికినిఁగూడగాదటంచు
యౌవనాధికగర్వంబునపుడుఱోసి । యుమియుగతిభామచిట్టుములుమియఁదొడఁగె ।

ఉ॥ చెక్కులఁదెల్పుఁబొల్పెసఁగెఁజిట్టుములుల్లసిలెన్నెఱుంగుఁజ
న్నుక్కులనీలిమంబలరెముద్దునడల్గడుమాంద్యమొందెఁబెం
పెక్కెనలంతనెన్నడుముకించుకగౌరవమందెఁగోరికల్
నెక్కొననిక్కనారువెడనిద్రకనుంగవఁజేరెనింతికిన్ ॥ ౯౯.

వ॥ అంత ॥ ౧౦౦

పుత్రోత్పత్తి - నామకరణము.

మ। కమలానీరజనేత్రయొక్కశుభలగ్నంబందుఁగాంచెన్ సతు

న్గమలానీరజనేత్రమన్మథుని వేడ్కంగాంచుచందంబునన్
సుమనోభూరుహమంజరీసురభిలాస్తోకాసవోన్మత్తతన్
గోమరుంబ్రియపుంగాడుపుత్త్రునెరసిదిక్కుల్ప్రొక్కిన్ దిరింపఁగన్॥ ౧౦౧

ఉ॥ పొంగిన్ప్రపాలుఁడంతమునిపుంగవుఁడైనవసిష్ఠమౌనిచే
యంగలజాతకర్మవిధులన్నియుఁజేయఁగనవ్యకాంతిఁజం
ద్రాంగదుఁడౌటఁజిత్తముననారసిపట్టికిఁబెట్టెఁబేరుఁజం
ద్రాంగదుఁడంచునెంతయునుహర్షపయోనిధినోలలాడుచున్॥ ౧౦౨.

ఆశ్వాసాంతము.

మ॥ కలితక్ష్మాతరుణీమణీతనుభవాకల్యాణకల్యాణశై
లలసత్కార్ముకకామినీతనుగుణాలంకారలంకారమా
బలసంహారనివారితామరతరాపజ్జాతపజ్జాతని
ర్మలరేణుక్షతమౌనిరాడ్యువతిహృన్మత్తాపమత్తాపహా॥ ౧.

ఓష్ఠ్యము.

క॥ పౌలోమీవిభవనపా । లోలుపగురురోపవామలూరూద్భవవా
క్ష్మాన్మలోపశోభివైభవ । లోలోర్మిపయోబ్ధివార్విలోప్యనుభావా ॥ ౨

పంచచామరము ॥ ఖరాశరాసురాజవాతకాలసర్పసంగరా
గరాకరాతిరాజమానకందరస్తవాదరా
దరారిరాజరాజితావతారవద్ధురంధరా
ధరామరాగరాగబాహుదండితోగ్రపృఖరా॥ ౩.

గద్యము ॥ ఇదిశ్రీరామచంద్రచరణారవిందమిళిందాయమానమానస
సకలశాస్త్రార్థవిరంసపైడిమఱ్ఱిపద్మనాభాధ్వరీవతం
సకృపాభూషణకృష్ణరాయభూషణపర్వతరాజ
తనయవేంకటపతివిరచితంబైనచంద్రాం
గదచరిత్రంబనుమహాప్రబంధం
బునందుఁబ్రథమా
శ్వాసము.

శ్రీశ్రీధరాయనమః.

చంద్రాంగదచరిత్రము.

ద్వితీయాశ్వాసము.

క॥ శ్రీసాకేతసువర్ణ । ప్రాసాదవిహారవినతపవనకుమారా
కౌసల్యానవగర్భసు । ధాసాగరపూర్ణసోమ, దశరథరా:

వ॥ అవధరింపుము. తదనంతరకథాక్రమంబెట్టిదనిన.

చంద్రాంగదుబాల్యదశాభివర్ణనము

సీ॥ చమురూఱినడుగంటనిమురుచుఁదలయంటియంగంబులెల్లఁ
నులివెచ్చనీటిచేజలకమొయ్యనవార్చికర్ణగోళంబులుగరిమనూఁద
వలిపెంపుమడతదువ్వలువచేఁదడియొత్తిమెత్తపొత్తులలోనమేనుఁబొదివి
కనుదోయిఁదిన్నగాఁగాటుకఁదీర్చినుదుటిపైనునుగావుఁగుదురుకొల్పి
యక్కుఁజేరిచిచన్నిచ్చిచొక్కటంపుఁ । గెంపు విడికెంపు జంపున సొంపు నింపు
జాతిమగతాలితోట్లహర్షమునఁబెట్టి । రమణదాసులుపెనుపనారాచపట్టి॥ 3

సీ॥ వీక్షింపంగానేర్చెవిడికెంపుతాబంతిలలినొత్తిగిలబోరగిలగనేర్చె
బోలవాడడుపాటలాలించివిననేర్చెనవ్వింపవికవికనవ్వనేర్చెఁ
గొమరొప్పఁదనుదానకూర్చుండఁగానేర్చెనాడకాడకుదోఁగియాడనేర్చెఁ
గేలూఁచిబిడ్డెముత్తెరలియాడఁగనేర్చెనడపింపమెల్లననడవనేర్చెఁ
జెలువుదోపఁగముద్దులుజిలుకనేర్చెఁ । బిలుచువారలతోడలపైనిలువనేర్చె
వేడుకలుమీఱఁజూబూచులాడనేర్చె । నాడునాటికినాథరానాథసుతుఁడు॥ ౪.

సీ॥ ఉబ్బుబుగ్గలనొక్కియొయ్యనొయ్యనఁ గేలఁ గెమ్మోవిఁగులికిసిత్కృతులు సలిపి
మొగిచినెమ్మోమింతముందఱికటుజాఁచిముద్దుముద్దనిబయల్ముద్దుపెట్టి
గిలకొట్టియట్టెచక్కిలిగిలియనిపెట్టికిలకొట్టినవ్వినవ్వోలయఁజేసి
నవ్వకుమాయన్ననవ్వఁజాలవటంచుఁదనువారనక్కునఁబెనిచిపొదివి
నగవుదేరెడునీముద్దుమొగముజూచి । సిగ్గువడిరాఁడువీఁడనిచేయిసాఁచి
చందమామయ్యఁబిలువుమోచక్కనయ్య । యనుచురాపట్టినాడింతురబ్జముఖులు॥

ఉ॥ అప్పచులాడుచున్నగవులాడుచుబారలుజాఁచిసాఁచిమా
యప్పలువచ్చిరంచుసకియల్లనుదమ్ములమోడ్చిపిల్వఁగా

గుప్పునఁదప్పుతప్పటడుగున్నడలన్గొమరుండుపైఁబడున్
దప్పకచూచుఁదల్లికినితండ్రికిముచ్చటదీరునట్లుగన్ ॥ ౬.

మ॥ నెలతాచొక్కపుమేడలోనమగజానిద్దంపుఁగీల్తాఁగూటు
యుయ్యెలలోఁబాలకునుంచిపద్మభవగేహిన్యాప్తవీణాలస
త్క్వలనాదామృతమాధురీసహచరద్గానావధానంబుచే
నలరుంబోఁడులుజోలఁబాడుదురమందానందసంధానతై ॥ ౭.

చ॥ మెడఁబులిగోరు, ఫాలమునమేలిమిపచ్చలరావిరేక, పు
త్తడిమొలకట్టుకౌనునఁ, బదంబులఁగెంపులగిల్కుటందియల్
విడిగలమద్దికాయకవవీనులసొంపుఘటింపఁదప్పుత
ప్పడుగులువెట్టురాకొమరుఁడాదటదాదులుకేలువట్టఁగన్ ॥ ౮.

క॥ ఈలీలఁబెనుపఁబెరుగుచు । బాలకులనువేడ్కఁగూడిబాల్యక్రీడా
లోలతవిహరింపంగాఁ । దాళంగాలేకమిగులతహతహవోలెన్ ॥ ౯.

యౌవనవర్ణనము.

సీ॥ జలజసాయకునకుసంకేతభవనంబుశృంగారచేష్టకుజీవగఱ్ఱి
మినుకుటందములకుమెఱుఁగుటద్దపుబిల్లయిద్ధాంగపటిమకుసిద్ధరసము
తళుకొందునెఱతనంబులుపుట్టుపుట్టిల్లహంకారములకెల్లనాటపట్టు
వింతచెల్వములకుసంతరించినదీముసాహసంబులకునుదోహదంబు
మించుక్రొమ్మించుగమికివర్షించుఘనము । కులుకుసిబ్బెంపుగబ్బిగుబ్బలమిటారి
కత్తియలచూపుతేంట్లకుకమలవనము । జవ్వనముసెందెవసుమతీజానిసుతుని॥ ౧౦.

సీ॥ అధరామృతపుఁదేమనడరుశృంగారాంకురములునానూగుమీసములుబొడమెఁ
దెలిచెక్కుటరచందురులదోఁచుజిగికప్పుగొనబునాఁజిరుచంపపనిదనర్చెఁ
దనుఁబెద్దగాఁజూచుకొనుబాల్యముడిగినఖిన్నతనాఁగౌనుకృశతఁదాల్చె
ఘనకళావిభవంబుకలిమివేర్వడియెనోయననిభక్తములయ్యెనవయవములు
చంద్రబింబాననామనశ్శాణశోణ । కషణమునఁబోలెనతిశాతగరిమఁగాంచె
నంచితకటాక్షవీరవీక్షాంచలంబు । లధిపసుతునకుఁబరిపూర్ణయౌవనమున ॥ ౧౧.

చ॥ కరుగునఁబోయుమాడ్కినొడికంబుగజాతమలంచుకైవడిన్
హరుఁబగగొన్నవేల్పుఁబడియచ్చుననొత్తినలీలనొచ్చెము
ల్పొరయనిమేనిమేలిమొఱపుంజిగియుంబిగియుంసమగ్రమై
నెరయఁగరాసుతుండలరునెక్కొనిప్రాయముపిక్కటిల్లఁగన్ ॥ ౧౨.

ఉ॥ తీరినతత్తడిన్జవగతిన్స్ఫుటముల్లుమికించుచాడ్పునన్

దీరనితత్తడిజ్జనగలిన్పటముల్దుమికించువాఁగెఁ బెం
పారబిగించిపైకుబికియబ్బురమందివయాళివేళన
య్యారెబలంబుతొల్లిభిళియాలివయంచువజీరులెంచఁగన్ ॥ ౧౩.

మ॥ గమకంబైతగుచూపుతూపుదొరయల్క్రంజిక్కికోలొన్పనిచ్చం
గముఁ గంగల్గివిహారముల్సలుపునాకందర్పుచందంబునన్
గొమరుంబ్రాయపురాచబిడ్డలెలమిన్గొల్వంగనానావినో
దములన్గూడిన్నపాలపుత్రుఁడువినోదంబందియున్నత్తరిన్ ॥ ౧౪.

చ॥ సమధికరూపనిర్జితవసంతుసకీహితదానవైభవా
సమగుణధిక్కృతాంబుధరజాతికిసన్నుతప్రసూతికిన్మహా
త్తమమృగయూథసంహరణదారుణకేళిసహాయవృత్తిమై
తమకమురేచి నెమ్మదిముదంబొనగూర్పఁదలంచియొయ్యనన్ ॥ ౧౫.

సీ॥ వెలుఁగురాచలువకుప్పలపాలెచెకముకిసముదగ్రకాననసామిధేని
బలితంపుటెండమావులఁ పుట్టుపుట్టిల్లుపథికులయరఁగలఁబడినముల్లు
కలిగొట్టుచెట్టుగుంపులకింటిచుట్టంబుగాలిమేఁపరికివాకట్టుమందు
మదనవిస్ఫూర్తికిమారటముక్కంటిమిహిరబింబమునకుమెఱుఁగుసాన
యవనిఁదలఁజూపెనహితపర్ణాగమాధి । పాలితానేకఘనపాదపప్రసూగి
రిస్తనీమహాగర్భనిర్భేదనంబు । తాపసంతప్తజనమునిదాఘదినము ॥ ౧౬.

నిదాఘవర్ణనము.

మ॥ సమనక్తందివవింధ్యమేరులుమిథస్స్పర్ధాళుతందీవ్రరు
క్రమలారిప్రతిరోధులై యొగయికన్గన్పట్టుచోగ్రీష్మకా
లముపేగందగుకుంభజుండుదుటునిల్పందగ్గఁదద్రాత్రివిం
ధ్యమహీధ్రంబుసమున్నతస్థితిఁదదన్యంబొప్పెనంతేరహిన్ ౧౭.

ఉ॥ పడమరవెట్టగాడ్పెదురఁబైనముసాగనివెల్గుఱేఁడుని
ల్కడవడిదక్కిస్రుక్కిచనఁగాదివసంబులుదీర్ఘతంగన
న్బడియెఁదదుగ్రతాపశిఖిబైకొనిచాలతపింపఁజేసిన
న్మడిఁగినలీలరాత్రులుకనుంగొనసన్నములయ్యెనయ్యెడన్ ౧౮.

చ॥ గడిదొరగానప్రుచ్చిమిదిగంబడియప్పతికిన్బిడారవా
కడలినబింధనంపుశిఖిఁగయికొనిగాడ్పుసమానభూతతన్
దొడికిసభాపకారియగుతోయమడంపఁగవచ్చెలేనిచోఁ
బొడమునొయగ్గియెల్లెడలబ్రుంగునొనీరముతత్తదాగతిన్

మ॥ వనవాటుల్లహియింపుచుఁ బ్రబలదుర్వారోద్ధతిన్గన్న వా
రినిబోనాడుచుదుమ్మునన్బొరలుచుఁ రేలున్బగళ్లున్నిశిం
పనినిర్నిద్రతసంచరింపుచునపస్మారస్థితిన్వ్యాప్తిభూ
జనముల్బెగ్గిలనత్తఱిన్మెలఁగెనూష్మవ్యగ్రవాతూలముల్

చ॥ బెడిదపుటెండపెన్సెకలఁ జేరినవేదననాపఁగామణు
ల్వడిఁ జెడిపోవువేళవిడువంబడిశేషితజీవనంబులై
యడరుతదీయడింభములయందమునన్గనుపట్టెనక్కడ
క్కడఁ బకికావళీసమధికల్పితనూతనరూపకౌఘవ ౨౧.

చ॥ వెలుఁగులఱేనివేవెలుఁగువేఁడిమిసుఱ్ఱునస్రుక్కి…
కలశసమస్తనీమృదులకాయములన్బ్బిసీరుగ్రమ్ముబో
బ్బలగతిరూపకప్రతతిభాసిలెనందునభంబువెట్టను
గ్నిలువగలేకగ్రుంగగతినీడలచేఁగనుపట్టెనత్తఱిన్ ॥ ౨౨.

చ॥ కొలువినిజూఁడినన్రవులుకోన్నవిధంబుననెండవేఁడిమి
న్జులుచులమందునప్పుడమిసోఁకకబైపయిజాలునీటిజా
త్తైలఁగుననెండమావులెడత్రెవ్వకసంతటనిండిపొల్చెన
త్తఱిసురగాలిసుళ్లగతిఁదారొక్కనిమించెధరాతలంబునన్ ౨౩.

చ॥ అకట నిదాఘతాపముననగ్నియొకించుకఁదాళలేకమే
నికిఁదగుచల్వగావలసినీటమునుంగఁగఁబోలు లేనిచోఁ
దుకతుకఁగ్రాఁగనేటికినదుల్నదముల్వసధుల్నిజాంతరో
దకములవేఁడిమిందెరలితద్దయుమిట్టిపడంగమీనముల్ ॥ ౨౪.

మ॥ తనరజ్జక్రకపుల్నితింపఁగవసంతత్యాగినైవాసికె
క్కిననాతేజము సాగునోటువసునిక్షేపంబుఁజేకూర్చెనో
కనటంచున్మిహిరుండు తా వసుమతీగర్భంబుభేదింపనా
టినబల్గాయములోయనంగఁగనుపట్టెన్గర్నబొందల్ధరన్ ॥ ౨౫.

మ॥ సరసీజాప్తుఁడురథ్యరజ్జుపవనాశవ్రాతముగ్రాతప
స్ఫురణన్గ్లానిభజింపనూత్నభుజగస్తోమంబుఁదేనంపఁగా
సురగావాసముజేగఁబోయెడినొనా నొప్పెన్నిదాఘోద్ధళ
ద్ధరణీరంధ్రవిసారిసారకరసంతానంబనూనంబుగన్ ॥ ౨౬.

మ॥ మనువర్షర్తునసీరుమోచిసుమసంభూతచ్ఛవిన్బొందుత
న్గనిపుష్పాసవపూరనిర్గతులజొక్కన్జిట్టుముల్గ్రాఁయుచు

న్గనఁగాఁ గర్భము పూర్ణమైనతఱిఁ గాఁగా నోయరణ్యానిఁ దాఁ
గ నెవంశాపహునాశ్రయమౌ సముద గ్రజ్యేష్ఠకాలంబునన్ ॥ ౨౭.

చ॥ పుడమి పడంతి నైజజలముల్ సరిపోఁ బలువెట్టఁ గుందిలే
వడిఁ బడియాత్మసంతతి దివంబున నున్న సురస్రవంతిన
క్కడునగతూము బెట్టి దివికంపెన నన్నను పట్టి మించెన
ప్పుడు సుడిగాలిఁ బట్టుక నభోగతిఁ బాఱుదు మారమెంతయున్ ॥ ౨౮.

మ॥ కనుఁగొన్నన్నలు మోడ్వఁ జాలు నదము గ్రగ్రీష్మతాపంబుచే
నను కుల్దప్పెఁ దలంచి పోవఁగదవే యోనాథ యంచున్ వికృ
ర్తను జేరం జను పుండరీకములచందంబందె వాతూలచా
లన విస్తారిత శాల్మలీ ఫలజతూలంబుల్ ప్రవిన్నప్పుచున్ ॥ ౨౯.

మ॥ వడగాలిన్ మయిగందు స్రుక్కఁ బడుచేవ న్వాలమూలంబులన్
ముడుఁగం బారిన నీడలన్ ధరణిసంభూతోష్మ చేతన్ బడిన్
బడిగన్పట్టిన యగ్గి బొబ్బలగతి న్భాసిల్లి మధ్యాహ్నపుం
బొడ యెండల్వాలు పారె నంతట సముద్భూతంబులై వేసవిన్ ॥ ౩౦.

మ॥ అతిగాఢాతనుకార్య సంవిహరణ వ్యాలీఢ తృష్ణా సము
న్నత చింతా ప్రతికారసమ్మిళిత నానా పాంథ సేవాప్రియా
శ్రిత భూతిన్ దగు తప్పి పాచయము నిర్నిద్రాప్తి సౌభాగ్యవ
ర్ధితమై రంజిలు నుండగోళక సమృద్ధిన్ సర్వసంతానమై ॥ ౩౧.

చ॥ అలరు సురంటి గూండ్ల మునుపంతటఁ బెట్టిన బొండుమల్లె మొ
గ్గలగమి గాలి గుడ్లు తఱిగా పున వే విరియంగఁ బాఱఁగా
వెలువడుకై వడిన్ని గుల వింతగఁ దెమ్మెరపిల్కులచ్చటన్
దెలివి మెలంగెఁ గానియెడఁ దీరిన తెమ్మెర లెట్లు గ్రమ్మరున్ ॥ ౩౨.

చ॥ పరగ ఘటచ్ఛలంబునఁ బ్రపాచలదుర్గములన్ ఘనుండు భా
స్వరగతి మైన శైత్యతర వారి ధరించిని దాఘు గర్వసం
హరణమొనర్ప నధ్వగ భటావళిఁ గూర్చుక నిల్చె లేకత
చ్ఛరత రుణీమిషంబునను చంచలలచ్చటనిల్వనేటికిన్ ॥

సీ॥ వడగాడుపులు వీచె బడలెఁ బాంథజనంబు బలసె నెండలు నేలపఱియలయ్యెఁ
బ్రబలె వాసరములు పజతెంచె నెరగలి యెండమావులు నిండె నేఱులెండెఁ
బొగిసె దిక్కులు మెకంబులు యంగములు పెల్లె సొరిగెఁ బిట్టలు చెడఁ దిరిగె మరుఁదు
బొండుమల్లెలు పూచెఁ బొలిచెఁ బాటలములు ధరఁ దీతుపులు మీఱెఁ దారెఁ బూరి

వెలయుచలిపందిరుల వట్టివేరుచప్ప । రములవలపుఁబూజవికలగుమురుపొదల
తళుకుఁబసుపుటాకులదళ్లచలువడాఁగ। తలఁకితలచూపదెచటనిదాఁగువేళ॥ ౩౪.

వ॥ అట్టిసమయంబున॥ ౩౫.

సీ॥ కెంపంగిపూపరంగిలాఁగుకెంపుటాగొలుసుజినాతాళిచెలువుఁజూపు
మూలటాచొక్కపుమేలిసింగపుటాకు పనిమేలికడియముల్గొనబుమీఱ
మలబాకురాణున్న మలఫ్రుకీల్పులుదిండిపెఱటాపతిమకాలిపెండెమమర
పసిమిగుల్కు కిరీటిపచ్చతామరయంతరాళపు జిగియుంగరాలుదనర
మిసిమివైదూర్యభుజకీర్తులెసకమెసఁగ। నాణిముత్తెంపుటొంటులొయ్యారమెసఁగఁ
జాయసూర్యపుటంపుఁగుల్లాయిపొసఁగ। జంటియరచట్టపైనెఱిచలువయొసఁగ॥ ౩౬.

మ॥ నెలటాసంతననిగ్గులుప్పతిలుతిన్నె ల్మూలటాపెద్దటా
కులనిద్దంపుజగాహజాగమునఁ దళ్కుంగుల్కు హుర్మంజిపూ
సలసింగంబుమెఱుంగుఁజెక్కడపుఁగీల్జాగాచొకాగద్దియన్
బొలుపార్నగొలువుండెరాకొమరుఁడాపుల్గొల్వఁగానత్తఱిన్॥ ౩౭.

మృగయులేతెంచికానుకలిడితమపగ్గెలుగ్గడించుట

సీ॥ కొదమసింగపు వాలుకొనవెంద్రుకలజల్లిచిలువరాతలటాలగులుకుపేరు
రకపుసామ్రాణివార్లాడాచలాడంబు చిఱుతమీసపునేతచిఱుతదట్టి
తళుకుఁగ్రొవ్వాడిబెబ్బులికోఱచేనమ్ముగుత్తఁపుటెలుఁగుతోల్కుప్పసంబు
సంకుదండగఁబెట్టు సవతీవబలుచుట్టసికజుట్టు తలముళ్ళవెకలిచుట్టు
విప్పఁగలపొఱుటాకు బల్కుప్పడంబు। చుల్లరపుకొమ్ముముత్తెముద్రొల్లుపోఁగు
లలరఁగఱకునానెఱుకునాయండొకఁడు। పొడగనఁగవచ్చెఁగొలువున్నపుడమిఱేని

సీ॥ మొలఁగట్టుపొఱుటాకులు జాఱకుండఁగఁదీటికట్టినబలుతీవకట్టు
తుదనెమ్మిపురిపింఛెమూర్చికట్టినగంటఁ గలిగిననిడుదజబ్బలసువిల్లు
జడగట్టఁజుట్టినబెడిదంపుసికమీఁదనలమిన కొంగయీఁకలసరాలు
కొనముక్కుకడనుండి కొనవెంద్రుకలదాఁకఁ బొందుగాదిద్దినబోయనామ
మొదుగుదండాలు నద్దైసకొదుగుమాపు। లేసమాటలుసందిటనిడినకేలు
గపయుగలచెంచు చేరువకాఁడొకండు। వచ్చినృపతికిఁగానుకలిచ్చినిలిచె॥ ౩౮.

సీ॥ గదురుకంపుగడించుముదురుక్రొంజెమటలజొనుపుపుక్కిటిలోని జొల్లువిడెము
తొడుగులీడ్చినరీతిఁగడఁగుగంధపుఁబూఁతనెఱిచిట్లనిడుబలినిడుదజల్లి
బలువింటికుట్టు కంబడిగవిసెనకటిఁజొకజుట్టినపొఱుటాకుగుంపు
నిగుడుముందఱికొయ్యసిగదాకునెదురెక్కుకొనముక్కునామంపుగొనబురేక

పిడికిటమ్ములువీఁపుననిడినషాదియాఁ । దెలిరువాణపు వెదురుము త్తియపుఁబేసఁ
గలిగిమెఱుకునాయంకుఁడొక్కఁడువచ్చి । పుడమిరావేల్పురాయనికడను నిల్చి ॥
సీ॥ వలఁదయేనుఁగుముత్తెములబట్టిపులులపైఁ బెఱికినయిఱ్ఱితోల్పెఱికగములు
కస్తూరినించిసింగములుగట్టినకపురంపుటనంటిపరంపుబండ్లు
తేనెలడ్డిగ ముత్తమూనియెల్గులకునెత్తిన పగడంపుమంకెనలగుములు
చాఱపప్పుబిగించిశరభాలపైవేయఁదగు పాఱుటాకుపాత్తరలగుంపు
పునుఁగుఁబిల్లులు జల్లులుపోగడపండ్లు । జీవదంతములఁ గ్రొంతముత్నెలసువిండ్లు
గేనిసవరాలుసవరాలునాన్నపాలు । సముఖమునఁబెట్టిచెంచులుసాగిమ్రొక్కి ॥ ౪౧
సీ॥ సింగంపువిడుపులిచ్చినయట్టిగండభేరుండంపుటణుజదిమండలేంద్ర
యేనుంగువేటకే నేర్చితీర్చినయట్టి తెఱనోటికందిజధీరహృదయ
కనుమఱుంగొనగూర్చమనుబిళ్ళకై దిద్దునెడబండి పులికూనయిదిన్నపాల
వరుసఁజూపమెకాలఁబోరిగొన మఱపినశరభంపునిసువిడిసార్వభౌమ
యెచటదొరకనేరవిట్టివిదేవర । నగరనుండఁదగినవగుటసామి
వేటకాఁడనగుటవీనిఁదెచ్చితిరాజ । సవదరింపుచూడననధరింపు॥ ౪౨.
సీ॥ పందిఁగైబట్టంగఁబందికైదువులేల నదనికబదనికయొదవనేని
యలుఁగునేనుంగుకై యలుఁగుఁబూనఁగనేల నండనీదండచేరుండెనేని
పులినేరుచోఁబులిపులినేయవాలేల వేలికీమూలికవెలసెనేని
సింగమ్ములెదురనసింగమ్ముఁగొననేల కొఱ్ఱత్తియాబెత్తంబుహత్తెనేని
యమ్ముగోడవేలయాగవయమ్ములకును । ఖడ్గమంకింపఁగానేల ఖడ్గములకు
భల్లమదియేలయాయచ్ఛభల్లములకు । నయ్యయీబండిసికబంతియయ్యెనేని॥ ౪౩.
క॥ అనివిన్నవించితాఁదె । చ్చినకానుకలొప్పగించి చెంచులదొరని
ల్చినమీరెచ్చటనుందురె । వనికైవచ్చితిరనుచున్నృపతి యడుగుటయుఁ॥ ౪౪.
సీ॥ తరిగుండునేనునేతఱినుండు తలమయ్యగొండకునాలావుదండయధిప
వలిమెట్టునాకుఁగావలిపట్టుదేవరసామిగట్టుకునేనుసామినాడయ
సిరిగట్టునాకునుసిరిగట్టునెలవప్పమచ్చుగుబ్బలినాకుమచ్చుజియ్య
తొలిగొండనాకునుతొలిగొండయేలిక వలపుబల్మలనాదువలపుదేవ
గుడుసుపెనుచుట్టురాకొట్టగొనలుదోనలు । కోనలునుకానలునుతళ్కుగుల్కుచిల్కు
ముత్తముల్నెత్తముల్గొప్పముదురువెదురు । జోళ్లుపాళ్లును మేముండువీళ్లురాజ॥ ౪౫.
చ॥ పసగలయెండలన్గదురుబండలఁగాకలనిండిపొంగుకా
ర్పసరపుఁబాలచే నిపురఁబారిననివ్వరివోగిరంబుతో

మసలు వెలుంగురాచలుప మంటలగాల్కఱకుట్లనంజుడు
త్మైసవిసరింతుమేసరెలమేమయి సామిరో వేఁటలాడుచున్॥ ౪౬.

క॥ ఒడయా నీ పేరిటియీ। బుడతని కెనగానఁ గానఁ బురుడింపఁగని
క్కడిబోయలలో మఱియొ। క్కుడు చాయలమలల మెలఁగుఁ గోయలలోనన్॥ ౪౭.

క॥ తిలకించితివే నృపమొ। క్కలమగు నీ చెంచు మేనఁ గలపలు గంటు
ల్బలు సింగపుఁబలుఁగంట్లా। పులిగాయము లెల్లఁ బెద్దపులిగాయమ్ముల్॥ ౪౮.

క॥ నోరెఱుఁగని మెకములకై। బారెడు కైదువయుఁ బట్టఁ బాడియె యనుచున్
దూఱున్ముపిడికేలున। దూఱుస్త్రైకమున్న పొదయ దూఁరుండగుచున్॥ ౪౯.

ఉ॥ ఉక్కలడుస్సి పందిఁగని కోయను కోయను దిట్టుఁగుందెటిన్
బొక్కి వెడల్చి నిల్చి నను బోయను బోయనురోఁతలాడుఁ బెన్
మక్కువ నేను నేఁగెఁబడ మాయను మాయను వెల్లరోయనీ
వెక్కసిచెంచు సింగముల వేఁటల వేఁటలలీలఁ గుఱించుచున్॥ ౫౦.

ఉ॥ ఎత్తిన నిబ్బరంపుఁ బరువించుక తగ్గక బత్మెకంబులన్
హత్తఁగఁ దాఁకు గాయములు నారసికట్టెపమన్నలజ్జగో
రొత్తులకేల పొత్తులని యొల్లఁగు మా మలలమ్మమీఁది మా
బత్తియె మాన్నెవీనికివిపాటివియే నృప యెన్ని చూడఁగన్॥ ౫౧.

క॥ అొమ్మునవిఱిగిన యేనుఁగుఁ। గొమ్ములు పడి సెలగుఁ బందికొమ్ములపాఁలు
ల్వమ్మై పెకలకయుండిన। యెమ్మెలకును వీఁడు లివియనీయఁడు సామీ॥ ౫౨.

శా॥ సామీ దేవరవంటి వీరపురుషుల్ సైతంబు నెల్లప్పుడున్
సాముల్సేయుట వైరిపోటుఁదలగించన్ వానిఁ దాఁకింపఁగా
గామాయీ బుడుతండు బోవుఁ బలుబోకల్పెక్కులో మ్మైమెకా
లేమే గొట్టఁగ నోరయై పొడవరాదే బుద్ధిగాఁ దెల్పవే॥ ౫౩.

సీ॥ తలవెంట్రుకలకన్నఁ దఱుచుగానితని చేఁగూలిన బెబ్బులుల్కవలయేంద్ర
చుక్కగుంపులకన్న నెక్కుడౌనితని చేఁ జచ్చిన సింగముల్సార్వభౌమ
ఇసుకకన్న గణింప హెచ్చయా వీని చేఁ దెగిన యేకలములు జగదధీశ
కసవుకన్నను నెన్న ఘనమెయా వీని చేఁ ద్రెగ్గిన యేనుఁగుల్మానవేంద్ర
యేను జేసిన సాపుసం బెన్నఁగాని। కలనదేవర గెలిచిన గెలుపులన్ని
గలవు నా చేతఁ దెగి నేలఁ గలసినట్టి। గండభేరుండముఖ్యఖగంబులయ్య॥ ౫౪.

తే॥ తఱిమి చేకత్తిఁ గుత్తుకల్దఱుగుటొండె। చేరి బాకునఁ బొట్టలు జీరుటొండె

కయోరాజ మేకములఁ గనినయపుడు। వింటనేసినవాఁడు మాయింటలేడు॥ ౫౫
కతలమానిసిలేఁడిం। టికిమాయల చెంచురాయనికినని వెనక
య్యకునాతని వెనకయ్యకుఁ। దుకతుకబుట్టించినవ్వుదురుమన చెంచుల్॥ ౫౬.
సీ॥ గండభేరుండంబుఁ గడఁకవై చిననాఁడు వెలసెనీ సెలను బల్వింటగంట
కదిసి బల్లెమున సింగమును గూలిచిననాఁడు మరెనీ పికిలిపించముల జంపు
కదిమి చేకత్తి చేఁ గరని గ్రుమ్మిననాడు గలిగెనీ సెమలీఁక నిడుదజల్లి
సెులవంకి కొద్ది బెబ్బులిని గెల్చిన నాఁడు గలిగెనీ ముంజేతి గవ్వదండ
సామిచిత్తంబునకు నా దుసాపుసంబు। మెచ్చు కేపటి వేఁటలో వచ్చెనేని
వేఁటపులకాలి ఘూలియాపేఁడటంచు। నన్నుఁ జేపట్టి విడువక మనుపుమయ్య॥ ౫౭.

* తెలుచగు మేకము లేవనిం గలవని రాజదుగఁ జెంచులు బదులిడుట. *

॥ అనిపలుకు చెంచు పలుకులకు నురాగముఁ బొందియాధరాధిపమణిగ
న్గొనితలుచగుచు మెకాళే। వనిఁ గలవననని యెుఁ జెంచువలిగట్టులుతర్॥ ౫౮.
॥ కలదొకమలపులికోదమల। నెలవైన్మెకముల మొకముల సెలకొనినిలువ
న్దలమిలఁ గలకుటకుటబో। యలకొండలమీఁదు దానికావలగలదా॥ ౫౯.
॥ అచటిపందులఁ జెప్పంగ నలవియగునె। చప్పరింపంగ సెలఫులదాటుసొంగ
సెలల బెడిదంపుఁ గోఱల సెలగఁ బుట్టి। మట్టు మీఱిన కాఱగ్గిఁ బుట్టునంచు॥ ౬౦
॥ దండచేలావు గలగట్టిపందు పెదురు। తండములకొమ్ముపంగల మెంపు బెట్టె
బెండువిఱిచినకై వడిఁ బెనచివిఱుచు। పోతరించినముప్పులపొప్పలనులోన॥ ౬౧.
॥ అటదిభదానవారిఁ బదనైన మహింగుమి గూడిబందులం
తట వెసబుడ్డగింప బెడిదంబగులోయలఁ బర్వి శేషవి
స్ఫుటఫణరత్ననూత్నతరశోభ వెలిన్వెలిఁగింపకున్నవో
క్కటనృపశక్యమే యిరులఁ దార్కొను కాఱడవిన్మెలంగఁగన్॥ ౬౨.
। తముదాను బెదరిబులుఁగులు। గుములై పైకెగసి యల్లుకొను కొమ్మతుదల్
గమకముగఁ దాఁకితోటతోట। గుమికిన క్రియఁ ద్రెళ్ళు నేలకును వ్రేగగుచున్॥ ౬౩.
॥ సలుగుల్మ్మట్టెలఁ దుంగవేళ్ళు పెకలించం జెందు గాతాల ది
క్కులు గంపింపఁగఁ బడ్డయేనుఁగుల సైఁగుప్పించి సింగంపుఁ బి
ల్కులు బేరుండపు గాంతచిట్టెలుక లాఁగన్దూఱి పెన్భీతిచే
నలసాలాశరభాలపాలగున్నపాలాయేమి చెప్పన్వనిన్॥ ౬౪.
ఎండకాఁకలఁ బొరలాడు నేకలముల। చమురు దే ఱెడుదొరువులజలముఁ గ్రోలి

పోతరించినకాశైనుబోతులచట। వచ్చిమదహస్తితోడఁగొమ్మిచ్చునధిప॥ ౬౫.
గీ॥ ఒకగొడుగునీడనీవుకీడుడుగనడుపు। గుడుసుకొండకులోనైనపుడమిఁగలుగు
పజలకెల్లనుపిరమైనపగిదిపాలసు। విందుఁగావించెదనుశేఁటవెడలుసామి॥ ౬౬.

* వేటకాయత్తపడి ప్రయాణమైపోవుట. *

క॥ అనిపలుకుచెంచుపలుకుల। కనురాగిలివేఁటజేపయనిపుర్రిఁజాటం
బనిచిబహూకృతివారల। ననిచికొలువుదీరివేగనమ్రపములీలన్॥
సీ॥ గొలలతీవియలమాడ్కినిదుడివ్రాసిన పైఠాణివలిపెంపుఁబాగఁజుట్టి
నిగుడుజీనిమొకాలనిండుబంగరువ్రాఁతపనినొప్పుకప్పుదుప్పటిధరించి
సుళువుచాయలపేరిశైలినీరుబుగ్గలయొడ్డెపట్టెపుఁగత్తినొనరఁబట్టి
పచ్చతాపితదట్టిపసమించుపచ్చడాచిలుకకొంబిడివంకినలవరించి
వివిధమృగయోచితవిశేషవేషమమర। వేత్రధరశంఖహేంకృతుల్వీన్నమట్ట
బట్లుకైవారములుసేయఁబ్రమదమునను। నగరువెడలిహజారంబుననువసింప॥ ౬౮.
సీ॥ ఉదిరిబంగరువ్రాఁతహదనిపూపనిచొక్కసగతులహిలుంబట్టుమొగలిపల్ల
మపరంజిసరిగయొత్తడరసంబునమించుమిసిమికల్లైపుఁగొంపుమేలువాగె
మగడాలమొగముట్టునిగనిగల్వాలయూర్చుహురుమంజిముత్తెంపుసరపెణీలు
బలితంపుఁబులుదిండిమలదాయడాచెక్కడపుగోవపనిచొక్కటంపులేవ
తళుకుఁబైఠాణిసింగిణుల్తరకసములు। రకపుఁజికిలిసిరాజినారంజిఁబన్ని
పతియెదుటనిల్పెసాహిణిపరగపాలి। నారసంబగునొకతురగోరసంబు॥ ౬౯.
చ॥ పతియలతేజినెక్కినరపాలురుగొల్వహయాధిరోహపాం
డితిసరిదాఁట్లుజోడనలునిబ్బరముల్రవగాలునేడెము
ల్జతనముమీఱఁజూపిరులుచల్వడినూకిమలంచివైచుచున్
జతురులుమెచ్చఁగాఁజనియెశైలనివాసులుతోవఁజూపఁగన్॥ ౭౦,
క॥ డేగలనువేఁటయుఱలన్। జాగిలములజాతిముంగిసలబండగులం
వేగఁగొనిమృగయతతిమహి। భాగముగ్రక్కదలఁగదలెఁబతియిరుచక్కన్॥ ౭౧.
చ॥ సలుగులదాటి, బెబ్బులులసంబెట, యిఱ్ఱులమారచిక్కమే
దులముకుగొయ్య, సింగములదొంగ, సివంగులకత్తికోఁత, యె
ల్గులతలబోడ, మన్నుబిడికూకలగొంగ, యనంగమించుచు
క్కలగమిఁబట్టుపట్టెడలుఁగట్టిరి, పట్టిరి, రాజుచెంగటన్॥ ౭౨.
వ॥ అందొకఁడిట్లనియె॥ ౭౩.

ఉ॥ బెల్లపుఁ బాగునందడిపి పెట్టితి, వాళ్లొకకొన్ని నాళ్ళు, కొ
న్నాళ్లు మేకంబుమైఁ బొరకనంజూడ మేపితి, కొన్ని పాళెము
న్నెల్లను వేఁట వేఁపుఁ గమిఁబడి సల్గులఁ జంప నేర్పితిన్
గల్లరియయ్యె నిప్పుడిది కానలఁ బందుల వేరువిత్తనన్॥ ౨౪.

చ॥ బలబల వేఁగునంతగ విపజ్జలనిచ్చలుఁ జేరఁ బొప్పుచున్
గలబడు బెబ్బులిన్గిరుసుకైదువు దొమ్మలు నాటఁ గ్రుమ్మ సం
ధిలును లివెచ్చ పెన్నురువు నెత్తురుఁ దాఁగ్రువుచు వేఁటఁ దీర్పఁ గాఁ
బులితలగుండు గండఁడనఁ బొల్చినగండడి ది భూవరోత్తమా॥ ౨౫

క॥ అని వాఁడుచునవి సేయఁగ | గనుఁగొనలన్ నగవుదేరఁ గాఁ బతితముఁ జూ
చు నెడ నద్దమతమ డేగల | యనవద్యగుణంబుఁ దెల్పి యటఁ దన్మృగయుల్॥ ౨౬.

సీ॥ ఈమించు కైదువ ల్లెన్ని గల్గిన నైన దిత్తి తీసిన మాడ్కిఁ ద్రెంచిపట్టు
యీతళుకు వేగాళ మెన్న శక్య మెపుల్కుఁ గుల్కఁ గొడిసెట వేసినట్లాడిసిపట్టు
యీచంచలపు డేగ యిటువంటికల్లేటి వేటున పాటున విడకఁ బట్టు
యీభైరి కంకణం బెగయుఁ బో పాడవున కెక్కించిడించి తానుకఁ బట్టు
యీయనుజు బోరణము దాన దేమి జెప్ప | నహహ పేదరాలినిదయ్యమడఁచినట్లు
వసఁ బిట్టలఁ బట్టునో వసుమతీంద్ర | తడయకొకయింతయడవిజొప్పిడినఁ జాలు॥ ౨౭

గీ॥ వెనక ముందఱ నిరుచక్కి వేఁటలోన | నెంద నెందఱుఁ ద్రోలిన నెచట నేని
తప్పనెగసినఁ దారిన దద్దరిలక | పిట్ట నేయుదుమ దె డేగఁ బట్టియైన॥ ౨౮

రుగ్మవతీవృత్తము॥ మాటల నేటికి మమ్ముల నేఁడీ | వేఁటఁ గనుంగొన వేయను వారల్
కోటుల సంఖ్యలు గూడు శిరానా | ఖేటక ఖేలాకీలితబుద్ధిన్॥ ౨౯.

క॥ రంపిలుశ్వాగణికశ్వ | నంపాతికజాలికాదినానామృగయా
లంపటసుభటాలాపప | రంపర చెవికింపునింప రాజటఁ జనుచున్॥ ౩౦.

* అటవీవర్ణనము. *

సీ॥ కెరలి సెమ్ములు సేయు కేకారవంబులు లావుకలెత్తు నీలలరొదాల
మూలసందుల నుండి మూల్గుడాబలక్రందు గుంపు కేరజఃపుంగయ్యంపు రొదలు
పెల్లుగాఁ బొలుచు పూరేళ్ళ కుత్తుల సద్దు దొడ్డయౌ బెలగువ్వ లొడ్డురవళి
కారోకిడిగుములకోకారంపు సందడి గుదుగులా విలముల చెడుగ సరము
వనమహిషమత్తకంఠీరవద్విపేంద్ర | గండభేరుండశార్దూలగవయచమర
శరభసారంగవృకముఖసకలజంతు | వివిధనిధ్వానములు మించి వినఁబడంగ॥ ౩౧.

సీ॥ శావస్తికాహారశార్దూలభృతపూతిగంధినవ్యాంకవాంగకబిలంబు
బహుళసంవవిరావభావితజ్ఞాపితహస్తికపంచాననాలయంబు
నిఖిలభీకరముఖాముఖినఖానఖిదీర్ఘకలహాయమానమృగవ్రజంబు
కటిదంష్ట్రికోద్దీర్ణకుటిలసాలోద్ధూతధూమాయితజ్వాలధూమాలంబు
గండకలులాయగండభేరుండగవయ। చమరగాఢగవానశశకప్రగాల
జీవనంబగునొక్కమహావనంబు। నద్భుతంబందికాంచెనయ్యశ్వపసుతుండు॥ ౮౨.

గీ॥ అటులఁగన్గొని మెచ్చియయ్యడవిఁజొచ్చి। లబ్ధకార్యమృగయాతిలోలబుద్ధి
గడలుకొనఁజాలనుత్సాహకలితుఁడగుచుఁ। బాంగి మెకములఁజంపనొప్పుగఁదలంచి॥

వ॥ అత్తఱి మిటమిటయని కటికియెండలంబుట్టిన బెట్టిదంపు వట్టఁదొట్టిన ని
ట్టట్టగు పిట్టలంబట్టి కఱకుటెఱుకులు నీరునించిన చెలమపట్లు పేర నెట్టుకొను నిదా
ఘసమయసంజనిత సంతాపసంభూత ఘర్మజల బిందుసందోహంబులు మైనిపురునట్లం
జుట్టునిగుడించు నాస్త్రపూత్కార పరంపరలవడువునంగడలుకొని బడలుపడనుడి క
రువలిరవలిరవులుకొనిభగ్గునసెగయు నిజావయవతాపానలంబుడంబున విడంబించు ధ
గద్ధగిత మార్తాంశోపకలిత కీలికీలామాలికల చాయలపగిది మెండుకొని లేటిపిండున
కు జలభ్రాంతిసంతరించు నెండమావులచుఱుకున బెండుపడికాంగు జనయిత్రియగు
ధరిత్రీదేహంబు దాహంబుఁదీర్పనిక్క మిన్నేటితేటనీటన సమకునుమపుటంజలి పట
లముల దోయిలించిచల్లులీల గంధిలమకరంద శీతలాసారంబులుగురియుభూరుహంబు
ల లీలనీడలం కీడించుదుప్పులుకుప్పించి తత్కోటరకుటీరంబులనున్నపన్నగంబుల గొ
మ్ములం గ్రుమ్మితిగిచి కఱుకుకఱుక్కునంజెఱుకుఁగొఱికినతెఱంగునఁగొఱికిపెసమెసవు
తఱింబక్కునవ్వంబంటికిడ్డపడఁ గటుక్కునంగొఱికి వెడలనుమియ నెఱయుతత్ఫణామ
ణిగణంబులొ్రవ్వాడి వప్పులగొప్పకుప్పలంబఱచునెడల మొత్తగాలువడి యట్టిట్టు గ
దలనేరక వెగడుపడిజడిసితిరిగెడు బంధురగంధసింధురంబులఁగని నింగిముట్టనుప్పొం
గి క్రుంగి యంగంబులునిగుడఁ జెంగునలంఘించితదీయకుంభస్థలవిదళన లగ్నఖరనఖగం
బులగుచు వెంగలిచూపులంగడలు బరికించుసింగంపుఁ గొదమలఁగొఱలివ్వలవ్వల వె
డలం గబళించు శరభంబులనీక్షించి ఱెక్కలుముడిచి ఖుస్సునందూఱితటాలునం ద
న్నికొనియొగయుం గండభేరుండంబుల యొఱకలంబొడమిన గెడుసుపెనుగాలి సుడివ
డయొఱయుం తరుశాఖలంబుట్టుదట్టంపు గార్చిచ్చుఁజల్లార్చుచు సకలమృగపతగ నివ
హనాశసంసూచకంబగు రక్తవర్షంబు ననుకరించు తత్పదనఖవిలంబిత కళేబరవినిర్గత
రుధిరధారాళధారాపూరంబులు కుత్తుకబంటిగాఁగ్రోలి యున్నన్ననఱగన్న వెట్టి వె
న్నుఁదన్నిన నెఱుంగకవిదుళుచుబెబ్బులులున్న నెలవులున్నుమఱియునుత్తాలంబులగు

తాలంబులం గిరాతజాలంబులు, గీసి, మోసులం గట్టిన తెట్టెకెగసుటికి యందులను ప్పతిల్లుకల్లుతదంతికసీమల మసురుచీమల నంజిన జీ పొట్టలుబ్బగొబ్బునదావితబ్బిబ్బచూపుల నల్లడలుబఱ్ఱుచు లాహిరిగొన్నకతంబున వెడవెడగునియుచు బయలగంతుగొనినం జిక్కునంబడితొడిబడలేచి నీల్గుచుమూల్గుచుం డుప టునడలందమసాలవులువఱచి పేఱ్వొక్కతెఱవునంబఱచి యావలమఱియొకగవికిచేరం యచటియలవులు తమనెలవులకువచ్చిన మచ్చరంబున విచ్చలవిడిఁగదిసి పయింబడి బెదిగను లగు నిడుదమొనగోళ్ళగ్రుచ్చినఁ దామ్మును నెదిరి పైకొనికొట్టుతఱిఁదుట్టెలుగట్టినరోమములందవిలితివియఁదరంబుగాక బలిమింబెకలించుకొన పెళ్లునవిఱుగు నన్యోన్యనఖరంబులందొఱఁగుశోణితంబునందోఁగి యమఱుకిరణంబులచేతంబొదుపంబడి వాపోవుతిమిరంపుగుంపులచందంబునంబడి యొరలుభల్లుకంబుల యాక్రోశంబులం బెదరి గుములుబాసి యిఱకటంపు కనుమతెరువులంబఱి మఱటిబలుపలుఁగుటా త్రొక్కటంబులంగిట్టలుపగిలినాగిలి దగఁదొట్టిచొఁగలుగాఱి నాలుకలుచాపుకొని చాఁకట్టుగాఁబడు సారంగంబులకు నిరవైనపట్లును; మఱియు ననమహిమవిషాణకోటీసముట్టంకితగండపాషాణసముదయపతనసముదిత పెళపెళధ్వానారావతూర్ణాకర్ణనంబున మిట్టిపడి ప్రతిబింబితారుణతరణికిరణంబుల నిగ్గులుదేరుసీయబుగ్గఁ జెన్నారి వినోదపరాయణంబులై నడయాడుకాటుకకొండలకరణి చుఱచుఱవిఱుకుచుఱుకుంజూపుల నెత్తురులువడియు నయనంబులనెల్ల దిక్కులంబరికింపుచు నుప్పతిలికొఱలంజిప్పిలి పెన్నురువురాలఁజప్పరింపుచుకొప్పరింపుచు నెఱమట్టినేలవ్రాలిననిజచ్ఛాయలంగని రొప్పితప్పనంగొట్టిగిట్టికొల్చికోరాడి క్రమ్మిపమ్మికొమ్ముకొన నెగడిమ్ముతఱిఁ బైఁగ్రమ్ముకొను నెఱదుమ్మునంబరగునిడుదరోమంబులుబహిర్నిర్గతంబులైన యాంతరకోపానలజ్వాలలమాడ్కి నిట్రపాటునందనగ మెఱయులుబ్ధకమానసాఖర్వగర్వకరిపాకంబులైన యేకలంబులుతుడుములుతుడుములైనిలుచుచోట్లును; మఱియుఁ గణుదురులపోల్కిఁ బెద్దపెఱయిఁ గలగతి కదుపులై రేఁగి వూఁగి పైబడుకొంచు మీఱిన రేచులంజూచి మిన్నులుగ వన్నెలుగట్టుచుఱుకుకొవ్వాడిమొన లకోరికోలలచందంబున నందంబగుసెలలబృందంబుఖులుఖులుమనంగఁ బొంగి బెడారునదూఱికొన్నింటియవయవంబులు తూటులబానలరీతి జల్లెడలభాతి జోరునసెత్తురుగురియుఁ బెడఁదగండ్లఁబోడిమిసెడఁదాఁకి పెన్నునఁజెన్నారు ముండ్లుబ్రొమ్ముననాఁటి వీఁపువెడలనెగరిపైఁబడి కొఱతంబడినలాగున గొఱలుకొన్నింటిగవులకీడ్చుకనరుగునేదులు మెలంగునెలవులును; మఱియుఁ గణది మనుబిడిజల్లి మెకంబులుమొదలుగాఁగలుగు మెకాలుసంచరించుటెంకులును; మఱియుఁ గైదు, కక్కెర, కారుకోడి, లావుక, పెలిచ, సెలసెమలి, డాలు, గొంగడిగాఁడు

మొదలుగాఁగలుగుపక్షులు పొదలుకొనియుండు పిట్టపల్లును సమ్మదంబున విలో
కించుచు నాడాడ బోనులొడ్డించియు బోగువారనియమించియు నోదములఁద్రవ్వఁ
గట్టడఁజేసియు వసులునాటనేర్పరచియు వలలువేయనానతిచ్చియు మఱియునురులు
జిపురుఁగుండెలు మారమ్ములు మొదలగు మృగయాసాధనంబులు సమకొల్పముదలయి
చ్చియు లటహాపటహాఢక్కాహుడుక్కాదివాద్యంబులు జఱపించియు నస్త్రయం
త్రంబులు ముట్టింపించియుఁ గోలాహలంబుగా జోపువెట్టించిన. ౧౪

సీ॥ హరులగుండియలు బిట్టవియ బెట్టుగఁ దాఁకి పఱచియోదంబులఁబడుతురులు
పొదలనీఁగెడుక్రోలుపులులఁ జివ్వన దాఁటి వచ్చులఁజిక్కుకురంగవిసరములును
దొట్టివదగతోడి తోఁడేండ్లఁగడచి హా గురులపాలగుకొండగొఱియగుంపు
గొమ్ముపంగలసివఁగులనూఁకివలదూరి తవిలియుండెడుదుప్పితండములును
నిండిపైఁబారుగండభేరుండములును। దేరిచూడకనలు చెసఁగ దిరిగితిరిగి
నురిగిమారమ్ములనుగూలుశరభవితతి। గలిగియకొక్కెనమ్మృగభయంకరత దాల్చె॥ ౧౫

వ॥ అప్పుడు. ౧౬

* మృగయావిహార వర్ణనము. *

సీ॥ మనుబోతునడిపించుకొనియేగనిదజాడ చేరువబెబ్బులిచేరవలయు
గవికినేనుఁగుఁదీసెన వెర్రాలెము త్తియంబులు చెంతసింగబు మెల్లఁగ
నెల్లఁగెనిసెలగొమ్మబలుచాంగయి దియంటి కెలననేకలములు నిలు
నిరవొందెనిచ్చోటని వెపాలమడువులు దండగా జెనుపెంటులుం
ననుచునడుగెత్తిమూఁగువారరసిపోఁగు। వారువారును దెఱలెత్తువారు జోపు
వారువడి గోదములుద్రవ్వువారునగుచు। నాటవికసంఘమప్పుడయ్యడవిబలసె॥

సీ॥ ఎదడిందిమద ముండిగదనండిరొదఁజెంది పొదసందిపెదపంది మెదపునొక్కఁ
డలమబ్బువెలిఁద్రొబ్బుపాలగబ్బగలయుబ్బు తలబెబ్బులుల గెబ్బుఁదగలకొకఁడు
జెనుపక్కలనుడొంకలనుబంకమనుశంక జనుచింకమనువింకఁజదుపునొకఁడు
బలుజాగగలుగంగములుబొంగ బెలుచంగ నలసింగములుగ్రుంగమలచునొకఁడు
హత్తిమత్తిచందంబున హత్తినడువఁ। గత్తిఁగుత్తుకనుబిఱానగత్తిరించి
సత్తిమత్తిల్లిబలిసేసెసత్తినొక్కఁ। డవనిపతియిచ్చమేలుమేలనుచుమెచ్చ॥ ౧౭

క॥ భిల్లుఁడొకఁడుపొడిచినతన। బల్లెమువెంబడినెయుఱికి బైఁబడుబుల్లిఁదా
చుల్లరపుగోరబెడిదపుఁ। జిల్లాణముకొద్దిగ్రుచ్చిచీరెన్నేరెన్॥ ౧౮

క॥ పొదనుండిరొప్పుబెబ్బులి। కోదమంజేయిచ్చిపిలిచికొఱవంజియొకం

పదగకగను జెదరి కనుడి। బెదరక పదరక యకుఱుచ పిడెమున గెడపెన్॥ ౮౦

సీ॥ పసివట్టి బోయచే నొప్పువడఁ గాంచియు విరించుయు దిరించిపోనీక యురిదిగదియుఁ
గదిసి తోముని గాలు గటిచి వెంబడి దీయు తిగిచి తోడనె లేవఁ దెరువుఁ గట్టఁ
గట్టి పైఁబడి కొట్టఁగని కొప్పకడు దాఁటు దాఁటి సాగఁగనీక తటిమి తోడుకు
దొడికి క్రమ్మర గాలువిడిచి పక్కఁజూడుంగు జూడఁగి యాయముఁ బట్టి క్రుక్కఁ జేయఁ
జేసి యిటు లేకలమ్ముల బైసిఁ గొనియె। జనవిభుఁడు సూడ నొక కొన్నె జాగిలములు
సారె సారెకు బిట్టుదుఁ బేరు వారి। చేరి వినుతింపఁదముఁ బెంచి చుచుదొరలు॥ ౮౧

సీ॥ పని జీమ చిటుకన్న పడి లేచి చెవులు టెక్కించి తానటై యాలించి పినుచు
బైనిడవాటన పఱచిని పప్పుఁ రాలఁ జూఱుకు కొమ్మున చూరచుఁ డుక్కఁగను
గొనగొమ్మగదలిన గొనబు కో అరుచప్పరించి కొప్పఁదనగిప్పించుకొనుచు
గాలి సోఁకిన సైనగనలి మై కొప్పరించి తటూనయటబయల్ సెలసి కొనుచు
బలులకండూతి కై రాసుఁబడిన తరువు। తునిసి పెళ్ళనవిఱుగ గట్టున నుమల
బక్కనను రెండు తునియలై పడఁగఁ గొట్టె। భీకరంబగు నొక దొడ్డ సూకరంబు॥ ౮౨

అప్పుడు. ౮౩

క॥ నరపతి గనియ సుదండఁగ। ధరఁ బ్రేవుఁగుప్పవడఁగఁ దనుఁ గొట్టిన చి
ల్లరము సుతికఁగ బచుకతా। సరి చావుగఁ జచ్చె నొక్క జాగిలము చటన్॥ ౮౪

చ॥ కొనలు మొదల్పడం గొరడు కోలవిధంబున మాయఁ జెక్కు చ
క్కనిక ఖుమట్ట పుంజ ఘుతకట్టి ఘనోరికొసంగి కొట్టనె
త్తినముని కాళ్ళగోళ్ళ వడిఁ ద్రెంచి తటాలున గుక్క పట్టె దం
గొని పులిఁ గట్టిపట్టె నృపకుంజరు చెంగట నొక్కఁ డుద్ధతిన్॥ ౮౫

ఉ॥ క్రన్నన బొంచి పొంచి బొలకన్ మెక ముందుటఁ గాంచి యిందుఁ బా
మున్న దికట్టెఁ గొమ్మనుచు నొక్కరుఁ డొయ్యన దోడి వారికిన్
సన్న యొనర్చి యించుకటు జాగిలటాలున జిల్లగోల చే
నున్నతిఁ బూని యేసెఁ దలయూడి పడన్ దెగ బాఱుకుందేటిన్॥ ౮౬

సీ॥ ఆయెడ హత్తి యొక్క మదహత్తిఁ గిరంబున గొట్టి లేదుబం
తీయని దాఁటి మూఁటికడు దిట్టతనంబున జొచ్చి కచ్చి మేల్
రాయున దాని బారి నిగళంబునఁ జెట్టున కంటఁ గట్టి లేఁ
బ్రాయపుఁ జెంచొకండు తనుఁ బల్మి ఱుసాయబు జూడ వేసుగన్

॥ అదె సెలుగను చుండోడనె। యది గాదది యేదటంచు నందఱు భ్రమయన్
బొదినున్న తూపులన్నియుఁ। బదిలుండై యేసె నొకఁడు బలితోసు మెచ్చన్॥

ఉ॥ ఆటవికుం డొకానొకండు హుంక్రియఁ దూఁటిన యేకలంబుపై
సూటిచివుక్కున న్నగరిసుక్కుగఁ బెందొడలంబిగించి పై
పాటుగ వచ్చి గొప్పితిన పైఁబడు బెబ్బులిగుండ ప్రీలఁగం
దీటెను గ్రుచ్చియెత్తెఁ గడు హెచ్చరికం బెడమర్లి గ్రక్కునన్॥

క॥ వాలమ్మున కింబెదరక । వాలమ్మల్లార్చికొను చుఱడివచ్చు మదా
వాలమ్ముగుపులిఁ దునక । వాలమ్మునఁ ద్రుంచె నప్పుఁడు వారణలీలన్॥

చ॥ ఎదురుగఁ బాఱుడెంచు నొకయేకలముం గని తేజినూకి దో
ర్మదము దలిర్పఁగా సిరికరమ్ముల నేజను గ్రుమ్మినాఁటి పే
రెదనడఁ జేఁపనీటి కెదురెక్కునఁ బిలబిరీన మూఁలరాఁ
జదుముకని ల్వెఁబావడల నంప్రపున ఖుషితజమ్ము గ్రమ్మఁగన్॥

చ॥ కడువడి ముష్టికింత పలి గాఁబొదనుండి బిరాన కైదువే
చెడలగిరుక్కునన్మరిలి ద్రవ్వే సిదొక్కఁడొక జాలిడేగ నె
క్కుడు వెసఁ బైనయుంచుఁ గానకోయని యార్చినప్ప పాలుచెంత నెం
బడి, భళిరే, పురే, యరరె, బాపురె, యంచు వచింప వేఁటరుల్॥

ఉ॥ దూరము గాఁగ నేగుకయి డుంగనియత్తెము మీఁదనుండియున్
దాఁటిన వారితెక్కు గడుతెక్కు మనంబయి కొన్ని మూర్లు పెం
పారు వడిన్ వడిన్ దిగిచియుంతట పాటుకుఁ బోయి పట్టెన
య్యారె బలీ రెయంచు మనుజాధిపు చెంగట మెచ్చ వేఁటరుల్॥

చ॥ కయిదు బిత్తీన లేవఁగను గల్గిరొకం డొకఁ డేగ ముష్టికిం
గయికొని యంటనేసియది గాఢపుయంబునఁ దాఁకి దానితోఁ
బయినఁ బెనంగి వేసికొను పాటిని లంబడఁ గుండఁ బట్టెన
క్కయిదును డేగ, చేతివడి, కాలిజవంబు, విభుండు మెచ్చఁగన్॥

ఉ॥ కొంచక కైదుమీఁద నృపకుంజరుఁ డేసిన తూఁటబాణమం
టించిన మాడ్కిఁ జంచలపు డేగ వడిం జనిగిట్టి పట్టి మె
చ్చించిన కాలిమూలుగ యుఁ చెక్కుము చక్కురనద్ది యిచ్చె వే
దించె నొకండు గాలువులుడీదు చులావులు గూడ దువ్వుచున్॥

ఉ॥ వేఁటకొలందికన్న సరివేట్టపుతోనదు పట్టెనొక్కక
ల్లేటిని యొక్కనేల నెమలిం దెగదీయుచుఁ దక్కుతక్కుగాఁ
బాటున నంటిని ల్వెనొక పాలపయిం జిలుకట్టె జాపెన
చ్చోట నెగంటిగం బరఁటి సూటిగ వేటును బాటుసేరికిన్॥

ఉ॥ గళభాగమ్ములఁ బోఁతెముల్లొబ్బదలఁ జిక్క్రమ్ముల్వలగ్నస్థలం
బులనెంతేవడితోఁ గళ్లనంటి మెఱయన్ మోపుల్మరుత్స్ఫూర్తిచే
నలువందంగ నుపిట్టతెట్టెరోద సన్నన్ సద్దుగావిప్పుంచున్
సెలకట్టెంగొని తేఁకు మైలమ్మృగయుల్ చెట్లొక్కటన్ గొట్టఁగన్ ॥ ౧౦౪

{ చంద్రాంగదుఁడొక గొరవంకం దఱుముకొ
నిపోవుచు నొక దిన్నారింజూచి చొకుట. }

॥ వడిసరివంక నొక్క గొరవంక బురీలున లేవఁ దానిపైఁ
దొడిఁబడ డేగ నేసి యదిదూరముగాఁ దఱుమన్ బిటీనఁద
త్తడి వెసఁబన్ని సోఁకి వసుధాపతితోఁడ నెవెంబడించి తా
నుడుపదవీధి రింటిఁగన నోడి వశీన్ వడదాఁకి నిల్చినన్ ॥ ౧౦౫

। అసమానచంపకప్రసవసౌరభ్యంబు పాటలీనవపుష్పపరిమళంబు
పంకేరుహాలతాంతబహుళసౌగంధ్యంబు సంకుమదానూనసౌరభంబు
పితతశీతలదళద్విచికిలామోదంబు కర్పూరవాసనాగౌరవంబు
కుముదసూనంబులఁ గొమరొందు నెత్తావి చందనంబులఁ గల్గుచల్లవలపు
జిలుకుకుంకుమస్వేదముల్ జిలికితత్త। దతిశయములగు వాలించు నలరుఁబోఁడ్లు
వేసవ నెయ్యునిక్రొందెల్పుచుఁ జెలుత గాలి। యలంతిఁ బెడవాపియ చటంబ్రియంబొనర్చె

॥ కాంచికాఘంటికాకలకలధ్వని పరస్పరకృతాహ్వానసంభాషణములు
మణిమయమంజీరఝణఝణత్కారంబు లన్యోన్యఘనపరిహాసకలన
కరపంకరుహరత్నకటకనిక్వాణంబు లితరేతరక్రోధహృత్ప్రియో
ధావనరారటత్పాదుకారుతిమధుకేళికాగీతసంగీతరవము
కలసి మంథానభూధరాకలితమథన। సమయసంభవదమృతసంజనితఘుమఘు
మాహమికఁ గమ్మ నొక్కకోలాహలమ్ము। చెవులకును సంగతంబులు దత్ప్రవనవళత॥

॥ ఆకోలాహలము విదని। యాకర్ణింపుచు విభుండు హాయము డిగి హుసా
రైకి జాచేసి మహా। నోకహాతలమున నిలిచి కనుంగొనుచుండన్

॥ ఓషధీశ్వరుఁ డంపనాగిలతాదికములఁ గాపాడవచ్చిన కళలనంగ
బలువెట్టఁ దరులక్రిందుల నీడలను పేర మెలఁగుమబ్బులఁ దోఁచు మెఱపులనఁగ
మదశాస్త్రికాలకై పాదలుపూఁబోడల వెల్వడు తదస్త్రాధిదేవతలనంగఁ

దనకుదుర్గంబాటవనివసంతుఁడుప్రేమ నిల్పినయాజయేందిరలనంగ
నందనోద్యానకలితసంతానసూన। ములుగదంబింపనఁటేవింతలగువిరుఁ
గోయవచ్చినయచ్చరకొమికేలనఁగ।సొలపునటనలవిహరించుచెలులనడుమ||౧౬

సీ|| నెటికప్పుకొప్పుపై నెఱయుబుప్పొడినొక్క పడఁతుకచలువపానడనుదుడువ
నెడనెడఁగనుపట్టుపాడయొండకొకయింతి యరవిరినెత్తమ్మియరిగెఁబట్టఁ
జెక్కులఁదిగజాఱుచెమటయూరఁగనొక్క విరిబోఁడికపురంపునురఁటివిసరు
నలరుబంతులయాటనగుపేరలఁతదీఱ నొకచెక్కులాడికేలూఁతయొసఁగఁ
జానయొక్కతచేరిహొరిచ్చకఁదెలుప। భామయొక్కతెయటుబరాబరులుసేయ
తెఱవయొకతెముందఱతెఱవుసూప। సకియయొక్కతెయొయ్యనసరసమాడ॥

సీ|| హరినీలములచాలనదలింపఁదగులీల నునుగప్పుకొప్పుమూపునఁజెలంగ
నరవిందములయందమడఁగింపఁదగుచంద మునమోముజాబిల్లిముద్దుగులుకఁ
నలకోకములజోకనలికింపఁదగురేక గబ్బిసిబ్బెపుటుబ్బుగుబ్బలలర
బలుబేడసలతోడఁగలహింపదగుజాడ కలికితేటవెడందకన్నులమర
హొలఁగ్రొవ్విరిబంతిఁగెంగేలనూని। చికిలిరవముత్తియంపుపాదుకలుదొక్క
చలువనటువంకవెదచల్లుచల్లతావిఁ।బూనినడయాడురతనంపుబొమ్మయనఁగ||౧౭

సీ|| నిలమించుతేటవెన్నెలమించునెలయించు కలికిలేనవ్వువెన్నెలలుగాయ
విడికెంపుతునకబల్విడికెంపుదొలనింపు నీనుచుమోవియారెండగాయ
పగడాలునసిరాజిపగడాలునగఁజాలు చరణముల్సంజకెంజాయనీన
మరునారిసొగసువేమరునారియొయ్యారి కళగుల్కుకురులుచీఁకటులునింప
నంబుజభవుండుచిత్రసర్గంబుజూపె। ననఁగనద్భుతలావణ్యజననసీమ
ధిక్కృతానన్యభవభామయొక్కతెమ।గన్నుఁగొనఁగనయ్యెనొకవింతకాంతిమెఱ

క|| జనవిభునికపుడుపులకలు। తనువెల్లనునిండిమిగులదట్టంబయ్యెన్
నునుజెమటవానవడనున। మొనసినమోహంపుగుంపుమొలకలనంగన్ || ౧౮

మ||వినుతాంగీముఖచంద్రదర్శనసముద్వేలానురాగాబ్ధిఁగ్ర
మ్మినఫేనంబతినిర్మలంబయిన సన్మేనందగందోఁచెనాఁ
దనరెంబాండిమమందుఁదేలఁబడు మత్తాశుక్తియుగ్మంబువే
ర్గనుకన్ దెప్పలనొప్పుబాష్పములు ముక్తాభాళితాచాలికన్ || ౧౯

గీ|| అంతనంతంతకాదరమగ్గలింప। మదనసామ్రాజ్యదేవతయాడ్కినున్న
వనజలోచనసౌందర్యమునఁబొక్కి।విభుఁడుతన్మదినిట్టులుదలఁచెను|| ౨౦

ద్వితీయాశ్వాసము.

ఉ॥ ఆతరుణీలలామనడు మెంతయు ముష్టినమర్పవచ్చు నీ
నాతివిశాలలోలఘనమానంబులు చేరలఁ గొల్వవచ్చు నీ
శాతకటాక్షనిబ్బరపుఁజన్గవఁ గౌఁగిటఁ గ్రుచ్చవచ్చు నా
చేతికిలోనతత్తనువు చెప్పెడిదన్ని యు హెచ్చులెన్నఁగన్॥

చ॥ కొడిదెదు మోము కన్నులఁట గొల్చిన చేరలకించుకంతయె
క్కుడుకడు చిన్న మోవియఁటఁ గూడు సుధారసమెన్న లెక్కవే
బడుగువలగ్న మందుఁదలఁపన్గుచభారము కొండలంతయు
ప్పడఁచుకయుంచుఁదమ్మిపువుబాపనిసృష్టివిచిత్రమెంతయున్॥

క॥ నిశితమతిం దెలిసినిరం। కుశగతిఁ లేదనఁగలదనఁగుఁడని యతిదు
ర్దశనడరు మధ్యభాగము। శశశృంగప్రాయమగుచుఁ జంద్రాననకున్॥

చ॥ గురుకుచగుబ్బచన్నుఁగవగోరుపులాడు నుబుట్టచెండ్లబాం
గరములనొక్కలోఁగఁగొనుఁ గైరవపుంబలుసంగడంబులం
దరలక నెత్తబట్టుజిగితాళపుజిప్పలనొత్తియాడుఁ దా
మరవిరిమొగ్గగుత్తిఁబలుమాఱునుఁ తేకుమదంచు నెంతయున్॥ ౧౨౩

సీ॥ మిన్నంతసంపదఁ జెన్నారియుండియు ముష్టికిలోనయ్యె ముదితనడుము
తగునహీనసమృద్ధిఁదనరారియుండియుఁ గడుసన్నగిలియుండెఁ గలికివేణి
శ్రీవిలాసంబునఁ జెలువందియుండియు నవతదోఁపఁగ నిల్చెనాతిచెవులు
కొండంతకల్మిచేఁ గొమరారియుండియు నుపనాసమున నుండెను విదకుచము
లమితసౌవర్ణవిస్ఫూర్తినలరియును సు। ధాకరానన నెమ్మేను తగ్గువడియె
ఘనతరక్షామదశఁ జెందుకాంతజఘన। మహహ శ్రీకూడుపడుట చోద్యంబె తలఁప

క॥ నవలాకుచరేఖలకున్ । నవలాకుచరేఖలీడు నకురాకన్నే
యవనీజనములు మఱిగా। రవ మెడలఁగ వీఁపుతోలు వ్రాల్పకయున్నన్॥ ౧౨౪

గీ॥ చక్రసంపదకాసించుచన్నుఁగవకుఁ। బిఱుఁదునకునోడిలేమి పైఁ బెట్టుకొనియె
నెలఁతకౌనది పేదయే నీవిగలది। దానిచెన్నారు సంపదఁదరమె పొగడ॥ ౧౨౫

క॥ గురురాయపట్టభద్ర। స్ఫురణందగు చెలినిటాలమునకంతేవా
సిరయనునంతేవాసిగ। నరనెలగనుపట్టుమింటనధికస్ఫూర్తిన్॥ ౧౨౬

ఉ॥ తాలఁదృణీకరించుఁ జెవిరాయుచనుంగవతమ్మితూఁడు హా
రాలఁగికాకికన్నగుబురంధ్రివఱగ్న విలాసమంచుచీ

రాలఁదుటారమాడుననురాజనిభాననమందయానవా
రాలలనామతల్లియధరంబధగంబనుపక్వబింబముల్॥ ౧౨౭

చ॥ చెలినడుమారుగేలఁజిగిసిబ్బెపుచన్గవనిమ్మపండ్లుచెం
తలమొలనూలిగంటలరొదాలముపేఁరిటి వేదమంత్రపుం
బలుకులఁగాన్కసేయ నెలబ్రాయముకుచ్చెలచేనొయారఘుం
గలిమిపొసంగనిచ్చినను గన్పడదించుకకల్మిదానికిన్॥ ౧౨౮

సీ॥ కప్పురాలబెడంగుఁగాంతనవ్వులెకావుపాలఁతిముంగురులునగెలువఁజాలు
సైంహికేయస్ఫూర్తిసతిమధ్యమమెకాదు చెలువయారును నిరసింపఁజాలు
గడుసంకుమదముపొంకముచానగళమెకాద బలమైతావియునణఁపఁజాలు
నునుకెంపుబంతులవనిత చన్నులెకావు కలికినెమ్మోవియుఁగదుమఁజాలుఁ
బొదలునెత్తమ్ములనుభామపదమకాదు। మగువతలమిన్నపిఱుఁదునుదెగడఁజాల
కలితకలభమ్ములనుకొమ్మగతులెకావు। తరళలోచననఖములుదఱుమఁజాలు॥ ౧౨౯

గీ॥ మాటలొరొర చిలుకలమాటపట్టు। శేటకళలకునెమ్మొగమాటపట్టు
పాటకళలాకకిచ్చుమైమాటపట్టు। పాటివత్తురెచెలికొకపాటిసతులు॥ ౧౩౦

మ॥ బిగిరైయె వట్రువయై బెడంగుగవయై బింకంబునై పొంకమై
జిగిరైయె లావయి నున్ననై పొడవునై సిబ్బెంపుడాల్దివియై
సొగసై మిక్కుటమై గణింపఁదరమై చొక్కాటమైబాపురే
చిగురుంబోడిమెఱుంగు చన్నుఁగవరాజిల్లెన్వయస్సంపదన్॥ ౧౩౧

గీ॥ కందువెతిఁగినచందురుకందువెతిఁగి। గేలిసేయుచుఁగళలతోఁగేలిసేయుఁ
జాననగుముద్దుమొగముమించాననగును। నీరజప్రగునేనియానీరజంబు॥ ౧౩౨

సరసీజాయతలోచన।సిరిమించినయంగబలముచేదరముల్ గే
సరమున్సరముల్ గానొదరముల్దరముల్ఘనాంబుధరముల్ దరముల్॥ ౧౩౩

క॥ పడి ిగూర్చున్ జొ। ప్పడనిప్పడఁతికచమబ్దపత్త్రికినంచన్
నడకన్నడసేయుబళి। మెడగోమెడసేయుసంకుమిన్నన్ గన్నన్॥ ౧౩౪

ఉ॥ కాటుమెఱుంగుగుంపుల చొకారముమేనిమెఱుంగు; మోమురా
కాయచిరాంగుఁడైనయుడుకాంతునియంగు; భుజంగరాజిషె
క్కారుతెఱంగు; గుబ్బలగయాలి బెడంగుధరాధరంబుని
క్కారుపఁబాంగు; దీనిసరియంగనలంగనమెన్నిభంగులన్॥

గీ॥ అనుచు నిమ్మది సౌందర్యమభినుతించి। చొక్కిచొక్కి విరాలిచేఁ జిక్కిచిక్కి
నిక్కినిక్కి నిరీక్షించు మనీటు గాని। నందముల కెల్లరొల్లయానంద గాని॥ ౧౩౬

సీ॥ నిగ్గుఁ దేరెడు కప్పునెఱి వెండ్రుకలవాని, నునువంక నిక్కు కన్బొమలవానిఁ
దెలిదామరల నేలు దేటకన్నులవాని, జిగిదొల్కు నగవు నెమ్మొగమువానిఁ
దీరుతరాజాను వృథ బాహువులవాని, వెడఁదమందంపుఁ బేరెడఁదవానిఁ
బిడికిటికడఁగు నెన్నడుము గల్గినవాని, బెడఁగుమీఱినగొప్ప పిఱుఁదువాని
నునుపుదలకొన్న బటువు పెందొడలవాని। నందమందిన పిక్కలనమరువానిఁ
దళుకుఁగనఁబట్టు పాదపద్మములవాని। నించు వేడుక తనువిలోకించువాని॥ ౧౩౭

మ॥ లలనామన్మథుఁ జూచె నాతరుణి, యాలావణ్యపుంగుప్ప, తా
నలసాలోలములై యచేష్టితములై యాకుంచితాగ్రంబులై
లలితాకూతరహస్యగర్భితములై లజ్జాసమగ్రంబులై
కలితాశ్చర్యములై భయాన్వితములై కన్పట్టు లేఁజూపులన్॥ ౧౩౮

ఉ॥ చూచుతఱిన్మనోభవుఁడు చొచ్చి పరస్పరవీక్షణంబులన్
గాంచి మెఱుంగుబల్చెలుకుఁ గోలలపోలయి నొచ్చియొందునా
పాచనలేని యానరవరాత్మజులం జగురాకుగత్తిచేఁ
గాచుటలేకనప్డు నలకన్దొడఁ గ్రేవడి నజ్జనజ్జగన్॥ ౧౩౯

మ॥ పులకల్మించె మరుండు నించు మొనతూపుల్చొచ్చె లేఁదత్సంఘులన్
వెసలంబాఱెడి రక్తధారలననిండె స్వేదఘర్మోదకం
బులుజవ్వాజి మెఱుంగుఁ గుంకుమపు మైపూఁతం గరంగింపుచున్
గలిగెన్నివ్వెఱ, తద్భయంబున బలెన్ గంజాక్షికప్పట్టునన్॥ ౧౪౦

మత్తకోకిల॥ అత్తఱిం జెలికత్తియల్లను హత్తి బిత్తరి చెయ్యులన్
జిత్తముత్తలపాటునన్ గడుచింతనొందఁగఁ బిల్వస
మ్మత్తకాశినులం గనుంగొని మత్తకోకిలవాక్యసం
పత్తి నెంతయుఁ బుట్టనిట్లని పల్కెఁ గల్కి మృదూక్తులన్॥ ౧౪౧

సీ॥ మదికి పోయిఘటించె మదవతీమణులార సురభిళాశుగపరిస్ఫురణగరిమ
నామోదమున్నొసంగ నమృతాంశుముఖులార కీరవాజివిహారగౌరవమున
నానందమొనరించె నలినీలకచలార పికపదాతివిలాసవికసనమునఁ
గన్నులదనియించెఁ గంజలోచనలార మధురసోత్తరవారి మంజిమమున

వఱలునుద్యానపున్నాగవైభవంబు। లిపుడునావుడునవ్వియోయింతివాని
వలనఁజొక్కిలియిటనేఁడునిలచెదేమొ।పోయివచ్చెదమనిననప్పువ్వుఁబోఁడి॥ ౧౪౩

శా॥ పోపొండమ్మరొ, పోవు చెట్లు, బెదరింపుల్మానుఁడిచ్చోటమీ
మీపల్కొకడమాట నేరుపులకేమీచాలుచాలింపుఁడీ
యీపున్నాగమనోహరాభిరతితప్పా యొప్పఁగారాదవా
చాపారువ్యముమీకిదేమిటికి హాస్యంబేటికిన్నాటికిన్॥

గీ॥ మననురాదునాకుమానినీమణులార। ప్రేలరిములుగట్టిపెట్టిపొందు
కాకయున్ననన్నుఁగవలింపమారక। యుండుఁడనినవారలులుకుఁబుట్ట॥ ౧౪౪

చ॥ అకటతదీయసత్కళలనాదటఁగన్గొని మెచ్చిపొరితో
షికముగనిచ్చునెమ్మనము చేడియరోమరలంగవచ్చునే
వెకలితనంబుచేనిటుల వేదనఁబొందఁగనంచు వెచ్చెలు
ల్పకపకనవ్వి కేరడపుఁబల్కులుపల్కఁగ నెట్టకేలకున్॥ ౧౪౫

క॥ వెడవెడఁబొడమెడియూర్పు। ల్తుదుములఁతుదుములఁగవెడలఁదొడవులుసడలన్
ముడిఁగొమజుకెనచూపులఁ। బడఁతులనదగించికోపపరవశయగుచున్॥ ౧౪౬

మ॥ తలఁపంజొంపపుమార్దవంబువిరిశైత్యంబచ్చపుప్పాసవం
బులమాధుర్యమువల్లికావిలసనంబుల్ పూవుమ్మారంబునం
గలచెల్వున్ బికజాతిముద్దుఁగజొకల్చిల్కరాపల్కుసొం
పులునెంతేవిపరీతభావముననింపుల్ నింపమిన్ బొక్కుచున్॥ ౧౪౭

గీ॥ జలజసాయకుఁడెంతియుసాక్షిగాఁగఁ। దనమునంబిచ్చియారాజతనయమనము
మార్చుకొనినదిగానఁదన్మానసంబు। వెనుదగులనింతివనవీథివెడలిచనియె॥ ౧౪౮

* ఆశ్వాసాంతము. *

మ॥ సురకార్యాంతవిచారచాగణనుతౌజోభారభారత్నమే
దురసాకేతవిహారహారధనుమద్దోస్సారసారస్వతీ
వరసాక్షాదవతారతారకనిజవ్యాపారపారశ్వధా
చరజిద్ధామగభీరభీరహితవాచాధీరధీరంజితా॥

ఆరోహణావరోహణకంధపద్యము.

దానవజీవనదలయలయుదా। యానయజనశావిజయకదానవదినవూ
ర్యానాథనుధీనుతయన। యానధనన [illegible] రాశరదవనదా॥

ఉత్సాహవృత్తము.

కాండలాఘవప్రభిన్నకర్బురేంద్రమండల
మండలాగ్రరచితవిమతమహిమభాగ్యమండ
కుండలాతిరాజమానకుశలగండమండలా
మండలాధినాథవర్ణ్యమానగుణపిచండిలా

గద్యము.

ఇది శ్రీరామచంద్ర చరణారవింద మిళిందాయ
మానమానససకలశాస్త్రేష్వరిరంసపైడిమఱ్ఱి
పద్మనాభాధ్వరివతంసకృపాభూషణ
పర్వతరాజతనయ వెంకటపతి
విరచితంబైనచంద్రాంగద
చరిత్రంబనుమహాప్ర
బంధంబునందు ద్వి
తీయాశ్వా
సము.

శ్రీ శ్రీధరాయ నమః.

చంద్రాంగదచరిత్రము.

తృతీయాశ్వాసము.

శ్రీరమ్యచరణసేవా । పారాయణభరణనిపుణ పటుతరబాహా
ధారాధరముఖవినిహత । దారుణరిపుసార్వభౌమ; దశరథరామా॥ ౧.

వ॥ అవధరింపుము తదనంతర కథాక్రమం బెట్టిదనిన॥

శా॥ ఆరాజన్యవరేణ్యుఁడప్పుడులతాంతాస్త్రప్రభిన్నాంగుఁడై
యారామామణిభావచేష్టితములాయబ్జాక్షిశృంగారమా
నారీరత్నముచూపులాబెళుకులానత్క్రప్పున్నవ్వుయొ
య్యారంబుల్దలపోసివిస్మృతిఁదదన్యంబైనచిత్తంబునన్॥ ౩.

మ॥ సోలయుఁ జూచు నగు న్బయల్బలుకరించు న్బల్కు నూఁకొట్టు బి
ట్టులుకుఁ మ్రొక్కుఁ బ్రియంబుఁ జెప్పు నధరంబల్లార్చికోకొమ్మనున్
బిలుచున్, గౌఁగిటఁ గ్రుచ్చు మెచ్చు నటుచుంబించున్, నినున్బాయలే
నలరుం బోఁడియటంచునేకతమమిథ్యాకేళిలోలాత్ముఁడై॥ ౪.

తాఁదలుముకొనివచ్చినగౌరవంకయొకస్త్రీయైమందలించుట.

వ॥ ఇప్పగిదిమానసానుభవపారవశ్యంబున నితరంబేమియు నెఱుంగకయుండు నానృపపుంగవుండు, మున్నుదనచేవెంబడింపఁబడి యొక్క వంకవిఱిగిపడియున్న గౌరవంకతనవంకన్ జేరినిశ్శంకవచనరచనారచనచమత్కారంబులఁదనునభిముఖుంగావింపఁదదభిముఖుండై కనుంగొనుచున్న సమయంబున॥

సీ॥ కనుపట్టెనాశారికకుఁదేటినునుఁదెక్క మెఱుఁగుసంధించుధమ్మిల్లబంధ
మదిజూచివెఱఁగందనుదయించెజాబిల్లి యెమ్మెవిడంబించునెమ్మొగంబు
దానికినరుదందఁదలఁజూపెజిగిదన్నివలిపెపయ్యంటలోవలుదగుబ్బ
లందుకచ్చేరువూననటుఁదోఁచెగగనంబు పసఁగికాకికఁగేరు నసదుగౌను
పొదలుదదుదయగరిమకబ్బురపడంగ । నపుడుజఘనోరుజంఘాముఖాంగసమితి
ప్రౌఢమెమటివానిఁగాంచియద్భుతముజెంద । నెదుటయదియొక్కచక్కనియింతియగుచు॥

క॥ మృదులచ్ఛదనవపుష్ప । ప్రదరోత్కరయోగఘటితపరిమళవిలస
న్మదనధనూరసమధురిమ । పదపదరచనాతిచతురభాషాప్రౌఢిన్॥ ౬.

ఉ॥ చూచితివేయరాళకచఁ జూచితివే సరసీరుహాననన్
జూచితివేపృథుస్తనినిఁ జూచితివే మృగరాజమధ్యమ

చంద్రాంగదచరిత్రము.

జూచితివే విశాలకటిఁ జూచితివే కరభోపమోరువుల్
జూచితివే లతాంతపదఁ జూచితివే జగదేకసుందరిన్॥

మ॥ అనుచున్ స్వామి నవప్రవాళములు నెన్నెలలు గాయన్ మందహాసమ్ము నల్లొప్పిన పల్లవ ప్రియ
న్ననతాంగిన్ ఘనవేణిఁ జంద్రవదనన్ నారీశిరోరత్నమున్
జనితాశ్చర్యమునన్ గనుంగొనుచు నా చంద్రాంగదుం డిట్లనున్
వనమెవ్వారిది యెవ్వరా వనిత చెల్వా తెల్పుమా చందమున్॥

క॥ నావుడుఁ దెలిపెద వినుమో। భూవర యిట సావధానముగ ననుచున్
చా వైభవ మేర్పడ నపు। డావనరుహపత్రనేత్ర యతనికిఁ దెలిపెన్॥ ౧౦

చిత్రసేనపుత్త్రికోదంతము.

మ॥ కలఁడా కాశవిహారహారి యమునాగంగాసరస్వత్యురూ
జ్జ్వలసంగప్రమదార్యకీర్తిపటలవ్యాలీఢకీర్తిప్రతా
పలసన్మజ్జనభాగసాంద్రతనుసంపద్భ్రాంతిసప్తర్షిచా
పలసంధానుఁడు చిత్రసేనుఁడు, రుచిప్రాలేయభానుండిలన్॥

ఉ॥ ఆవసుధాధినాథు తనయామణియా రమణీలలామ నా
నావిధపుష్పగంధపరినందితబంభరడింభమాలికా
జీవనమీవనంబు నృపశేఖర సారతదీయకేళికా
పావనమాత్మచర్యయుఁ గృపన్వినుసేవినుపింతునెంతయున్॥

గీ॥ సుతులఁ బెక్కండ్ర విక్రమాన్వితులఁ గనియుఁ। గన్యకాదానఫలవాంఛ [illegible]
శివునిఁ బూజించి యా చిత్రసేననృపతి। భవ్యగుణశీల యా చిన్నిబాలఁ గనియె॥ ౧

మ॥ ఒకనాఁడా నరపాలమౌళి సభలో నుద్దామసిద్ధాంతశా
స్త్రకళాభిజ్ఞులఁ జూచి జాతకము మీరల్వ్రాయుఁడీ చిన్నిబా
లకనన్ వ్రాసి భవత్కుమారి పదివేల్వర్షాలు జీవించు గెం
టక పద్నాల్గవయేటఁ జెందుఁ బతిగండంబంచు వాచించినన్॥

క॥ చాలఁ దదీయోక్తి మహీ। పాలకమణి తన దుచెవులఁ బఱపిన నిద్దా
వాలిక బలునారసమై। చీలిక లొనరింప మిగులఁ జిడిముడితోడన్।

ఉ॥ బాల్యమునందయీ శిశువు భాగ్యమిటుండఁగ నేమి చిత్తచాం
చల్యము నర్థిఁ ఘటించితి నా శాంభవపాదసరోజపూజసా
కల్యముఁ జెందకుండ నటుగాని యెడన్మది కోర్కికిట్టిదై
కల్యము బుట్టునే యని దగంగ దుఁబొక్కుచునుండు నత్తఱిన్॥

తృతీయాశ్వాసము.

సత్యప్రతిజ్ఞుఁడను విప్రుఁడొకఁడు రాజుం జూడవచ్చి తత్పుత్రీసీమంతినికి దీవించుట.

తజ్జ్ఞుఁడు దైవజ్ఞుఁడు కృత । యజ్ఞుఁడు సత్యప్రతిజ్ఞుఁడని యెడు సరసా
భిజ్ఞుండనరెడు విప్రుఁడు । ప్రజ్ఞాబలశాలి వచ్చి పార్థివు మెఱయన్॥

గీ॥ వచ్చి దీవించె బదివేలవత్సరములు । కలితసౌభాగ్యగరిమంబుఁ గాంచి మి
యీకుమారిక పరితోషమ్మీకు నొసఁగ । మనుమలను గూడి జననాథ మనుమట

క॥ అనవుడు ధరణీపతి చ । య్యనరాద్ధాంతికులనిర్ణయంబుల తెఱఁగు
ల్వినుపించి భూసురోత్తమ । పనివడి మీరెట్టులిట్లు బలికితిరనుఁడున్॥

వ॥ అమ్మహీసురకుమారుండిట్టులనియె॥

మ॥ నిరతింబండితు లేగతిన్ బలికిరేనింబల్కనీ; శాస్త్రమే
కరణిం జెప్పినఁ జెప్పనీ; నుదుటనాకంజాతసంజాతుఁడే
సరణిం వ్రాసినవ్రాయనీ, తలఁపనస్మద్దివ్యవాక్యంబులో
ధరణీనాథవతంస తప్పవు సుమీ తథ్యంబుగాఁ బల్కితిన్॥

చ॥ అనవిని జాతహర్షమున నానరపాలకమౌళిరత్నకాం
చనవివిధాంబరాభరణజాలము భక్తినొసంగి పంపినన్
బనివిని యామహీసురకుమారుఁడు నైజవచోనుపాలనం
బునకగజాతఁ గూరిచి ప్రమోదమునన్ దపమాచరింపఁగన్॥

విప్రుఁడు తనవాక్యపాలనముకై దుర్గంగూర్చి కలధౌతగిరిం దపమాచరింప నింద్రుండు దులికి తపోవిఘ్న మొనర్ప రతిపతిసహితముగ మేనకాదుల నంపుట.

మ॥ వలనొప్పన్ జనికాంచె గోత్రవిమతావాసామరాద్రిక్షుధా
కులవీక్షావినిబద్ధతత్తనుజనఃకోటీభవద్దేవతా
లలనాపూజితహేమపుష్పగిరిజాలాక్షాపదాంభోజమున్
గలధౌతాచలరాజమున్; శిఖరరంగత్తారకారాజమున్॥ ౨౩.

క॥ అచ్చటఁ ఫలిస్వేదపంబుల। యచ్చరులరుదందిపొగడనంగజతనుపా
టచ్చరుఁడగుహరుదేవి । న్మచ్చికనెమ్మదిని నిలిపి మౌనత మెఱయన్॥ ౨౪.

క॥ అప్పుడు సురనాయకుడుక। రుప్పతియుతుఁడగుచు హరునిఁగొలువఁగఁ జనుచున్
ముప్పిరిఁగొని యెడవగతో। నప్పరునిఁ జూచెగుండియ నఱుక్కనఁగన్॥

వ॥ చూచి వికలితచేతస్కుండై పురికిఁ జనుదెంచి హజారంబున నేసకలవిబుధజనం
బులనంచి యేకాంతమందిరంబుఁ బ్రవేశించి గురునితో నొక్కించుక విచారించి

మదనునిరావించుటయవశ్యకర్తవ్యంబుగాఁదలంచికమనంపించిపిలుపించిన

సీ॥ నీటుచన్నొనగబ్బపోటునట్టెగయించుచరణఘట్టనయురస్థలిరహింపఁ
గొప్పిన్వాడికొనగోటికుమ్మెలుబిగియించు చెంపపెట్టుకపోలసీమవెలుఁగఁ
బలుగంటినదరసేయులతాంతయుఁజంతినెఱతేఁటిగుఱుతువాతెఱనుమెఱయ
నుదిరికెంపులదండియెత్తుచీరలురేఁచుజడవాలుకంఠదేశముననమర
నమరపతికొల్వునకువచ్చెసుమశరుండు। గులుకుపాలిండ్లగయ్యాళితలిరుబోండ్ల
యారజపుబేరజపుఁజేఁతలపుడుజూపి। కచ్చుకొనిదూఱుజెప్పంగవచ్చుకరణి॥౨౭

క॥ వచ్చినరతిపతికెదురుగ। వచ్చి మణీపీఠనుంచివాచంయమపై
యచ్చరవరునిచరిత్రము। లచ్చుపడందెల్పియింద్రుఁడనియెఁబేర్మిన్॥ ౨౮

ఉ॥ పంచశరా భవద్గురుసపారకృపారసవీక్షనేను పా
లించుసురాధిపత్యమవలీలఁగొనంజడదారియొక్కఁడూ
హించి హరాద్రిచెంతఁదపశ్శీయెడఁజేయఁదొడంగెవానిగ
దించి మదీప్సితంబొసఁగనీకుచితంబెగదా తలంపగన్॥

సీ॥ కొలువుండనిత్తురేకోరుకోర్కెలొసంగు చింతామణీదివ్యసింహపీఠిఁ
జేరనిత్తురెయర్థిజీవనావనవిచక్షణములౌకల్పభూజములనీడ
నిలుజేరనిత్తురేయెల్ల వారికిఁబ్రతికామితార్థములిచ్చు కామగవిని
యెక్కనిత్తురెసమీహితఫలప్రదవృత్తి వరలెడుజీమూతవాహనంబుఁ
గడఁగిజడదారిబొబ్బమెకంబులహహ। చండభుజదండకిసలయచాపఖండి
తంబ్రదినిలిపినవారుగాఁదలఁచిమమ్ము। దండిమైనీవుకాపాడకుండితేని॥ ౩౦

క॥ వాలారుఁజూపుఁగోపుల। వేలపుఁబూఁబోండ్లునీకు వెనుబలముగనీ
వేళన్మనిపైఁజూపుము। నీలావురతీశకావునెఱిమమ్మనినన్॥ ౩౧

క॥ నగవైరిమాటవిన్మదిఁ। దగుగేదఁగిఱేకుబాకుధారాధారన్
దెగటార్చెదఁబగఁదీర్చెద। వగపార్చెదవేనుగల్గవగవందగునే॥ ౩౨

సీ॥ నాయమ్ముదాఁకికందనితాపసులునాలకోరి ఘాఱనివమానికుంజరములు
నాసాయకమునఁగుందనితపోధనులువాఁడిదతూపునకగపడనియతులు
నాశరమ్మోయమంటనిజటాధరులునాచిల్కుచేఁదెగనిముష్టింపచులును
నాయంపమొనకుగెంటనిమునుమల్కొనారసమ్మునఁదూలనిజటిలవరులు
వెతకిచూచినఁగలరెయీవిశ్వధాత్రి। వరయహరివిరాజముఖ్యులైనవేల
రాచవారలునాకత్తికోఁచవారె। యితఁడనఁగనెంత బలహీనత యేలవంత

ఉ॥ పెట్టినదండదీయకయెపేర్చితిమూర్తులఁబట్టికట్టియి
ట్టట్టనవీకమేనునగమైపతఁగానాకపెట్టుఁబెట్టితిన్

గిట్టి వెడందపేరెద ధకేరున మొట్టితి నోరుఁగొట్టితిన్
గట్టిడిదిట్ట కూళముని గర్వమడంచుట నాకుఘారమే ॥ ౩౪.

క॥ వెడబడుగుజ్జడతారుల । చెడుగుంబోఁడుములదిరుగఁ జేయుటయరుదే
వడి నాయడిదంబునకి । యెడనుడువందగమమీర లెతేఁగినపనికిన్॥ ౩౫.

క॥ అనిలేనగవ్వాననమున । నానరంగాఁబల్కియింద్రుఁడోనరించుప్రియం
బునఁబొదలుచునచ్చరలన్ । మనసిజుఁడిటుబిల్వఁబంపుమాయనువేళన్ ॥ ౩౬.

సీ॥ ఇంద్రుండుగురునితో నేకాంతమటగదా యేమికార్యమువింటివేఘృతాచి
నగరివాకిటనుండినలకూబరుఁడువచ్చెనటవార్తవినలేదె యతఁడురంభ
కచుఁబంచిపూవిలుకానిఁబిల్వఁగఁబంచినాఁడఁటరాజువిన్నావెహేమ
రతిచిల్కతనకుఁదత్పతిముద్దుచిల్కతోవన్నికవ్రాయించుట వినవెహరిణి
యనుచుఁదమలోనగుజగుజలాడుకొనుచు। నలుగడలఁబాఱచిడిముడిగలిగి మెలఁగు
సురసతులుసద్దునను వేల్పుసూళెకేరి । నంతటనుహల్లకల్లోలమయ్యెనపుడు॥ ౩౭.

క॥ ఆరాదవనితన్మూలము । నారదమునివలనమునువినంబడుకతనన్
వారించివారిమేనక । బీరముబొదలంగఁబల్కె బెదరకుఁడనుచున్॥ ౩౮.

శా॥ కైలాసాద్రిసమీపభూమి నొకవంకంగాననేమో యొకం
డాలుంబిడ్డలఁబాసిడస్సెనట నాయయ్యన్మహాదేవపూ
జాలోలాత్మతనేగుచుంగని సురాచార్యున్ మరుంగూర్చి దా
నాలోచింపుచునున్నవాఁడఁట విభుండంతేల నేనుండఁగన్॥ ౩౯.

క॥ జడదారిఁబట్టిదేరన్ । దడవాయిపుడేగియమరనాథుఁడుమెచ్చన్
జడలొడిసిపట్టితెత్తునె । జడఁజిక్కినదయ్యమట్లఁజనుదేరంగన్ ॥ ౪౦.

క॥ అనియందఱనటుగనుఁగొనఁ । గనుఁగెవ్వలవింతనగవు పొదలుకొనంగాఁ
దనసౌందర్యమదంబునఁ । గనుగొనకవేల్పుమగువగడఁకదలిర్పన్॥ ౪౧

సీ॥ ఘనకుండికను మానికపుగిండిగాఁబూని కల్పకంబునఁబుట్టు కల్లుఁబట్టి
వల్కలంబులుగోసిపరుసజల్లులుసేసికడమెక్కబిరుదుథక్కలకుఁజెక్కి
తనరుదండపుఁగట్టియనుబెత్తముగఁబట్టి ప్రతిహారులనబరాబరికిఁజేరి
దేవపూజాపేటిఁదిగిచినంబులసూటి కడుమించుతెలనాకు గములునించి
తమకమునఁదనపయనంబుదారిఁదెలిసి। పయనమగుచున్నయట్టితపస్విపరులఁ
బదమనుచునే గెమేనకాభ్రమరచికుర। పాకవిద్వేషికొలువుటుప్పరిగకడకు॥

చ॥ చనియటనిర్జరాధిపతిసన్నిధినిల్చిపరాకుజియ్య యే
మునియొతపంబుసేయుచు మిమున్మదిలోఁగలుషింపఁజేసెనాఁ

డనవినిద్రానిపైసెలవునందుటకేఁజను దెంచితిన్ననున్
బనుపుమునావుడున్ ఖదురపాణియు నాశుకవాణికిట్లనున్॥ ౮౩.

మ॥ నగజాధీశ్వరుదుర్గశృంగనపకానంబార్వతింగూర్చివిం
తగ నీమింటికి మంటికిం బరపుసూత్రంబోయనన్నెత్తికొం
బాగ తేవంజడదారియొక్కఁడుతపంబుంబూని నేనంతటన్
దగఁజింతింపఁగదానికేవ సెలవన్నన్ జింతనాకేటికిన్॥ ౮౪.

సీ॥ కలవిలేనివిగొన్ని కొలువునఁ గూర్చుండి గద్దెవంతులుజెప్పఁగలరుగాక
యలసొమ్ముకర్తలవలెనచ్చికలుబుచ్చికలుచేసిభుజియింపఁగలరుగాక
బంతికూళ్లకుఁబ్రీతిఁబరతెంచితోడతోడఁగలయబంతులుసాఁగఁగలరుగాక
శుభశోభనములదుస్తులొసంగవెన్కముందులకునడ్డులుసేయఁగలరుగాక
లేకనీవలెస్వామికార్యైకపరత। వచ్చితముఁదామెసెలవనువారుగలరె
యాత్మమెచ్చితినిచ్చెదమడుగుమనిన।నింద్రునకువేల్పుఁబూఁబోఁడియిట్లనియె॥

ఉ॥ మెచ్చులకెంతకార్యమిదిమేకొనియేనిపుడీవులందఁగా
నిచ్చటియచ్చరల్నగరె యిట్టిదియే సమ యంబువేఁడ వై
యచ్చరసార్వభౌమ వినుమిమ్మనిచంద్రుఁగలంచిసామికిన్
మెచ్చుఘటింపనోపినను మెచ్చెదరిచ్చెదరీప్సితార్థముల్॥ ౮౫.

సీ॥ తమలంపురసమంటి తనరుకన్నులతోడ మొనపుఁగాటుకరేకమోవితోడఁ
గ్రొవ్వాడికొనగోటికుమ్మెచెక్కులతోడ లత్తుకంటిననిటలంబుతోడ
సందితాయెతుచీరలందుకంఠముతోడ సరులొత్తినొక్కువక్షంబుతోడఁ
జిటులుగందపుఁబూఁతచెలువుమైసిరితోడఁ గొద్దిగాఁజెదరిన కురులతోడ
మానియలజాతికొంచెపుగానిరీతి। రాతిరిఁబగళ్ళుమెలఁగదుర్వారగరిమఁ
దపముచెడఁబాపిగానిసుత్రామనీదు। సముఖమునకేనురానునీచరణమాన॥

సీ॥ పెనుకువనంటిన నునుచందనపుఁబూఁతపొందుగానలఁదినబూదిగాఁగ.
బటువునిబ్బరపుసిబ్బెపుగబ్బిసరులయొత్తులుతమ్మిపూసతావలముగాఁగ
దగఁగట్టివిడిచినజిగికుంకుమపుమైల సన్నపుఁగాషాయశాటిగాఁగ
బదనఖంబారసిదేర్పడునెన్నొసలికంచు పొసఁగఁజెట్టినవ్రేల్మిబొట్టుగాఁగ
నాత్మజానందకందళితాంతరంగు। లగుచునధరామృతపుభిక్షనారగింప
మఱిగిమెడఁబట్టినూకినమనికివెడలి।చననితపసులకన్ననీమునిఘనుండె॥ ౮౬.

సీ॥ ఆరగింపయతీంద్రునధరామృతమెగాని కనుగూర్కఁదపసిబొమ్మనవెగాని
చుట్టఁగొప్పునమునిఁగట్టుఁబువ్వులెకాని కైజండఁగొనమౌనికరమెగాని

తృతీయాశ్వాసము.

యూలింపజడదారియనునమో క్తులెకానితగఁజూడప్రతిబెట్టుసొగసెగాని
నలుఁగిడయమిగూర్చుకలపంబునసెగాని నటియింపజటిలుముంగిటనేగాని
పలుబలుకులేలయిదిగ్యొక్కప్రతినవినుము । జటిశిఖామణిదూపా ర్తిపటునిజేసి
కానియోదేవదేవతామాననీయ । సముఖమనకేనురానునీచరణమాన॥ ౪౯.

క॥ అనిప్రతినఁబలుకుమేనక । కనవద్యముకట్టువర్గ.మాదటసురనా
థునిచేనిప్పించిమరుం । డనుపమగతినింద్రుఁడనుపనచ్చెలిగొలువన్॥ ౫౦

మ॥ తెలిపూగద్దియగాడుపుంగొదమమ స్త్రీనెక్కిలేఁదేటిగం
టలసంధిల్లుసొదాళముల్చరవమింటన్వెంటఁజంద్రాదుల
గ్గలికన్ముంగలఁబారుదీరినడువంగాలార్చుచున్నాకికెం
దలిరుంబెద్దహజారపున్నడిమిచెంతన్డిగ్గితానచ్చటన్॥ ౫౧.

వ॥ అపుడుభయపార్శ్వవర్తులై బలసికలసికొలిచియున్నచంద్రాదులవిలోకించి,
పయనంబైతండుపొండనిపంచి , కూచిసేయనియమించి,యతఃపురంబుఁబ్ర
వేశించి,మజ్జనభోజనాదికృత్యంబులు నిర్వర్తించి,రతికలహవైరించియగునా
రగమంచి మంచిమెఱుంగుపరంగీలాగికెంపుఱాపతంగిపీటనధివసించియున్న
సమయంబున॥

సీ॥ తరితీపుఁజూపుబిత్తరిసొగసునుజూపులలులకుబయలువిందులుఘటింప
మృదుభుజాయుగళంపుమినమినల్ రాయంచతెగలకురిత్తపండుగరచింపఁ
గల్కితీయనిముద్దుపలుకులుచిలుకలకూరకూరకయన్నోరూరఁజేయ .
జిగిగుల్కుచికిలిలేనగవుతేఁటచకోరములఁబట్టిపట్టిబంతులకుఁజొనుప
నడుగడుగుకెంజిగురుటాకుకడుపుకూటి।బంటుగఘులకురవళిసంబళములొసఁగ
నిండుమురువుననాకతెక్కైదండఁబూని। పతికడకువచ్చినిలిచెనారతివధూటి॥ ౫౩.

క॥ వచ్చినరతిఁగనుగొనివై ।యచ్చరపతిపంపువెట్టయతివరుపైఁదా
విచ్చేయఁగల్గుకార్యము। పచ్చనివిలుకాఁడుదెలుపఁబడఁతుకపలికెన్॥ ౫౪.

మ॥ హరికింబట్టపుముద్దుపట్టివగుమీకా యిట్టియుద్యోగమి
ల్వరుసన్నెమ్మదినుంచఁగావలదెజాళ్వాకొండపైపల్లెకున్
దొరయంతేకదవజ్రివాఁడొకప్రభుండున్బోలెమిమ్మంపెఁబో
పరులెల్లన్నగమీకునాప్పఁదగునే బాగాయెఁగావల్లభా॥ ౫౫.

సీ॥ కదిసిశూర్పణఖపేరెడఁచఁజిక్కనఁగ్రుమ్మిజటులమెప్పించునీసాహసంబుఁ
దవిలిరావణునిదెందముఁజటీలునఁగొట్టిసురలమెప్పించు నీయరిదితెగువ
మునుబాణిపాలదిండిమననముపక్కనఁద్రెంచిభవునిమెప్పించునీబంటుతనముఁ

దెగియమోముఖిమనోధృతిఁగలుక్కనద్రుంచిజగము మెప్పించునీమగతనంబు
విన్నమెత్తురుగాక లేకున్ననగరె। యఖిలలోకైకపూజ్యులై నట్టియతుల
యతులతపములు జెలుపఁగానాత్మఁదలఁచి। జిష్ణుతేశ్వరసేవుచ్చేసితేని॥ ౫౬

మ॥ అనువారిఁ గనసేరకూరకయహల్యాకాంతకుం దిట్టుర
ట్టునుబుట్టించినగట్టువాయిచెడుగొట్టుంగొట్టుబల్దిట్టువా
దనమెట్టుందనపట్టుగాఁదపసిచిత్తంబిట్టిటుంగట్టుమ
ట్టునకెట్టంగ్గమకించువారినెడబుట్టుంబెట్టుమాయించదే॥ ౫౭

మ॥ చిగురొత్తంబగ్గయంబగర్భమునఁగోసెంగత్తికొక్కింతకం
డగనీవెచ్చెలికానిగాడ్పుదొరబిడ్డన్నిన్న నేనిన్ను చె
ట్టగమక్కింటివెడందకంటియెఱమంటన్ దొ్రిఁచెనాయింద్రులో
మొగనోటంబిక నేలమానుపయనంబుల్నాథ నేవేఁడెదన్॥ ౫౮

క॥ అనవుడుదీయనివిలుదొర । కనుఁగల్వలనగవుదేరఁగాఁగనుఁగొనినీ
మనమునఁగలబలుకూరిమి। వినుపించితివందు కేమి వినుమనిపలికెన్॥ ౫౯

ఉ॥ పట్టినకార్యముల్ విడువఁబాడియెపాంథియెఱుంగవోటునేఁ
బట్టిననుక్కచచ్చువిడిబాటుననొక్కటగాలిఁబోవుయేఁ
గొట్టినపిండివాఁడతఁడుగూర్చుతపంబనెంతదుమ్మకుం
జెట్టుకుళాయిదుడ్డుపెనుపెట్లకుఁ దాళునటే తలోదరి॥ ౬౦

మ॥ అలరుంగ్రొమ్మువుదారిసీటుజనితంబై పల్లవస్వాంతపుం
బులుచేరెకొన్నికొమ్మయూర్పువలిగాడ్పుంబ్రొదిసన్యాసిబో
డలపై నెక్కితపంపుటింధనముఁగొంటన్ మత్ప్రితాపాగ్నిదా
కలభవ్రాతముమాడ్చుమాడ్కిమునిపాకశ్రేణిమాయించదే॥ ౬౧

చ॥ చులుకననన్నుఁగన్నమనసున్ లయమొందఁగఁజేసినన్నునుం
గెలువఁగఁబూనియున్నమునికీటములన్ విరవాదిమొగ్గపే
రలుఁగులపాలుజేసిజయమందుముఁదుందుడుకైనట్లుగాఁ
గొలపఁదీర్చుకొనికొడుకున్ గొదుకే మదిలోఁదలంపఁగన్॥ ౬౨

చ॥ అనుడునిజాధినాయకునియానతికెంచుకన్నాఱుఁబల్కఁగా
మనమునఁగొంకినాథ యనుమానముచే నిట్లువిన్నపంబుచే
సిననవితప్పుగాఁదలఁపఁజెల్లదు దేవరచిత్తమంచుఁజ
య్యనఁజిగురాకువిల్లు నన యమ్ము నయమ్మున నిచ్చిపంచినన్॥ ౬౩

మ॥ బలుకెంపుంజిగికెంపుటామొగసరింబల్ తెక్కడాల్పచ్చ ని

చ్చలపుంబట్టు మెఱుంగుఁ బల్లమున నెంచ న్మిరిచు పల్వాన్నె క్రొం
దళుకుం గంఠపు రేకలున్న సరిపెణ్ బాగైన చౌకట్టుపుం
బలుకుంద త్తడి నెక్కి దర్పకుఁడు దర్పం బేర్పడన్ఱానికిన్॥ ౬౪.

క॥ త[illegible]ధేయ నినునుకే । సరపుం దరటున ఫలీనజాడించినఁదా
నరు[illegible]కజండితనంపున్ । గరకరిశుకసైంధవంబు గళవళపడుచున్॥ ౬౫.

గీ॥ మస్తకము దువ్వి పలుమాఱుఁ గుస్తరించి । సమరసముఁ జూపి మెల్లన సముతు పఱచి
నానిశారోమాళినాత్మలోపలనుంచి మోహాతమోవృత్తిముడుఁగఁ బారు
నాకేకినిభకైశ్యనాత్మలోపలనుంచి రోమాంచశిఖలమైస్రుక్కఁ బారు
నాఘనాఘనవేణినాత్మలోపలనుంచి కన్నీటజడివానఁ గలఁగఁ బారు
నెపుడు నాచక్రపతి యామహీశపుండ | రీక మా దివ్యతరభోగి యాకుమార
హంసముల కేళికావనాభ్యంతరమున | సురభిసాయకసాయకజ్వరితుఁడగుచు॥ ౯౪.

సీ॥ తనతనూకంపంబు లణఁగింపఁ దన్వంగి చెమటపన్నీటితోఁ జేరఁదలఁచుఁ
దనవియోగాగ్నివేదన మాన్పఁ జంద్రాస్య యూర్పుగాడ్పు బయళ్లనుబుకఁదలఁచుఁ
దన లేఁత చెమట యొయ్యన నార్పఁ దనుమధ్య యుదిటి కౌఁగిటియమ్మ నుండఁదలఁచుఁ
దనపరిగ్లాని నెంతయుఁ దలంగింపఁగా మగువ వెన్వెంటఁ ద్రిమ్మరఁగఁదలఁచు
రాకుమారుఁడు మరుదలి రాకుఁబాకు | కడిఁది మొన తాఁకుచు లుకుచీకాకుపలుప
కొంచు రేఁగిన నెమ్మది కొంచువారి | తలఁచి చూచినఁ గడువిచిత్రంబు కాదె॥ ౯౫.

సీ॥ వెయ్యాలు జెనకిన వేధఁ జెందని మేనుఁ జెల్లరే యిటు సొమ్మసిలఁగఁ జేసె
నెంతకార్యంబైనఁ జింతఁ జెందని చిత్త మక్కటా కళవళమందఁ జేసెఁ
బైమిన్ను వ్రాలినఁ బవరని ధైర్యంబుఁ గటకటా కలఁచి చీకాకుఁ జేసెఁ
బ్రతియెచ్చటను లేకఁ బ్రబలిన శౌర్యంబుఁ బాపురే యాఁడనిఁ బాడఁ జేసె
సూనము లెపూని యిల పాంథమానసేంధ | నప్రతాపాగ్ని భుజుఁ మీనధ్వజుండు
వీనిఁ బోలిన శూరులే వీటనైనఁ | గలుఁగరని యెంచు జనపతి యలఁతఁ గాంచు॥

సీ॥ అనఘవిక్రమధుర్య యని కవుల్ వినుతింపఁ గొంచిచ కంగీకరించు టెట్లు
లచలితోన్నతధైర్య యని బట్లు బొగడఁగా సిగ్గులేక వి చెవిఁ జేర్చు టెట్లు
ఘనవివేకధురీణ యని బుధుల్ గొనియాడ నాత్మరోయక ముదమందు టెట్లు
లత్యంతబలనిధులని భూమిజను లెన్నఁ దలవంచుకొనక నే నలరు టెట్లు
తలిరుఁగైదువు నెఱజోదు దారికోడి | మనసు తాలిమిఁ దూలి మున్వెనక గాన
లేక కడు సొమ్మసిలి లేవలేని నేను | బాపురే యని వగచు భూపాలసుతుఁడు॥ ౯౬

నర్మసఖుఁడు చేరంగని వేఁటకుఁబోయిన తఱిఁ దాఁ జూచిన చెలిని చంద్రాంగదుఁడు వర్ణించిచెప్పుట.

గీ॥ అప్పుడువిభుఁ జేరినర్మసఖాగ్రగణ్యుఁ । డలఁతఁ గన్గొనియుని యొసియంతవాని
కింతవలవంతఁ దెచ్చినయిగురుఁబోఁడి। యెచటనుండెనో చూచుటయెన్నఁడో కొ

సీ॥ అనుడుభూపాలుఁడిట్లనియె నేనొకనాఁడు వేఁటపై వేడుక వెడలియడవి
గండభేరుండాదికములఁ ద్రుంచుచునంతఁ బులుఁగులఁ జోపుచో వెడలునొక్క
గోరవంక పైడేగఁ గొని వేయనదిదానిఁ దఱుమ వెంటాడితత్తడిని నూకి
కొనిపోయియలసియొక్కటి కేళివనిఁ గాంచియటనిల్వ చెలులు నెయ్యమునఁ గొలువఁ
గలువకైదువు నెఱజోదుపాలుపుఁ దెలుపు । తళుకునును వంకచూపుల నాలసిసొలసి
మాటిమాటికిఁ గ్రేఁగంటమర్మమగలఁ । గలయఁదిలకించునాకమచ్చకంటిఁ గంటి॥

సీ॥ సాంద్రదీప్తకపోలసాంకవామోదంబునాఁ డోజమృగమదసౌరభంబు
వేనలిఁ జేరివిరిదండ నెత్తావిఘనసారతిలకవాసనలకలిమి
కర్ణభూషణదరకైరవగంధంబుకరగతనీరేజపరిమళంబు
మైనలందినకుంకుమప్రసౌరభ్యంబుబాహుమూలప్రుఁగదంబంపువలపు
కలసియొకవింతవై ఖరిఘుమ్మురనఁగ। నమృతరసపూరమారూపమైనపగిదిఁ
జెలులఁగూడిచరించునాకలువకంటిఁ। గంటిఁ జెలికాఁడకన్నులకఱవుదీర॥ ౧౦౦.

క॥ కంటికినింపొదవంగాఁ । గంటిన్మరువింటిపాలుగాఁ జెలినోవిభ
వెంట నెమామకహృదయముఁ । గంటిన్మరువింటిపాలుగాఁ జెలికాఁడా॥

సీ॥ చెలికురుల్ పులుదిండిచలుపలౌ మామకస్వాంతతృణగ్రాహులయ్యెఁగాన
నాతిమోమిందుఁడౌ నాకన్నుఁగలువ నెచ్చెలిపుల్గులకువిందుఁ జేసెఁగాన
నబలచన్గవమందరాద్రియౌ మదవార్యగాంభీర్యపాథోధిఁ గలఁచెఁగాన
జలజాక్షిపొక్కిలిసరసియౌ నాత్మవీక్షణమీనములయునికిఁ గనియెఁగాన
మఱియుఁ జెప్పెదసఖుఁడయమ్మంజువాణి। తళుకుఁగపురపుఁబలుకు నెత్తావిఁజిలుకు
పలుకుపలుకులనాడుకుందనంపుఁ।బసిఁడిపనిబొమ్మయౌ మోహ మొసఁగెఁగాన॥

గీ॥ వినుము చెలికాఁడ యొతిఁగింతుఁగనిన తెఱఁగు। రాజునకురాజునిక్కమారామ మోము
దానికరభోరుసంపదఁదతిమిగెలుచు। దానికరభోరుసంపదఁద్వరమెపొగడ॥ ౧౦౩.

సీ॥ నీలాలకవిదిర్చు నెరసినకురులచొక్కపురంగుకటికిచీఁకటిచెడంగు
ముద్దులాడిఘటించుముఖమజ్జనపువేళఁ దూడిచినతడియొత్తుతుహినకరుఁడు
నలినాక్షికల్కిపల్కులఁ జిందునమృతపూరముపూరచంద్రికానమ్ముదయంబు

చతుర్థాశ్వాసము.

మగువమిన్నపదాంగుళిమణిశలాకి। కలఘృణులపైకి నెగఁబ్రాఁకనిలచిపాలుచు
తళుకుమైచాయయచ్చరతలిరుఁబోండ్లు। నిజముచెలికాఁడవినుముసందియమువలదు ॥

సీ॥ మించుదట్టపుసాటికంచుదట్టంబైన సతిమోముతోసాటిచంద్రుఁడగును
రసదాళిచెలకుతోఁబ్రతివెట్టిచెలఁగైనఁజానవాతెఱప్రతిచక్కెరగును
ధరరామచిలుకతోసరియాకుచిలుకైనఁబడఁతిపల్కులసరిపైకమగును
నునుదమ్మినూలికినెనదూదినూలైనకలికికౌనునకెన గగనమగును
గాకనీలీలవర్ణింపఁజోకయగునె। యెక్కడెక్కడియౌపమ్యమేటిమాట
యలలతాతన్విసౌందర్యమనుపమాన। మెన్నఁజెలికాఁడనీయానయిదినిజంః

క॥ ఆయింతిచూపుచూచుక। కామో పండో తెలియదుగానిమదాత్మన్
బాయకతగునాశాపా। ధేయంబిడివెంటనంటితిన్ జెలికాఁడా॥ ౧౦౬.

శా॥ ఎంతేవేడ్కఁజూచుచున్నతఱినాయిందీవరాక్షీమణుల్
దంతీంద్రంబునుబోలెనత్తుకొనియుద్యల్లీలలన్ బోవనా
కాంతారత్నముమెల్లనేచనియెఁదత్కాంతావియోగార్తినేఁ
జింతిల్లంగడునద్భుతంబాదవ వచ్చెన్ శౌరి నారీ గతిన్॥ ౧౦౭.

అట్లుచనుఁజేంచి తనవిధమాలతాంగి। వృత్తమెఱిఁగించిచెవులకువింతనించి
యాసమాటలనాకకొంతయాసజెట్టె। నాదవుపేరాసవచ్చితినోవయస్య॥
ఆరామామణివిమలత। నూరేఖావిభ్రమములునుతియింపఁదరం
బేరసఫణిపతికేనిన్। దారాపతికేని శారదా పతికేనిన్॥ ౧౦౯.

సతికచంబుననిరాకృతిఁజెందితినటంచు భ్రమరికృపీటుజాతమునఁబడియెఁ
బడఁతికొప్పునఁబరాభవమొందితినటంచుజలదసంఘంబువిషంబుఁగ్రోలెఁ
జెలివేణిచేఁదిరస్కృతిఁజెందితినటంచు నహిపొట్టనాశుగంబాని నిలిచె
నతమధ్యకురులధిక్కృతినొందితినటంచు హరిమణిగరసూత్రమంటివ్రేలె
నెట్టిదైవబలంబాయొక్కింతయైన। విషమపదవృత్తితాపనిర్వేదనమువి
పల్లవోద్గమనంబునుపద్రవంబుఁ। బారయకవిగాంచెమిగులవిస్ఫురణగరిమ॥ ౧౧౦

జలజదళాక్షికన్నులకుఁ జన్నులకున్ నునుగౌనుదీవకున్
దలఁకిపరాభవంబుగనుతామరసాచలరాజసత్పథం
బులవగదీర్చునేర్పననుముద్దియవేణికినోడిచేరియ
య్యళిశిఖిమేఘముల్ తమనిరాకృతిఁజెప్పెరుతిచ్ఛలంబునన్॥ ౧౧౧.

శ్రవణశ్రీలువిశాలలోచనయుగచ్ఛద్మాత్మపాణిద్వయిన్
నిలుడుంజొక్కపుటల్లిపట్టుమరనెం తేగంజికాల్వట్టత

త్ప్రవృతభ్రూలతికాకరుండువిశ్రుతభ్రూక్షైకపాదుండునై
నవకేళింగనుబాలచంద్రుఁడనఁగన్పట్టెన్నాసల్కాంతకున్॥ ౧౧౨.

క॥ సతితీరుకరన్యాస । స్థితిమెచ్చుతతిక దగినరతిప్రాభునాకుం
చితతర్జనికాంగుష్ఠాం । చితాంతరంబనంగనుదురుసిరినొప్పారెన్॥ ౧౧౩.

చ॥ ఘనకచనేత్రముల్ ధవళకంజములంచుఁగనీనికామిషం
బనిరుమేనుదాల్చియటబొందనిజేశ్వరుతోరమింపఁగాఁ
బనివడికంటిపాపలనెపంబువహించిన శ్రీల లజ్జగీ
ల్కొనవాతదీయవాచకములున్ గడనిల్చెశ్రుతిచ్ఛలంబునన్॥ ౧౧౪.

మ॥ చెలియాస్యద్విజరాజుపద్మవిజయశ్రీఁదెల్పనుద్యత్కళా
త్యలఘుప్రక్రియమెచ్చొనర్పఁగసుదృగ్వక్త్రాధిపత్యంబుని
శ్చలతంజెల్లఁగధారవోసియలభ్రూజాతుండుపాలింప రం
జిలుగొంబుత్తడిశాసనాలనఁదగున్ జెక్కుల్సువర్ణస్థితిన్॥ ౧౧౫.

చ॥ అలికచనాస్నసల్ భ్రమరకాంచితమైదనరారరావాసుమం
డలకబళీకృతార్థనలినప్రతిరోధివిధంబుఁదాల్పఁద
త్కలనకుఁజెడ్డతొట్టఁదెలిగన్నులునిద్దుగలపేరిబావుల
న్నిలుకడఁగ్రుంకిలేచియటనిల్చె విమోక్షణమజ్జనార్థమై॥ ౧౧౬.

సీ॥ చంపకామోదవీక్షణములసాటియే తుమ్మెదల్ గేదంగితుదలమన్నఁ
జంద్రికాహాసవీక్షణములసాటియే తమ్ములుతరగలదండనున్నఁ
జక్రవక్షోజవీక్షణములసాటియే జేడపల్లలువలగూడుకొన్న
ఘనతమోవేణివీక్షణములసాటియే నెలపుల్గుఖంజనకలనఁగన్న
ధాత్రినిందులకోకయలినేత్రయొక్క । కంజలోచనయొకమచ్చకంటియొక్క
మదచకోరాక్షివాదుకుఁగదిసెనేని । బంతమునగెల్తువలరాజుపాదమాన॥

క॥ కనురెప్పతుదలఁదోఁచిన । కనుబొమలోరెప్పవెంద్రుకలుప్రతిబింబిం
చినరెప్పవెండ్రుకలొగనఁ । గనుబొమ్మలెటుంగరాదుకాంతామణికిన్॥౧౧౮.

గీ॥ అన్యములడించిముఖవర్ణమభిలషించి । కూడెనాగెలుసంపంగికోమలాంగి
నాసయనమించెఁగాకున్ననాతిముక్కు । వానివలెనున్నదనవెట్లువాసికెక్కు ॥

చ॥ చెలినునువంకకన్నుబొమసింగిణిదిగ్విజయంబుఁగూర్పఁగాఁ
దొలుతటిలయించువిల్లునిమితుంటులుచేసి మరుండువాచవుల్
గొలుపుటకైసుధారసములోబలుమోఱునుముంచి పల్కుఁజి
ల్కలకిదునొంటితుంటయనఁగాఁదగెవాతెఱమాధురస్థితిన్॥ ౧౨౦.

చతుర్థాశ్వాసము.

అరుణసుధాకరరుచిధా। స్వరసంగతిగనుకతనసోననితామధురా
ధరమెట్టుఁగనుఁగొననియ్యక। పరఁగించుఁ మోహతమముబహుళస్ఫూర్తిఁ॥

అయథావాదవిలగ్నవాక్పటిమకాహా యోడియెంతేకర
ద్వయిపైవ్రాలువిపంచికాతిలకమేతాదృగ్విధానేతకా
పయికంబుఁ గనలేకపైకము తృణప్రాయంబుగాఁబల్లవో
చ్ఛయముల్మెక్కు, శుకంబులెక్కునటవీశాఖాగ్రభాగంబులన్॥ ౧౨౨.

ఆతరుణీలలామవదనామలభాసవికాసలక్ష్మిక
త్యాతతచంద్రచంద్రికలకారయభేదమొకింత లేదు వి
ఖ్యాతలసత్ప్రసన్నగుణగౌరవసంపదచంద్రచంద్రికల్
ఘ్రాతలొదానివక్త్రముకురంబునకుఁ జెలునవ్వుతేటకున్॥ ౧౨౩.

జడదారికంటిపాపని। వడువుననున్నది లతాంగివదనంబేకై
వడిదొరకునాకన్నుండన్। గడపటఁగనుపాపవివియుఘనులుగలరెకా॥
పరిపరివిధములజనముల్। సొరిదింబరికింపఁ దా నుచుక్కనమొరయున్
దరమదిసరియగునెసుధా। కరవాక్చాతురులవలుకఁగలగళమునకున్॥ ౧౨౪.

ఉదిరిబంగరుగిండ్లనాదవిననిగనిగల్ గరికుంభములనున్నగౌరవంబుఁ
గులధరాధరములఁగలయున్నతత్వంబు నెత్తమ్మిమొగడలనెగడువాఁడి
వీణకాయలనుబర్వినవర్తులత్వంబుఁగవజక్కవలఁ జెందుకలికితనము
మణికందుకంబులమలయుకాఠిన్యంబుమెఱుఁగుతాళపుదోయి మెఱయుసమత
గూర్చియజుఁడింతిచన్నులుగూర్చెఁగాక। యట్టిజిగియట్టిపృథులత్వమట్టినిక్క
నట్టిమొనలట్టిబటువట్టిసొంబగు। నట్టిబిగువట్టితుల్యతయెట్టుగలుఁగు॥ ౧౨౫.

॥ కోరిబంతులఁజాలగుణవంతములటంచుఁజెట్లమారులనీడుబెట్టఁదగునె
తాళముల్ జూడఁగీర్తనపాత్రములటంచుఁగొట్లమారులజోడు గూర్పఁదగునె
సముద్గకలశముల్ చక్రవర్తులటంచుమొట్లమారులసరిమొనపఁదగునె
కిన్నరకాయలువన్నెవాసివియంచుఁగట్లమారులనుద్దిఁగట్టఁదగునె
మొచ్చమొకయింతలేకనత్యున్నతులను। దులనుబూనకపూర్ణకాంతులనుబొదలు
కుక్కజక్కవగుబ్బెతచొక్కటంపు। నిబ్బరపుటుబ్బుగబ్బిచన్గుబ్బగవకు॥ ౧౨౬.

వ॥ ఘనపదవృత్తిహేమమయకంజములన్ గలసారవాహినిన్
గనుఁగొనిసారవాహినియెకావునఁదానుగళిందకన్యయా
ఘనపదవృత్తిహేమమయకంజములన్ దగఁబూనినిల్చెనో
యనఁజెలిమధ్యభాగమననారుదనర్చెఁగుచావతంసమై॥

వలరాయండను వేఁటకాఁడలయువవ్రాతంపు లేఁజూపుపి
ట్టలఁ జిట్టక జెలి నాభియన్నెలమదండన్గాను గ్రొమ్మించుడాల్
వలయెం తేఘుటిరియించి చన్నుఁగవ కేవ్రన్యాంచెఁగాఁ కున్నరో
మలతాకైతవనీలసూత్రమున నద్మధ్యంబుగ న్పట్టునే ౧౨౯
క॥ సతినిద్దపు వెన్నడుమునఁ। బ్రతిబింబితమైన వేణిఁ బరికించి భ్రమా
వృతి నూగారంచరుగా । కితరంబులకచటనుండ నెడయున్నలదే॥ ౧౩౦.
గీ॥ హృదయనాస్తవ్యుఁడగు మారుఁ డెలమిఁ బెంచు। చక్రవాకద్వయిలతాంగి చన్నుదోయి
దానిఁ గట్టిన నీలసూత్రం బెయారు । వెలయనందలి కొనకుచ్చు వలుద నాభి॥ ౧౩౧.
క॥ వనజభవుఁడవయవమ్ములు। దన రారసృజించి సావశానమతిన్గ
న్గాని కొనాక్క యెదబ్బుల।యని బుజయిడు పగిది నాభియంగనకలరున్॥౧౩౨
గీ॥ సూనసాయకుఁడమ్ములసానబట్టు। మానికపుశాణచక్రమామగువ పిఱుఁదు
దానిజిగిజాళువా పిడియానుకొను। తనరసదులనుగనుపట్టు దరులు తలులు॥
గీ॥ ఇద్ధలావణ్యకవచసన్నద్ధవిపుల । కటిరథారూఢుఁడగుచు జగంబు గెలువ
నంగజుఁడు జంఘలను దొనలరసుకొనఁగ। గనుఁగొనఁగనైన కరభ మెల్కలికి తొడలు॥
క॥ వనజదళాయతనవలో। చనచరణములాత్మజాతశైలేయములౌ
టనాకొయప్పట్టునరా । జనపుంబొటకరలు నిగుడె జంఘల పేరన్॥ ౧౩౫.
గీ॥ ఆలమున వెన్కఁజొరఁబాఱు నంపదొనలు। కలనుగని యెంగిలికిఁ జొచ్చుఁగాహళములు
యెన్న సరిగావు కావున నన్నెలంత । జంఘలకు నన్నెలంతుక జంఘలీడు॥ ౧౩౬.
చ॥ పదముల రేఖికాచలనఁ బాయక కొల్చితదీయసామ్యసం
పదసహవాసియైన యలపద్మముఁ జెందఁ దదీయసామ్యసం
పదల నెతత్పదాబ్జములపైఁ బడియందెలమ్రోఁత పేరనిం
పొదవఁగవేఁడు కూర్మములయోజఁ దగున్ బ్రపదంబులింతికిన్॥ ౧౩౭.
మ॥ జలజారాతిసఖీముఖామితకళాసౌభాగ్యలేశంబుదొం
గిలిపోలీక పెనంగవబ్జము తదంఘ్రిద్వంద్వముం దాసము
జ్జ్వలరేఖాకృతిఁ జేరియాత్మరుచిలంచంబిచ్చి తోఁపింపఁగా
వెలనిగ్గుల్ గనుపట్టెగోళ్లపగయుం బట్టెన్ దానికాహేతునన్॥ ౧౩౮
సీ॥ ఘననీలవర్ణశోభనభూతికొప్పనసుదుటను విధుకళానూనకలన
శ్రీవరలక్ష్మివిశేషంబు వీనులశార్ఙ్గసంభవధర్మసరణి బొమల
శ్రీవత్సలాంఛనస్థితి నేత్రయుగమునఁ గనకవాసస్ఫూర్తి గొనబునాస
మాధవోజ్జృంభణమధురాధరంబున నలముకుందఖ్యాతి పలువరుసల

నాస్యకుచమధ్యనుమనసజ్జారిధరహా।రి ప్రకృతి సప్తపత్త్రిధామ ప్రతత
తొడలఁగమలాప్తవైభవంబడుగుదోయిఁ। వాల్చునాకొమ్మ యతికిఁ బాత్రమ్ముగాదె॥

చ॥ వళులు పసిండిమెట్టులిరువంకల వెన్నున నంటితోఁచు వే
నలి కడయంచులారుజతనంబునఁదీఁడిబిగించికట్టుతం
త్రులు జఘనస్తనద్వయముతోఁ రపుఁగాయలు కానుజాళువా
యొళవున నాతిజవ్వనమహామహిఁ గాంచెఁ గడుఁ బ్రవీణతన్॥ ౧౮౦.

సీ॥ వెడవింటిదొరదాడివెడలనుత్సాహించుజిలుకపైకములువిందులకుఁదిరుగు
రతికాంతయెక్కుమర్వంగఁ గేలవిలుబూనుదుమ్మెదగములుబంతులకుసాగు
ఫణిగణంబులు పటాపంచలై పరువెత్తు నెమ్మిబోఁదలు పేరణమ్ముదొక్కు
ననిలంబుగొత్తలాయపుఁగల్మిముదమందుజలజారిభోగేచ్ఛఁగలయఁదివురు
నంచలాసించుఁదామరలడరుగాంచుఁ। జెలిపలుకఁ జూడఁదలయెత్తఁజిలికి మెఱుఁగు
బటువు మొనగోటిజిగిబిగిబయలువరుప। ముకురసఖమైనమఖమభిముఖముసేయ॥

పంచచామరము॥ రతీశబాణసంపదన్నిరాకరించు మేనహా
రతీశుకామినీమనశ్శరవ్యవింటియల్లికా
రతీర్వరుల్ కురుల్ మనోజసైంధవాళికిన్
రతీబొసంగు మోవియప్పరంధ్రి నెన్నశక్యమే॥ ౧౮౨.

చ॥ అడుగడుగ్గంటఁద్రొక్కుచిగురాకులబాకులఁగేరునారునె
న్నడకడకొత్తుహంసమిథునమ్ములఁ దమ్ముల నోము మోము కీల్
జడవిడనాడుమారుగుణజాలముజాలముఁబూనుకొనుచొ
ప్పడఁబడఁతిన్నుతింపఫణిభర్తలుకర్తలుగారుధారుణిన్ ॥ ౧౮౩.

క॥ వలమురిజిగినగుమెడకలు। వలమురిపెమ్ముఁజూపుచూపువనజాతమునా
వలమురియిఁచుమొగముశై। వలమురివిహసించువేణివనితకుఁదనరున్॥

గీ॥ విన్ను చెన్ను దన్నుఁ గన్నియ లేఁగౌను। సోము గోము నోము ధామ మోము
నక్కు టెక్కుఁ జెక్కునాతుకచెక్కులు। మించు సంచు మించుమెలఁత మేను॥

క॥ అనియనిశమూఁదలఁచుచుఁబా।యని యనితర వేద్యమైన యలఁతంజేకా
యని యనిగల యల వలరా।యని యనివారిత శరాళినదరుచునుండెన్॥

చిత్రసేనపుత్త్రీవిరహవర్ణనము.

సీ॥ అంతనక్కడకేళికారామమునకేగివచ్చినదారిగావాడఁబారి
సీమంతినీకామినీమణిమజ్జనభోజనాదికకృత్యములునిరాఘ
రమునసల్పుచునవత్రపకల్మినిజవాంఛితంబెరికించుకంతయనుదేట

పడకుండదినములుగడపిగడపిగుట్టుగట్టలపాలుగావిట్టుగలఁప
మధునిసాహాయ్యమునవచ్చుమరునిదాడిఁ । చాల్మినిలుపోపఁగాలేకతలిరుటాకుఁ
బ్రానుపునవోయ్యనొయ్యనఁబవ్వళించి। సురుచిరాంగంబులెంతయుఁబరితపింప॥ ౧౪౭.

సీ॥ వనకేళిపై నేలపెనుబాళిజనియించె జననియందులకేలసమ్మతించె
విరితోఁటనపుడేలవిరులసంపదమించె నతఁడేలయానేలకరుగుదెంచెఁ
జెలియేలతనకేలఁజివురుదీవియవంచె వానిసోయగమేలగానుపించె
నదియేలధృతిస్త్రీలమదిజాలిపుట్టించె మరుఁడేలదాలిమిమట్టగించె
నేమిసేయుదానెవ్వరికెఱుఁగించు । దానదీనికేనుపూనుదాన
ననుపడంతిఁగాననక్కటక్కటదీన । నేమిపుట్టునాకొ యెట్టులోకొ॥

సీ॥ ఆమన్మథాకారుఁడచటికెక్కడికేగు చిత్తంబుకలిమివిచ్చేసెనాకొ
యచటనుండునొలేకయొచటికేనరుగునో యవ్వార్తఁదెలియువారెవ్వరొక్కొ
యతఁడుండెడేఁబోభావమరసినన్నెఱుఁగించుమవ్వంపునెచ్చెలులెవ్వరొకొ
యెఱిఁగింపఁగలవారలెవ్వరేఁగలిగినఁదగదన్నుఁజేపట్టఁదలఁపఁడొకొ
తెలిసితలిదండ్రులేమనితలఁతురొకొ । విన్నబంధుగులేమనివింతురొకొ
మోహమెంతయునెమ్మదిమోసులెత్తె। నహహావలవంతబలవంతమయ్యెననుచు॥

మ॥ తలయూఁచున్వగఁజేర్చునూర్చునలవంతన్ బొక్కుఁ గ్రుక్కున్నగున్
బలివించుంబులకించుమైఁజెమరుగ్రమ్మన్ దాఁటుఁదేరున్ విని
శ్చలతన్ గాంచుఁజలించుగద్గదికమించన్నల్కు నుల్కు స్సమా
కులభావంబునఁగంధుఁగుందువెతఁబొక్కున్ గ్రుక్కు బాష్పంబులన్ ॥౧౫౦

సీ॥ భుజగలోకాధీశభోగితల్పశయాన హరిరూపధరమహాపురుషయనుచు
నతులార్థమకుటవర్ణితపాదరాజీవ రామార్చనీయశ్రీరంగయనుచు
మారీచమదభంగమహితవాయవ్యాస్త్ర శరదనిద్రితనేత్రశౌరియనుచు
సముదగ్రవర్షానసరయోగనిద్రాఢ్య కరిరాజవరదశ్రీకాంతయనుచుఁ
దలఁకునులుకునునలుకుజగ్గిలుచుఁబలుకు । సఖులనయనస్వరశిరోజచరణకలన
పవనకందర్పఘనహంసజవనతురగ । భటనటప్రియసముదాయపటిమదోఁప॥

సీ॥ చతుఃపయోవృష్టిజలచంద్రయోగంబు పాండిమచంద్రికాపౌర్ణమాసి
వివిధప్రియాలాపవిద్యాప్రదోషంబు కఠినగుప్తాశయగ్రంథటీక
వితతచింతాలతావేల్లనోపఘ్నంబు సతతకార్శ్యేంధనసామిధేని
బహుచిత్రవిభ్రమపథికపాథేయంబు మహితలజ్జాంభోధిమందరాద్రి
యగుచువిరహాంబుపులకాంకురాళివిపుల । విపులనిశ్వాసవాతూలకపిలచపల

చపలతరజీవనాకృష్టిఁ జరగుకపిల। కపి లభించినకలయ య్యోఁగంజముఖికి॥ ౧౫౨.

క॥ అకటకట తెలియదె టదఁ। ర్భకజిద్భ్రుకుటీప్రకటితఘాలాగ్నికిమా
తృకయో పుత్రికయో యా। శుకవాణివియోగతాపశుచి దర్కించన్॥ ౧౫౩.

మ॥ కులుకుంగుబ్బలఁ గ్రొన్ని హారమణిపఙ్క్తుల్ వక్కలై నిల్చె వీం
తలు గాఁ గ్రొన్ని జనించులేఁ జెమటసున్నంబయ్యె మేల్ దప్పి యా
కులలీలం గనుపట్టెఁ గ్రొన్ని ప్రియునిం గూర్పన్ స్మరుం డెంతయున్
గెలివిందానికిఁ బెండ్లి వీడియము సాగింపన్మదిన్ జూచెనో॥ ౧౫౪.

శా॥ మున్నల్లచ్చటమాకుఁ జూపు నృపరాణ్మూర్థన్యునిన్ ధన్యన
స్మన్నాథున్ గృపఁ జూపి బ్రోవుమనుచున్ బ్రార్థింపఁ గాఁ జేరునో
జన్నిల్చెన్ దమయన్న షట్పదలి పంచప్రాణముల్ బాళిమై
యన్నాళీకదళాయతేక్షణకు నేత్రాంభోజయుగ్మంబునన్॥ ౧౫౫.

క॥ ఈలీలవియోగానల। కీలామాలాతితాపకీలితహృదయాం
దోళనహతఖేలనయగు। బాలికనాకసకియగ దిసిబరవసమలరన్॥ ౧౫౬.

సీ॥ తెలిగన్ను తెప్పముత్యపుఁ జిప్పతుదలంటి మొలిచినజిగికెంపుమొలకఁ జూచి
స్తనకుంభయుగములో మొనసినరోమాంచనము విభిన్నీలాంకురములఁ జూచి
గళశంఖమున సంభవిలు క్రొంజెమటబొట్టు మగఁటాత్మిలే మొక్క తెగలఁ జూచి
నునుగప్పుకొప్పుమబ్బున మోసులెత్తినమిసిమి వెంద్రుకపసవఁ జూచి
న్యస్తతర్జనికావాసనాసయగుచు। నబ్బురంబందితలయూఁచియారయనుచుఁ
దతవిషాదదురాపసంతాపతప్తమానసాంభోజియగుచు సంభ్రమము మెఱయ॥

సీ॥ క్రేఁగంటమరుపిరంగి దారిసీరులాగు నజాలుకన్నీరు గోటమీటి
తలకెక్కు మోహంపు మొలకగుంపులుబోలె నెరసిన కప్పుపెన్నెరులు దువ్వి
వలిగుబ్బకనజక్కవలు బెట్టుఁ గ్రుడ్లునాఁ జెదరినహారముల్ చిక్కు దీర్చి
యనురాగలహరిఁ బొంగినలీలవిలసిల్లు చెంగావిపయ్యెద కొంగు జేర్చి
పట్టియెలమావిలతఁ జిగురుప్పంగఁ జేయు। నట్టులాడినమణిభూషలలవరించి
మచ్చికదలిర్పఁ గౌఁగిటఁ గ్రుచ్చియెత్తి। కలికిపల్కుకులముద్దులు గులుకఁ బలికె॥ ౧౫౭.

సీ॥ చివురుగుంపులపెంపు జవురుకెంపులసొంపు నిద్దంపుఁ గ్రేఁగంటనిగుడనేలె
విరులనన్నగు బన్న సరులజెన్నగు మిన్నవలుదగుబ్బలఁ గ్రాఁగితోలఁగనేలె
నెరులవ్రై పులుజూపు నెరులరూపులకోపు జిగికప్పుఁ గొప్పున జెదరనేలె
తుళుకుమించులయంచు గులుకుమించులసంచు బెడఁగు నెమ్మేనల్ల బడఁగనేలె
తెలుపఁగారాదొ మాకది తెలియరాదొ। చెప్పిపనిగొనరాదొ మా చేతగాదొ

తలఁపునకు రాదో తలఁచుట తగవు గాదో। యమ్మలికయేలరమ్మమాయమ్మయనుచు॥

వ॥ మదనవేదనాదోధూయమానసయగుమానినీమణింగనుంగొని॥ ౧౬౦.

సీ॥ పతియింతిహృదయాబ్ధిఁబడిగ్రుంకెనయనాశ్రుకణబుద్బుదంబులుగలిఁగెఁగానఁ
దన్వంగియాశాలతలుపూఁచెఘర్మాంబుపూరమరందంబుజాఱెఁగాన
నళినాక్షియనురాగనదిపొంగెఁబాఁడిమంబనుపేరఫేనంబుమొనసెఁగాన
మగువకుమదనాగ్నిమదిఁబుట్టెనిశ్వాసధూమరేఖాస్ఫూర్తిదోఁచెఁగాన
రమణులారయిందుకువిచారంబుఁజేసి। లేమఁగాపాడఁగాఁదగులేకయున్న
మనలకంచఅకపకీర్తిమరుఁడుదెచ్చు।దీనికనుమానమున్నదే తెలిసిచూడ॥ ౧౬౧.

సీ॥ తాపాగ్నిఁజూడసాధారణంబనఁగరాదేరనిచేరరానిది గాన
నటులైనమిక్కిలియధికంబనఁగరాదుకంతుఁడుమదినావ్రేఁగనఁడుగాన
నగ్నిసంస్తంభనంబతఁడొందెననరాదుహరలోచనాగ్నిలోనణఁగెఁగాన
వాఁడిందుఁజొచ్చినవాఁడుగాఁడనరాదుగలఁకనీధైర్యాబ్ధిఁగలఁచెఁగాన
నక్కటాయిప్డుదోఁచినదొక్కమాట।యంగహీనుండుగానవాఁడంతకోర్చెఁ
గుసుమకోమలియిదియోర్చుకొనుటయెట్లు। పిన్నపనిగాదుపైచింతనెన్నవలయు॥

సీ॥ పఱచరేపుప్పొడిపాన్పునెచ్చెలులార యలఁదరేశ్రీగంధమతివలార
చల్లరేపన్నీరుపల్లవాధరులార ముడువరేక్రొవ్విరుల్ ముదితలార
వీవరేనెత్తమ్మివీవనల్ సఖులార కప్పరేచివురులుకాంతలార
పూయరేక్రొమ్మావిపూఁదేనెసతులార గుప్పరేకపురంబుఁగొమ్మలార
మిసిమిగలతావినెఱతావిపసపుటాకు। పసిమియొగఁబ్రోఁకఁజిగిరేకుబవరిటాకు
పఱపుతెలివట్టివేరుచప్పరముల్లెత్తి। సేదదేర్పరెకోమలారచెలువకనుచు॥ ౧౬౩.

క॥ ఏఁపునఁబల్లవచాపా। రోపణచణకుసుమరోపరూఢదురాపా
వ్యాపితపరితాపవిని। ర్వాపణమతినిపుణులగుచుఁబ్రోఁదిదలిర్పన్॥ ౧౬౪.

సీ॥ చెలిపాదములఁబెట్టిచిగురులుగుమిలించి ఘనభీతిఁగనెఁబికకంఠియొకతె
కోమమేనికొప్పించిసుమములనుడికించిచెందెవిభ్రమమళిచికురయొకతె
వెలఁదిబాహులఁజేర్చిబిసములనాగిలించికాంచెవంతమరాళగమనయొకతె
కొమ్మకన్నులనుంచితమ్ములస్రుక్కించి సుడివడెఁజక్రవక్షోజయొకతె
యహహయాహారమనుటతామరయకెట్లు। చెలిమిగనుపట్టబలుకూర్మివలుదగబ్బి
కులుకుఁబాలిండ్లనెయ్యంపుఁదలిరుబోండ్లు। చేరిశైత్యోపచారముల్సేయునపుడు॥

క॥ అప్పుడుడాశిశిరవిధిన్। నిప్పులఁబొరలించినట్లునెమ్మదిఁబొగులన్
ముప్పిరిఁగొనువేసటనా। కప్పురగంధులనుగినుకఁగనుఁగొనిపలికెన్॥

సీ॥ పన్నీరనుచునన్ను భ్రమియించియక్కటా సలసలఁగాఁగుఁగొంజమురుఁజ
కపురంపుఁబలుకంచుఁగనుమూసికటకటాబూదిఁగప్పిననిప్పుఁబాఁదుకొల్పి
గొనబుకెంజిగురాకులనిమాటిచెల్లరేతలుకుఁగ్రొవ్వాఁడికత్తులుఘటించి
పూరజంబనిచాలబొంకించియమ్మరోకుమిలిసిగ్గులుదేరుకుమ్మఁగ్రమ్మి
వెతలఁజెట్టంగఁబనియేమిచెలఁదులార । ప్రాణసఖులంచుమిమునమ్మియనుదినంబు
నెనసితిరుగుటనాకుఁదోడనెఫలించెఁ। జాడలేకున్ననన్నుఁదెగఁజూడరమ్మ॥ ౧౬౭

మ॥ అనయంబున్ననవింటిబోయదారవేఁటాడఁగా యథాస్థానమం
దినిలంగావెఱఁబూనికంఠబిలమార్త్రింజొచ్చుప్రాణంబులన్
నినుపారంగపురంపులేఁబొరసురంటీగాడ్పుదీమంపువెం
టనుగ్రాకొగమకింపఁబ్రాణసఖులౌటన్ దెల్లమయ్యెంజుమీ ॥ ౧౬౮

సీ॥ తల్లిబిడ్డలమాడ్కినల్లిబిల్లిగనుండి గుణిగుణంబులమాడ్కిఁగూడిమాడి
తనుజీవములపోల్కినెనరుననర్తించియలరుఁదావులఘాతిఁగలసిమెలసి
పాలునీళ్ళునుబోలెనాలీనమైనిల్చిపదపదార్థములనాఁబాయకుండి
చంద్రచంద్రికలట్లజతవీడకమెలంగికులశీలములయోజఁజెలిమిఁజేసి
జంటవదలకతిరుగుమీవంటిచెలులు । వెంటఁదిరిగినభాగ్యంబుగుంటువడియె
గెంటుపడఁజూడుఁడింకఁదొల్లింటినెయ్య౯ । మింటికేగుడుమీరువాల్గంటులార ॥

మ॥ అనుడుంబ్రాణసఖుల్ భయాకులితచిత్తాంభోజలై గ్రుక్కుమి
క్కనుచున్ శైత్యకృతోపచారగుణజన్యంబై విజృంభించుగెం
టనికోపంబునఁదమ్ములంజలుకుమట్టంజూచునాకన్యనే
ర్పునఁజేరంజనిపల్కిరిట్లభయంబుంబ్రీతియున్ దోఁపఁగన్ ॥ ౧౭౦.

సీ॥ ఘనసారమనిననోవనజాతవాసనవడియసారంబనినుడువకమ్మ
కైరవంబనిననోకలితబింబాధరపలునూలువాదించిపలుకకమ్మ
కోరకంబనిననోచారుమీనేక్షణయరిగాఁగనదిజూచియాడకమ్మ
రసజాతమనిననోబిసలసద్భుజకాండకనిసిసాధారణంబనకుమమ్మ
కొమ్మయటులైనఘనకైరకోకసార । సములుగనుపట్టినీపేరుసైఁచునోటు
విరహపరితాపహరముతౌవీనినకట । యేలపగజేసికొనియెదేచెలవగుచు ॥

వ॥ అనుచు శైత్యోపచారంబుఁజేయునెడ ॥ ౧౭౧.

సీ॥ జలితంపుగబ్బిగుబ్బలజాలుఘర్మంబువలపుఁబన్నీటిచే జలకమార్చి
ఘనమైనవిరహంపుఁగాఁకఁజెందినపాండిమంబనశ్రీచందనంబలంది
నిదురకంటికిలేమిఁబొదలుకెంజాపుఁజెంగలువచేసుమాంజలియొసంగి

నిబిడమైగనుపట్టునిట్టూర్పుఁబొగచేతనెమ్మిధూపసమర్పణమ్ము జేసి
భక్తిఁబూజింపమదినున్న పంచశరుఁడు। వెలఁదిఁగృపఁజూచివిరహాగ్ని వెడలఁద్రోఁచె
తనఁగమైకప్పురముదాపట్టునవెలింగె। ననుచుఁజెలులెల్లఁగడువిన్ననగుచుఁదొలఁగ॥

శా॥ ఆరామామణికంఠభాగమునసాహోమించుముక్తామణీ
హారంబుల్దొలుదొల్తనీలపుసరాలై యొప్పె నాపిమ్మటన్
హేరాళంపుమెఱుంగుఁగెంపుసరులై యింపారె నత్తోదుతన్
హీరాంచత్సరులైతనర్చెవిరహాగ్నిప్రాభవోదగ్రతన్ ॥ ౧౬౪.

క॥ కడువడిరావంగడపుం। బడఁతుకబాహాప్రతాపభరముంగనికి
ద్వ్వడిమిక్కిలిలోఁదుకతుక। నుడికినగతిఁదమ్మితూఁడులుడుకన్గాడఁగెన్ ॥

మ॥ మకరాంకానలతప్యమానకుచకుంభద్వంద్వమధ్యస్థల
ప్రకటస్వేదజలప్లుతాంబుజదళవ్రాతంబులొప్పారెద
ర్పకశస్త్రంబులగాఁడిపారునవలాభావంపుబల్గాయమా
దుకగాఁపంగఁజెలుల్ఘటించుకలిపొత్తుల్వోలెనప్పట్టునన్॥ ౧౬౬.

క॥ రమణీకుచయుగగళిత। శ్రమవారిభరానతాంతరంబైతన్మ
ధ్యమునందగుకోకనదం। బుమహోష్మకోకనదముపోలికఁదనరెన్ ॥

ఉ॥ అట్టియెడన్లతాంగినయనాంబుకణంబులుగాలిగుబ్బచ
న్నిట్టలఁజిట్టితత్సఖులుమిట్టిపడస్వడిఁదాఁకెఁడెందపుం
జట్టునసెట్టుకొన్నసుమబాణుఁడువ్రేయుతుపాకిగుండ్లనా
రట్టానరించునూరుపులురంజకపుంబొగచందమందఁగన్॥ ౧౬౮.

క॥ ఈరీతిన్గెందలిరుల। కోరీసురతాణిగాఁకఁగూర్చుఁజకోరీ
నారీకీరీమత్తమ। యూరీరవములకునులికె యుగ్మలిమదిలోన్॥ ౧౬౯.

చ॥ తొలఁగెఁగడంక స్రీలెధృతి దూఁలెవివేక మడంగెబుద్ధి చె
గ్గిలెనభిమాన మేగెఁద్రప గెంటెనయంబు భయంబుగుంటె గా
సిలెబిగి తారెమేర కులశీలముగ్రుంగె ముడింగెగౌరవం
బలఁకువతగ్గెనైనమకటామెటువెచ్చునొ యేమివచ్చునో ॥ ౧౭౦.

క॥ జనియించుమొదలుబాయని। తనుజేములక్కటావితావితప్రియవ
స్తునిరూఢలాభలోభం। బునఁదొర్కుడుపడివిభక్తములుగాఁదలఁచున్॥

సీ॥ కసుగందకుండనొక్కటమోవివిరియానియేఁదేంటికొదమనౌ యెన్నఁడొక్కొ
యవలనూరుపుఁబుచ్చకథరామృతముగ్రోలియేఁబావురమునౌటయెన్నడొక్కొ
పంటవాతెఱదొండపండుగట్టిగనొక్కియేఁజిల్కబోదనౌ యెన్నఁడొక్కొ

చతుర్థాశ్వాసము.

తొఁగరులేఁజెదవికెంజిగురునజ్జుగఁజేసియేనుగోయిలనాఁటయెన్నఁడో కోక
ఘనరసతరంగసంగరంగన్నదీయ । మానసానూనకేళికామానసీయ
యానమునమించునారాజహంసు నెనసి। యేనురాయుంచలేమనాటెన్నఁడోకో।

చ॥ అలజలజారివైరియగడాడెడుచిల్కయనన్ బజాటిబ
ల్తులువచకోరివారిజముతూరిననామదిలోలకోరివాఁ
కలబకదారిమాలికలకంఠమెఱుంగదొకింతదారికే
వలముతుటారిశారియనిచాడికడున్ వలరాకటారికిన్ ॥ ౧౮౩.

గీ। మానసప్రియలీలఁబూనలేని । చెలువజీవనమదియొకజీవనంబె
వేటియొకజన్మమునవైనవిభునిఁగూర్ప।నతనునకుమేనాసంగుదననుచుఁదివురు॥

క॥ ఆవేళననుఁగుఁబోటులు। భావజసుమబాణవహ్నిపాలగునవలా
భావంబులెగువనెవ్వగ । భావించిమనోంబుజములభయముదలిర్పన్॥౧౮౪.

సీ॥ చలువగాఁగపురంపుఁబలుకులుమైఁజేర్పవిరహాగ్ని దానవిస్ఫురితమయ్యె
విరహాగ్నినార్పఁబైవెదజల్లఁ బన్నీరునిట్టూర్పుపొగదాననివ్వటిల్లె
నిట్టూర్పుఁబోగమాన్పనెత్తమ్ములనువీవనేత్రోదకము దాననెఱయఁదొడఁగె
నేత్రోదకమడంపనెఱపఁజందనధూళిగాఢ్గద్యమలదానఁగ్రందుకొనియె
నారయియారీతిశైత్యోపచారమహిమ। వెక్కసంబైనకాఁకలుబిక్కటిల్లె
నంబుజాక్షికినిదివిషమంబుగాదె । తెలిసిచూడుఁడుచెలులెల్లదీనిగుణము ॥

సీ॥ తనకుఁగందొనరించుతలిరుటాకులపాన్పుఁబైకొనికమలించెఁబడఁతిమేను
తనకునొక్కులుగూర్చుతళుకుఁజామరతూఁడుటొరుగుబిట్టుడికించెనువిదకేలు
తనుబిట్టునొగిలించుగొనబుగప్రపుఁబల్కుతలగడవెలిఁగించెనెలఁతచెక్కు
తననొత్తుకొనిసనెత్తమ్మిపూబటువుబిల్లలవేచిపొడిజేసెలలనయడుగు
తారయదిరాచకన్నియయగుటకతన । నేతదంగంబులిప్రడొకయింతయేని
యొరయుటకునోర్చకున్నవేయువిదలార। కంటిరేయనియమ్మచ్చకంటిఁగదిసి ॥

సీ॥ చాంపేయసుమగుచ్ఛసముదాయసముదితసౌరభ్యపతితపుష్పంధయంబు
పతితపుష్పంధయప్రభవమేఘవ్రాతమతిపలాయితహంసమండలంబు
హంసమండలపలాయనపునఃప్రావృడాగతిశంకినిష్కుహాకృతిపికంబు
నిష్కుహాకృతిపికాన్వితతామసభ్రమవ్యాకులీకృతలీనకోకకులము
నగుచుఁబెనుపొందుతావకోద్యానమహిమఁ।జరుణికనుఁగొనరమ్మింతదలఁకనేల
భృంగములకును మత్తచక్రాంగములకుఁ।బికములకును రథాంగడింభకములకును॥

వ॥ అని బుజ్జగింపుచు రతిస్ఫృతహృదయసదనమదనోపచారనీరాజనదీపాంకురా

చంద్రాంగదచరిత్రము.

యమాణదృక్కోణారుణాశ్రుకణంబులు తాపాగ్నివిస్ఫులింగముల యంగ
నఁ గ్రమ్ముకొని. చనుగొండలదండ మెండుకొను విచిత్రపత్రలతావితానం
బుల రూపుమాపఁ గొనలమసిదగిలి నిలిచిన తదీయంబులగు మోటువసుల
పసలఁ దెలుపు పులకాంకురంబులం గెడసి జడిసి మడిసినవడువున నొడలుమ
అది వెడలనెఱుంగక పడి బడలుతనూదాహకరణహిమకిరణ నియోగస
మాగతనిస్తంద్ర సాంద్ర చంద్రచంద్రికచందనంబున నందంబగు పాండిమం
బునకు భీతిల్లి సంచలించు కమ్మతావి నెత్తమ్మితీవియక్కైవడి గడగడనవడం
కు నెమ్మేనుబడివాసిపుడమికిడిగ్గినిలిచి బయలఁ బ్రాఁకుశశంపాలతసొంపు సం
పాదింపఁ గడలుకొను మమత నెదిగి పొదుపుజలదమాలికాకృతికిం బ్రకృతియై
యొప్పి విప్పనీలంపులప్పలఁ దెప్పి తప్పలుపట్టుగొప్ప నెటికప్పఁ గొప్పచెదరి
గుప్పనం గప్పకొన వెఱచఱచి పఱచు వెరవెఱుంగక తఱుచుగాన అచురా
యంచయన్నులకన్నులంబాటమరిలి తొటతొటనదొఱంగు కన్నీటి చిటిపాట
లనీటునవటియించు చటులనిశ్వాససుఘటిత వక్షస్తటప్రకంపజనిత ఘ
ర్షణసముద్ధితఘుర్ఘురస్వరస్ఫురన్నవమౌక్తికత్రసరమాలికా భంగభంగుర
శ్రమజలతరంగిణీనినదంబు కంఠబిలంబునం బ్రతిధ్వనితంబగు విధంబునంబొ
దవునిజహృద్గదిక యగు గద్గదిక చెఱమువిలుకఱకు వలపులదొరకు గెలు
పుఁగొలుపుకొఱకుఁ గాసహాయుండై యంకంబునకు శంకింపకవచ్చి శశాం
కుండొనరించునవేళ క్ష్వేళారవమ్ము ననుసరింప వెఱచు నెత్తమ్మితేకులము
డుంగుటఁ గదిరెనోయనసంగనుపట్టుకను మోడ్పు ననంతర్ముఖంబులగు వీక్షణ
మ్ముల హృదయాంతరసనాథుండగు ప్రాణనాథునవలోకించి కించిదా
శ్లేషంబునం బరవశయయ్యోనో యనఁగదలమెదలనెఱుంగక నిలుచుటం జేసి
డాసివెడవింటిదంటు వింట నవనీతకల్పంబగు సంకల్పంబువలవడినెనో యన
విజ్ఞానహీనయై మూర్ఛిల్లి తోడననాక్కింతదెలసి యనంగకేలికీలాపరితాపి
తాంగియగు నమ్మోహనాంగింగనుంగొని కరాంగుళీదళంబులు పట్టిలేవనె
త్తిపయ్యెదఁ జక్కనొత్తి చెక్కులఁ దొఱంగు క్రొంజెమట తువ్వరలఁ దుడి
చికురులుముడిచి యుత్తైఅంగునమెఱుంగుఁబోండ్లు మెల్లమెల్లనఁ దమంగ
లసిమెలంగునట్లుగావించిన ॥ ౧౮౯

కపురంపుటరిగెనొక్క విలాసినివహింపఁ జిగురాకుగొడుగొకమగువబూన
నగరుఁ గుంచియనొక్క పికవాణిధరియింపనలరుఁ బావడయొక్క చెలువపైవఁ
దమ్మిగొజ్వెరిగెండిఁ గొమ్మయొక్కతె దాల్పఁ గలువకాళాంజియొక్కతెతేర

చతుర్థాశ్వాసము.

మొగలితేఁకడప మొక్కఁ గురుస్తనిభరింపఁ గురువేరు సురఁటి నొకర్తు బూనఁ
జేరినడతెంచు ముద్దురాచిలుకలనఁగఁ। గలికిచిలుకలకొలుకులు గెలననడువ
రతివిధంబునఁ గడునాయారమునఁ బొదలి। వనవిహారంబునకు వచ్చె వనజవదన ॥

వనవిహార వర్ణనాదికము.

సీ॥ వలరాచమత్తమావులపండ్లు గననిమావులసండ్లనేకము లులుపబ్బి
గుములు గాఁబొలుచు పూగములఁ జెన్నొందు పూగములఁ గొన్నింటిఁ గైకొన్కఁ జేసి
చిగురాకుఁదిండ్లపల్లవమంటకెసఁగు పల్లవమంటపమున నిల్వంగనునిచి
సరిలేక నలరు కేసరములమించు కేసరముల సరముల సరముజేసి
యాకొమిరెప్రియపుమిటారి రాకొమారి। యడుగులను వ్రాలి లేచి తోడాదరంబుఁ
గాంచి మొగపుఁగేలు నవిన్నవించిరప్పుడు। వరుసవనపాలికలు వనీవైభవములు ॥

సీ॥ ఇదికోయిలలు మెక్కనిగురుసంచులఁ జకోరులు వెన్నెలలు తేటఁగ్రోలుచక్క
యిదియంచలు జరించు కొదమతమ్మిదతెక్కఁ గరువలిఁ డొల్లఁగు గప్పురపుదిబ్బ
యిది చిల్కపోటులనిడియు దాడిమఫలమ్ముల జాలురసముజాల్వారఁ గుహాఁక
యిదిగాడ్పుబాబాలనెక్కి క్రొవ్విరితావియబిసీల్దు వాళించునట్టిబయలు
పొదలునిదిగుజ్జుగొజ్జంగిపూవునీటి। యేటికాలువఁ బడినాఁటునాటుకొన్న
బొండుమల్లియవిరితోఁటఁ బువ్వుఁబోఁడి। నిండుమదిఁ జూడుకన్నులపండువుగను ॥

సీ॥ ఈసంకుమదసంధియీదాడిమవనంబుఁ గాపాడుఁ జిలుకలు గ్రమ్మకుండ
నీచంచలాలోకయీమావిలేఁదోఁపుఁజట్టు గ్రుమ్మరుఁ బికుల్మెట్టకుండ
నీచంపకామోదయీక్రొవ్విరులతోఁటఁ బ్రోచుదుమ్మెదపిండు బాలయకుండ
నీఘనాఘనవేణియీతామరకొలంకుఁ బాలించునంచలు వ్రాలకుండ
ఫలసమత్కారములు గంటి పరచుననుచు। లేఁజిగురుజొంపములు నాగిలించుననుచుఁ
దావిక్రొవ్విరివాసనల్ దఱుఫుననుచు। నిడుదనెత్తమ్మితూఁడులు గెడపుననుచు ॥

వ॥ అనియిట్లు వనపాలికాజనమ్ము విన్నవింపుచు వచ్చు సమయంబున॥ ౧౯౪.

మ॥ చలితాంఘ్రిద్వయనూపురధ్వనులు కాసారస్ఫురత్కేళికా
కలనాలోలమరాళజాలముల నాకర్షింపఁ గర్ణావతం
సలతాంతాసవవాసనల్ గురులుమించన్ జాలహేలాగతిన్
జలజాతాక్షుల్ విహరింపఁగాఁదొడఁగిరుత్సాహంబు రెట్టింపఁగన్ ॥ ౧౯౫.

సీ॥ ఖంజనేక్షణలార గదసియీసంపంగివిరితావిబలుపొదలరయరమ్మ
శుకవాణులార యీనికటదాడిమవనీస్థలినాకించుక సేపు మెలఁగరమ్మ
పికకంఠులార యీకన్నెమామిడిగున్న నీడలఁ దరలక నిలువరమ్మ

యలివేణులార యీయలరుఁ బుష్పాడి దిన్నె గము లెక్కి తగుచోట్లు గాంచరమ్మ
యల్లఁ దతదిరుగంగ నేటికి వలదటన్న । నెగరిపడ నేల నెమ్మొగమెత్తి నేయ
నేలకన్నులఁ గెంపుగ్రచ నేలమఱియు । మొరయ నేల వితావితమగు వలార ॥ ౧౯౮

సీ॥ లతకూనలార యీలావు పుష్పాడి విన్నె సీకొమ్మ ప్రాపున నెక్కరమ్మ
ముద్దియలార యీపెద్దతోఁటకొలంకు లీపద్మినుల నంటియీఁదరమ్మ
గురువేణులార యీమరువంపుమళ్ళకు నియ్యాళి వెంబడి నేగరమ్మ
భోగినులార యీపొదలు గేదఁగి గుంపులీసువాసన బడియొదుగరమ్మ
యొంటిమై నేగుచలములనుడుగరమ్మ । మెళవవిడరమ్మ కవగూడి మెలఁగరమ్మ
తగినజత గూడి తలఁపులు దలఁచరమ్మ । యేను దెలిపిన చందమే యెన్నరమ్మ ॥

వ॥ అనుచుండ మలో సరసవచనరచనా చమత్కారంబులం బ్రొద్దుగడపుచు ॥

సీ॥ కలవులేవనఁజాలు గొఁదీవలు చలింపవల్లి మతల్లికల్ వంచి వంచి
సమపీనకుచగుళుచ్ఛములు కంపముఁ జెందఁ గ్రొవ్విరిగుత్తులు గోసి కోసి
లలితాంఘ్రిపల్లవాంఘ్రులు దొట్రుపాటొందఁ జిగురుటాకుల బారుఁ జిదిమి చిదివి
భుజమూలరుచి హేమరజము బయల్ బ్రాఁక వలపుఁ బుప్పొడు లెల్ల దులిచి దులిచి
బాహునాళాధరోష్ఠబింబకరకిసల । వదనజలజంబులకు మూఁగు వరమరాళ
శుకపికశిలీముఖాళికి జుణిఁగి జుణిఁగి । సఖులు పుష్పాపచయకేళి సలుపునపుడు ॥ ౧౯౯

సీ॥ పతితసంస్పర్శనంబతిపాపమనుచునో యెలనాగరాలు బండ్లేరదయ్యెఁ
జండాలులు న్నెడ నుండరాదనుచునో యువిదపూఁబొదరింట నుండదయ్యె
మొగిరజస్వలలఁ దాముట్టరాదనుచునో చెలిపుష్పజాతులు జిదుమదయ్యె
నలమధుప్రియభోగ్యమౌటఁ గాదంచునో తరళాక్షి తలిరులు దడవదయ్యె
ననుచు వనకేళి పైబాళి మొనసపసిని । యరతి చేనున్న సతిభావమాంతరమునఁ
దెలిసియును వేఱయొకరీతిఁ దేలఁబలికె । చెలికి వనకేళిపైబాళిఁ గొలుపఁదలఁచి ॥

సీ॥ సితపక్షములు చాయశిఖులు గేఁకలు వేయనను సప్పఁ గొప్పమాపున నుగునియఁ
గడుఁదు మ్మెదలు స్రుక్క ఖంజనమ్ములు నిక్క జగి మేని నెత్తావిగుబులు కొనఁగ
బకములు లోఁగఁ జాతకసంఘములు మూఁగఁ దను కాంతి ధళధళుక్కనుచు మెరయ
నళికోకములు వారనెలపుల్లుగ మిగోర మొగమునఁ జిఱునవ్వు మొలకలెసఁగ
నాకజలదవేణియొక్క చంపకసుగంధి । యొకమెఱుఁగుఁబోఁడియొక్క బాహుళనితంద్ర
చంద్రికాహాసపుష్పాపచయమసేప । వనిఁ జరించిరి ప్రౌఢజవ్వనులఁ గూడి ॥ ౨౦౧.

సీ॥ ఉడిగెవిమ్మ్యద్దేహలోకకొందఱు నిలంగఁ బొదివెఁ బల్లవకరల్ప్బదువఁ గొంద
ఱొడిగెఁ జంపకనాసలోకకొందఱే తేరఁ జెందె లేవిరిబోండ్లు జెందఁ గొంద

చతుర్థాశ్వాసము.

ఉడిగెసాంకవగంధులొక కొందఱు దేరఁజేరెబింబాధరల్ జేరఁగొంద
ఱాదిగెనంబుదవేణులొకకొందఱుజొరంగఁగదిసెఁబద్మాననల్ గదియఁగొంద
ఱప్పడలకోకిలబలంబులఖిలకులంబు । చిలుకగములుగురాయంచపిలుకగములు
ఘనకుహూకృతిఝుంకృతికలితవచన । హుంకృతికేంకృతుల్డిందనందమొంద ॥

చ॥ ప్రమదవచింపఁబొన్న సతిబాడఁబ్రియాళము భామయంటఁజూ
తము సకియానఁగ్రోవి చెలిదన్ననశోకము స్త్రీయెదిర్చహే
మ ముపిదయూర్చసింధుకము మానినినవ్వఁగఁగొఁగు కాంతయా
స్యమదిరకేసరంబు గజయానగనన్ దిలకంబురంజిలెన్ ॥ ౨౦౩.

క॥ ఘనకైశికములుమూపుల । గునియవతంసములుగదలకోమలకరకాం
చనవేత్రలగుచుఁజెలికిన్ । వనితలుజూపిరివిలాసవనవైభవముల్ ॥ ౨౦౪.

చ॥ విరహిజనంబులన్మరుఁడువీపులడాగులవేయఁబూని ని
ష్కరుణనిజప్రతాపశిఖిఁగ్రాఁచఁగఁగ్రాఁగుసలాకలోయనన్
ధరపయినెల్లెడన్దరులదట్టములై చిగురాకుజొంపముల్
నిరుపమలీలఁబోలెఁబరుణికనుఁగొంకెమిటారిచూపులన్ ॥ ౨౦౫.

మ॥ త్రిజగంబుల్ గెలువంగఁగోరిమరుఁడెంతేనిశ్చలాకారుఁడై
నిజశాతాసిముఖంబునన్నిలిచివహ్నిజ్వాలమధ్యంబునన్
నిజమారన్ దపమాచరించుగతిఁగంటేగెంటకీతేఁటిని
ల్చెజగాక్రొవ్విరిక్రొమ్మొనంగిసలయశ్రీజుట్టిరానెచ్చెలీ ॥ ౨౦౬.

మ॥ నికటక్షోణికఁబువ్వుపీఁడెరమైనీడల్ సభాసీనులై
శుకరాజంబుప్రసంగిమై కిసలయస్తోమంబుదీపంబులై
పికముల్ పాఠకులై యళుల్ ప్రతిమలై పెంపొందఁజైత్రుండుద
ర్పకుఁడీక్షింపఁగబొమ్మలాటఁగనుపింపన్ జూచితేనెచ్చెలీ ॥ ౨౦౭.

మ॥ లలనా మావి యలావకంతుని రొజాలమ్మొగ్గపూముల్కిని
చ్చలపుందుమ్మెదగుబ్బపూరజపుసేజానిల్పిపైకారవం
బులమొల్లాఘరియింపుచున్ మధుజలంబులల్ జల్లివేగాడ్పుభా
నులచేఁజైత్రపుసైదుజీర్ణదళవహ్నుల్ గంటెతోక్రిక్కింపఁగన్ ॥ ౨౦౮.

మ॥ పొలఁతీచూచితెతేఁటిటెక్కరవగాడ్పుంబోదలేడ్వాకుజో
కలచేఁజాఱుమెఱుంగుఁబుప్పొడులరేకల్ మీఱగుత్తంబులై
యలరుంబెజ్జపుమావి జంతికలఁజెన్నారన్ వనీదేవతా
కలకంఠీమణులొత్తుసాహైలగతిన్ గన్వొందఁగావింపుచున్ ॥ ౨౦౯.

గీ॥ విరహిణులనొంచ నంభోజశరుఁడు మఱుఁడు। పరభృతంబుల నచ్చోటఁ బాఁజుఁదిర్చి
నల్ల ప్రజనిల్పునొడ్డుగుంటలో యనంగ। నళులయడఁకువగలపూలలలనగంబె॥ ౨౧౦.

మ॥ గణపుంగంకణపుంజగాతొడిమచౌక్కాపాత్తైపుండళ్ళఁగ్రొ
మ్మొనపూములిక్కయనంటిసోఁగకపురంపుంగాడనిద్దాగడల్
గొనబుంబుప్పొడిమట్టిపూఁతచిగురాకుందట్టిలేఁగాడ్పుసా
దనజోమల్ దగసాముసేయుటకుఁ గాంతాకంబెటోకియ్యఁగన్॥ ౨౧౧.

గీ॥ హరుఁడు దునిమిన మరుఁడు క్రమ్మఱఁగ బొడమ। యున్నవనదేవతకు మ్రొక్కుకొన్న మ్రొ
క్కుఁ। దీర్పమధుఁడెత్తుబలుగండదీపమనఁగఁ। దనరుఁ బుష్పితచాంపేయతరువుఁగంబె॥

మ॥ నెలఁతా కన్నులపండువయ్యెఁగనుఁగొంచే యీవనాభ్యంతర
స్థలిఁగన్పట్టుచిరత్నరత్నవిలసచ్చాంపేయకుంజాగ్రని
స్తులపుష్పంధయగంధహృత్కుసుమసందోహంబనంగా లయా
త్యలఘుధ్వాంతనికృంతనక్షమసమగ్రాఖండదీపంబులై॥ ౨౧౩.

క॥ సుమదళయుగళిమధ్య। భ్రమరంబదిచూడు పడఁతి పథికస్వాంతా
హమికోపలహాలికై సిరి। కొమరుందుఘటించుకట్టుగుండును బోలెన్॥

మ॥ సొలపుందెమ్మెరసోగ లేఁదలిరుమోసుల్ పూరజంబేఁతయున్
గలయంబర్వఁగఁదావికొ్రివ్విరికడంకన్ వ్రాలుచున్ దేలుచున్
వెలసెన్మాధవకాననేందిరల పెండ్లిందీవపూఁబోఁడులు
త్కలికన్ గోష్ఠముతేఁటిపాటలెసఁగంగాదంచురీతింజెలీ॥ ౨౧౫.

చ॥ పసగలకాలకంఠకలభాషికలన్నిగమాద్యలందుఁగ్రొ
మ్మిసిమియెఱుంగవేమియని మెచ్చకవాణిఁదృణీకరించినీ
వెసఁగఁగఁబూర్ణసుస్వరసమృద్ధిగఁబాడఁగనంచువేడ్కనీ
కొసఁగెఁబ్రియాళమో గురుపయోధర పుప్పొడి పచ్చపావడల్॥ ౨౧౬.

ఉ॥ ఓ సుదతీలలామ కనుమొయ్యనతావకవక్త్రవాసనా
వాసితమద్యసేచనలవాసనచేమధుపాళికేశముల్
గాసిలగాలిలేఁజిగురుకప్పుదొలంగశుకోక్తులం బరీ
హాసముబట్టఁగావదరునాఁబొగడన్ బొగడొందుచూపులన్॥ ౨౧౭.

చ॥ పలుకులఁదేనెలుట్టిపడఁబల్కఁగనేర్తువటన్న నెయ్యపుం
బలుకునిజంబుగాఁదెలిసె భామరొ సూడఁగదమ్మకప్రపున్
బలుకులఁజల్లతావిఁజెఱబట్టిన నీ నునుముద్దుఁబల్కులన్
జిలుకఁగసాగెఁదేనియలుచెంగటిపొన్నప్రసన్నపుష్పమై॥ ౨౧౮.

చ॥ సుదతిరొ చూచితే వెసనశోకపుఁగొమ్మ దెనీవుదన్నఁదు
మ్మెదరొదనొఁకెలింపుచు నమేయపికధ్వని కట్టుమూల్గుచుః
గుమురుమెఱుంగురంగు నునుక్రొందలిరాకుల ... నాకృటి
న్నదురఁదొఁఅంగిజొ త్తిలఁగనెత్తురుకండలు గ్రక్కెనక్కటా॥ ౨౧౯.

మ॥ మెలఁతా సేసిన మేలెఱింగినది సుమ్మీయారసాలంబు నీ
వలరింపన్ గరమంటి నీయలఁతఁబాయన్ జేసెఁదోడ్తోడఁగొం
దళుకుందుమ్మెదతెక్కతెమ్మెరలచేతంజాలజవ్వాడుకెం
దలిరుల్ గేలిమెఱుంగుఁదేనియలనిద్దాతావిపూవీవనన్॥ ౨౨౦.

మ॥ తళుకుంబుప్పొడిపన్నెగందవడిపూఁతల్ మై గుబాళింపఁగెం
దలిరుంజందురుకావిదువ్వలువమేనంబూని లేఁదేఁటి ప
చ్చలతాళిన్ విరిమొగ్గముత్తెసరులెంచన్నించె నిచ్చోటఁగం
టెతాంగీతిలకంబుజల్ సొగసువెట్టెన్ నీవుజూడన్ రహిన్॥ ౨౨౧.

గీ॥ ఇదెకనుంగొనుసుదతినీవెదురుకతన । మొనిపెనెల్లెడసంపంగిమొగడగుంపు
లలిచికురవాటునినుగాంచునపుడువెలికిఁ । గ్రమ్మునాతతరోసాగ్నికణములనఁగ॥

చ॥ వనజదళాయతాక్షినిడువాలికచూపులఁజూడవమ్మ నీ
ననిచినయూర్పుగాడ్పువలనంగను నీప్రసవంబు నెంతయున్
వినఁగనఁగానిపల్లవికవృత్తిమెయిన్ గెడగూడి యక్కటా
కనుఁగొననయ్యెవావిలితగన్ మఱి దీనికి వావి లేదొకో॥ ౨౨౩.

మ॥ చనిలీలన్ జెలినీవుకౌఁగిఁటబిగించన్ గోర్కిసంధిల్లఁగా
కొనియామోదముఁజెందునీకురువకక్షోణీరుహంబాత్మ సం
జనితామోదమొకింతయున్ గనకఘాస్వత్వన్ముఖామోదమా
నినినుందొలునిజాళిపైఁగినుకచేనించెన్మరందాశ్రువుల్॥ ౨౨౪.

గీ॥ కలికినీముద్దులేనవ్వుమొలకవలన । నహహయలగొఁగుమాఁకునునలరియబ్జ
బాణునిశిలీముఖంబులపాలుగాఁగ । బరులుమరుశిలీముఖములపాలుగారె॥ ౨౨౫.

క॥ నిరుపమలీలంగనుపం । కరుహేక్షణచంద్రకావిగవిసెనలిడుద
మ్మరునారిబోనపుటికల । కరణిన్ జిగురాకుకప్పఁగలవిరులలరెన్॥ ౨౨౬.

క॥ గగనగములైనపొన్నల్ । చిగురాకులసొగడచాల్ చెలీకనుఁగొంటే
భగణంబుపొలుపుఁదెలుపం । దగుమొగ్గలసద్గణాశ్రితములైతనరెన్ ॥

మ॥ కరమొప్పారఁగఁగుంజముల్ శిఖులపాల్గాఁజేయుచున్ వల్లివా
గురులాడాడఘటించిక్రమ్మక వనక్రోడంబులంబాదపాం

రితాగ్రస్థలపుండరీక వనపున్నాగమ్ములంజైత్రుఁడ
క్కరో కన్గొంటివె బల్ శిలీముఖములన్ గప్పెన్ సమగ్రంబునన్॥ ౨౨౮.

మ॥ తరుణీ కేతకియొప్పెఁగన్గొనుమలి ధ్యానంబులన్నీలకం
ధరమైత్రిన్ దదలంకృతుల్ గొనిపగన్ దన్మత్తదంతావళో
త్కరముల్ క్రుగ్గవిషాగ్నిపాల్బడఁ జేసెనింకన్నమ్మరాదంచున
మ్మరుఁడొక్కమ్మడి నాకుఁ బంపములఁ ద్రెంపన్ముల్లుచందంబునన్॥ ౨౨౯.

క॥ కనకప్రసవసువాసన । లనినన్మొగమెత్తిచూడవళులవెవీనిన్
గనుచెలిచిత్రముకనఁగా । వినఁగా నీపత్రయంబువిడిచినవిబలెన్॥ ౨౩౦.

గీ॥ తరుణులారధృతదోహదాచరణులగుచు । మరునికరములవారలసరణిఁదనరె
యలరుటడిదమ్ములుఘటించుతలిరుసెలుపు। కొలుములనమించెనివెకొన్నికుజములిచట్టు॥

క॥ అనివిన్నవించిప్రమదా । వనవిభవమునున్నుతించివనజాతశరా
సనిరాసనిపీడితయగు । వనితామణితాపమార్పవనరుహనయల్॥ ౨౩౨.

సీ॥ చిదుముఁడీచివురులుమదకోకిలాబల ప్రభునకుఁబల్లవపాణులార
కోయుఁడీతావిపూగుత్తులుసింధురద్గంధవాహికిఁబుష్పగంధులార
వడియుఁడీపూఁదేనెవరగుణీభూతషట్పదునకుమధురసభాషలార
డులుచుఁడీదాడిమీఫలములుశుకసమారోహికిదాడిమోరోజలార
కందకుండఁగ వసివాళ్ళుజెందకుండ । నొగలకుండఁగ నఖరులుదగలకుండ
ననుచురతిరాజపూజనాయత్తచిత్త। కలనఁబుష్పాపచయసముత్కంఠలగుచు॥

రగడ॥ పాలుమాలిన్పపాలసుతవనపాలులిడునులుపాలుడాఁచెను
రాలుపూలసరాలుదెచ్చిమెరాలులేజవరాలు వైచెను
రాకుమారిపరాకుసీవిటరాకుగెందలిరాకుఁగోయఁగ
మాకులేదుసమాకులతరమ్మాకురుచవిరిమాకుడాయఁగ
రామయీయారామఫలమునిశామయంబీరామచిలుకకు
వామనములునవామలకములువామగతిడిగవామయళుకకు
కూళనీకనుకూలమైనచుకూలమీయకకూలద్రొబ్బితి
వేలగ్రొవ్విరివేలబళియీవేళచెలినీవేలగెబ్బితి
పేరుకొనికడుపేరువడితెలిపేరునావిరిపేరుతులువలు
వేలుసేయకవేరుగలకురువేరునకునవ్వేలుచెలువలు
కింకబలునీకింకఁగనుమీకింకరినినీకింకమ్రొక్కెద
వంకగానావంకఁజనుగొరవంకలివెయీవంకడుక్కెద

చతుర్థాశ్వాసము.

జాలమేమినిజాలకమ్ములజాలకమ్ములుజాలముడువవు
మేలమిడశుకమేలబడుచెలిమేలపుంజలమేలవిడువవు
రంగలరసారంగములనారంగములఁజేరంగఁదల్కఁచితి
సంగనాచియనంగవైరమునంగడంగిమనంగఁదలఁచితి
కోరిమరునిలకోరిఁగొట్టు చకోరి నీది లకోరి నాదని
దారిఁగనకనదారిమిగులాఁదారినదిబకదారిబోదని
తాలమెక్కి దెతాలకిటిమికాంతాలపడుపంతాలదానవు
సాలములమొగసాలచెలిమోసాలఁగొనివేసాలమానవు
వాకువినకనవాకులములలవాకుగాఁగొనువాకుమెచ్చెద
నీకుజమ్ములనీకునేనువనీకుసుమములునీకునిచ్చెద
రమ్మసహకారమ్ములకుసుకరమ్మగాఁగిరమ్మువట్టెద
నమ్మవలదుమనమ్ములోఁజలనమ్మచెలినలినమ్ముదొట్టెద
కమ్మకొను మొడికమ్మగానధికమ్ములగుతిలకమ్ములంగన
మమ్ముదూఱకుమమ్మరుచిరతమమ్ములగుకుసుమమ్ములంగన
కోరకములుచకోరలోచనకోరనైకొనికోరకిత్తునె
నారదములేనారయుచునానారచనఁజెన్నార గ్రుత్తునె
కుందనముమాకుందరుణియిదెకుందములుగొనుకుందనేలను
మందగమనయమందగతిరామందమగుకొమ్మందఁజాలను
పట్టితివిచలపట్టియిఁకఁజేపట్టివిడురాపట్టిదొగరులు
గట్టినీపనిగట్టిదానవుగట్టిగానాడిఁగట్టితిగురులు
నాలుగంటిటివాలుగలమరువాలు తెగమరువాలుగట్టెను
డాలుగలవిరిడాలునకునడ్డాలురాజగడాలుబుట్టెను
పాయలమునిరపాయమైనయుపాయమున ననపాయననలును
కోయలరువివెకోయకికచెలికోయననవిలుకోయఁగనలుచు ॥ ౨౩౪.

చ॥ అనివనకేళిఁదేలి లలితాంగులుఘర్మపయఃకణాపనో
దనచణపద్మినీసుమవితాన నవీనమరందబిందు చం
దనఘనవాసనా లసదుదార సమీర కిశోరవార సం
జనితసరోవిహార వికసన్మతులై గుమిగూడియంతటన్ ॥ ౨౩౫.

వార్విహార వర్ణనాదికము.

సీ॥ ఆసమరాళమరాళయానమానయుతంబు సరససారససారసవ్రజంబు

వితతరంగతరంగవిద్ధబద్ధశిలంబుశఫరరాజవిరాజిజలధరంబు
వరరసాలరసాలవాలబాలతటంబుకనదవేలకవేలఘనతరంబు
మధుపరాగపరాగమాధురీధుర్యంబుకలితచక్రకచక్రవిలసనంబు
ప్రాంతపున్నాగసన్నాగరంగరంగ । ఫలితమంజుళహింజుళతిలకతిలక
పతితకురువకకురువకవాసవాస। నాకరంబగునాక్కపద్మాకరంబు॥ ౨౩౬.

క॥ కనిరికనితత్తటంబున । ఘనవిభవములుప్పతిల్లఁగానిలిచి వినూ
తనవిహారణకరణవినో । దనలీలాలాలసలయితద్దయుఁబ్రీతిన్॥ ౨౩౭.

సీ॥ మకరందతుందిలవికసత్కవాలంబుసలిలమండితకమండలువుగాఁగ
సమలాగ్రసంచరద్భ్రమరికానివహంబు కరముపైరుద్రాక్షసరముగాఁగ
దటభూజవిగళితోత్కటజీర్ణపర్ణముల్ చారుకాషాయవస్త్రములుగాఁగ
సరజసాతివిశాలశైవాలజాలంబుకుటిలసంకటజటాపటలిగాఁగ
బాలఁతినాఁటివిలాసంబుఁబూనఁదలఁచి। సరసియిభ్భంగిమౌనివేషంబుఁదాల్చి
తసముసలుపంగఁబూనెనోయిపుడటంచుఁ। జెలువలూహించితమలోనఁజెలువమంది॥

చ॥ తొడవులుదీసి క్రొమ్మెఱుఁగుదువ్వలువల్లడవేసి జిల్గుపా
వడలాగిఁగట్టి మేలి నిడువాలికకొమ్ములువట్టియుద్ధులే
ర్పడఁగవగూడి యల్లపలరాయనిక్రొవ్విరిబోఁడికేని ప్రాఁ
బడనియొయారివారకనుపట్టఁగొలంకునఁజేరిరెంతయున్॥ ౨౩౯.

వ॥ ఇట్లు జేరితమలోన॥ ౨౪౦.

మ॥ పలుకుందొయ్యలిదంతియాటఁదెలిపెన్ చాలాకనుంగొంటెయీ
కలహంసంబెలదమ్మిఁదున్మతటివక్త్రంబంటుపుష్పాళ్యక్రొం
దళుకుంసిబ్బెముచెక్కలంబడుమరందంబుల్ మదంబంఘ్రిల
న్నలువొతామరనూలుబారిగరదన్నాళద్వయీచంచువై॥ ౨౪౧.

మ॥ కవితాలీలల సంచరించుమనలంగట్టావిచారింపలే
కవితాభంగమునొందఁజేసెనీడయీకంజాకరంబంచునుస్రి
క్కవితావృత్తములౌచుమిత్రగతియేకాంక్షించియీచక్రవా
కవితానమ్ములుపీనిసెచ్చెలులువేడ్కల్మిఁజఁగన్గొంటిరే॥ ౨౪౨.

గీ॥ పద్మసంతతిమెడఁగట్టుపాలపూస । పేరులోయనరాయంచపిలుకగములు
పంకజాకరసీమఁగన్పట్టెఁగంటె । కోకజిత్వరపృథులవక్షోజయుగళ॥ ౨౪౩.

వ॥ అనుచు వర్ణించుచు॥ ౨౪౪.

మ॥ ముదితల్గొందఱు కెంపుటా బుటకొమ్ములొప్పనియేతేరనీ

టదళత్పంకజనేత్రయో ర్తుతననీడన్ జూచియాకారణం
చుదలిర్పన్ జెలియెవ్వతో పగలుపంజుల్ మించ నేతెంచెనే
నిదిగో దానిజయింతునంచుదుమికెన్ హేళావతుల్ నవ్వఁగన్॥ ౨౮౫.

సీ॥ వెలఁతలలో నెల్ల ములుసూపఁగాఁజాలునిలువీఁతనీపద్మినీలలామ
తరుణులలో నెల్ల సరసురాల్ దలక్రింపగానీఁదనీకూర్మికన్నెమిన్న
యింతులలో నెల్ల నెదురెక్కుడనమించుజునుఁగుటీఁతలకునీచోరబుదుత
కోమలలో నెల్ల నెక్కుడుచూపుఁదేలిపల్మలునీఁదనీహంసమందయాన
యనుచుఁగొంవఱఁజెలులఁ బేర్కొనుచుఁగనుచు।ననుచుబెనుకువనుద్దులఁబెనుచుకొను
చు। నీరజాకరసీమనిర్నిద్రగతుల। మచ్చికలుదోఁపరయమునఁజొచ్చియచట॥ ౨౮౬.

సీ॥ ఘనతరాలకతమ్మిఁగైకొంటివదియేమిసుదతిపద్మంబునాసొమ్మగాదె
కలకంఠిజలమాఁగినిలిచినావదియేమి బిబ్బోకవతివనప్రియనుగానె
అనిమిషాక్షిమణుంగుటాటలాడెదవేమెపడఁతుకనేచోరబుదుతగానె
రాజకాంతరథాంగరాజిఁదోలెదవేమె యరిభంగమతివయర్థాంబకాదె
యనుచునాకదిక్కుఁజేరిలావుననుమీఱి। కొమ్మఁదగబూనియడుపాళిఁగోర్కినాని
చలముదొరలంగనాడుచెన్నెలులఁగదిసి।సఖులుసరసతజలకేళిసల్పిరపుడు॥ ౨౮౭.

ఉ॥ వారణయానయొక్కతెయవారణవారణకేళినాక్కరం
భోరువుముంచికొమ్మనసమున్నతిఁబట్టినఁబుష్కరంబునన్
ఘోరముగాఁగనేయబలుగోరకబంధముఁబట్టియొక్కకం
ఠీరవమధ్యదానికిఘటించెభయంబదిసన్నుతింపఁగన్॥ ౨౮౮.

శా॥ చాలుగబారుదీరుకనశార్ఙ్గశరాశరశార్ఙ్గపాణులన్
బాళికలందుముంచిచలపాదితనంబునఁబోరనారకీ
లాలముగంటిలేకవెడలెన్ దొడఁగెన్ మఱివారిమేనులన్
జాలఁగవింతజీవనముజాలినశింపమివింతయెంతకున్॥ ౨౮౯.

మ॥ వనితల్గాంధ్వలుబారుదీరుకశరవాశ్రితంబులన్మంచఁబే
ర్కొనివారిన్ మఱికొంవఱచ్చుతరవారుల్ బూనినొప్పింపఁద
త్తనుజాలంబులగుంకుమంపుమయిపూఁతల్ జాఱికన్పట్టెఁద
ద్ఘనఘాతంబులఁబారురక్తములచందంబందిసాంద్రద్యుతిన్॥ ౨౯౦.

మ॥ నసువుంగోరికలెచ్చఁగా హరివలగ్నల్ వెంబడించన్ జల
మ్మునదంతావళయానగ్రుంకబలితంపున్నిత్యదానంబునం
దినయిందిందిరనీలకైశికలుసెందేయేగికాకారమే

లునకుం జేరినవారలాపదలకున్ లోనౌచు రేయక్కటా॥ ౨౫౧.

చ॥ వనితయొకర్తు గ్రుమ్మరుచు వారి నిజోరసిజానుబింబముల్
గనిచను గొండలం జెలియ గంటి మెయొచ్చటనైనఁ జూడుమీ
యననవునిట్టి వానిసఖి యారయ మెన్నడు వీనిమూలమం
దెనయఁగఁ జాలువానితపమెచ్చని నెచ్చెలి నవ్వఁ గేరుచున్॥ ౨౫౨.

చ॥ చికిలికిరీటి పచ్చపని చిమ్మనగ్రోవినిచంటనాని పూ
నికనొకగోలసీటఁ దనసీడఁ గనుంగొని చేరి నెచ్చెలిన్
సకిగనుఁ గొంటె కొండలకు సన్నలు సేయు వెడంగు నంచుఁ దా
వికవికనవ్వ నవ్వె నదివెంగలి యంచు వయస్యఁ గేరుచున్॥ ౨౫౩.

చ॥ వెలికిలనీఁదు నొక్కయలివేణి చనుంగవ కుంకుమంపుమే
ల్కలపము జాఱి గోటి మొనఁ గాఁడిన రేకలఁ గాననయ్యెను
జ్జ్వలనిశితాంకుశక్షతులవన్నియఁ జాలమెఱుంగు దేఱు పూ
విలుతుని వెక్కసంపుఁ గరివేల్ప్రికపుఁ గుంభయుగంబు చాడ్పునన్॥ ౨౫౪.

సీ॥ రాకేందువదనయుఁ గోకస్తనియుఁ గూడ ఘనతమోనిభవేణి కడకు నొత్తె
నహిరోమరేఖయు హంసవాణియుఁ గూడ నీలకంధరకైశ్యదోలి యాడెఁ
గంజగంధియు భృంగకచయుఁ గూడ సువర్ణకలికోపమాంగి చీకాకు పఱచెఁ
బృథులరంభోరువు బిసబాహయును గూడ నవ్యాజగజయాన నడచి గెలిచె
నతులితాంగబలంబుల నలరుకతన। నిద్దతిద్దతి కొకరొకరు కేరుపడుచుఁ
గాంతతరనీరజాకరాభ్యంతరమున। వేడుకలు చెల్లఁ జల్లుఁబోరాడునపుడు॥

సీ॥ ఒకసరోరుహపాణి నొకసవ్యబిసబాహ యొలమిఁ గైకొనినిలువీఁతయీఁదె
నొకహంసగామిని నొకవీచికావళిబాదివిజెగ్గలకుండఁ బారలియీఁదె
నొకశిలీముఖవేణి నొకయుత్పలేక్షణ పైమంచవెలకిలఁ బడుచునీఁదె
నొకకోకవక్షోజ నొకజలభ్రమనాభి దేలించిపరబిరఁ దిరిగియీఁదె
కమలనాళమరాళరంగత్తరంగ। భృంగనీలాంబుజాతరథాంగనికర
గురుతరావర్తవిభ్రమమరసిసరసి। సరసజలకేళికాసముత్కంఠలగుచు॥

సీ॥ ఘనవేణియదె తరంగములకుబ్బుఘటించెనిదె గిరిస్తని నీళ్ళుకదిసికలఁ చెఁ
గలవాణియదె యంచకదుపుఁ జైకొనితోలెఁ గమలాక్షియిదె పద్మకళికఁ బూనెఁ
బద్మినియదె గ్రుంకి పైకినిల్చుకదేలెఁ బ్రమదాళియిదె మధుప్రతతి కేగె
లతకూనయదె దరుల్బట్టి పాఱెఁకఁ గసాగెనిదె ముద్దియ పరాగమెత్తినిలిచె
నొకసరసురాలొకసుగంధియొకకళావ। తియొకమోహనాకారయొక్కయిగురాకు

బోఁడియొకయొసపరివన్నెలాఁడియొక్క । బిసభుజయొకవిభ్రమవతిఁబెరసికొలుచు ॥

సీ॥ మనచక్రకుచయంచునన్నెగ్రమ్మియమృతంబువెడలించెనీతమోవేణినాడిసి
మనహేమగంధిగమ్మనముంచిగెలిచెనీగంధపుష్పంధయకైశ్యఁగదిసి.
మనమేఘకచమించుఁజెనఁబ్రజీవనచయంజెడలించెనీహంసయానఁగదిమి
మనసింహమధ్యగోరనెబూనుకొనికబంధమువాపెనీగజగమనఁబోదివి
రాజముఖులారవరముఖాంభోజలార । చారుబిసబాహులారరంభోరులార
కందఁగానేలముడుఁగుచుఁగుందనేల । కళ్లగానేలతలవంపుగొళ్లలేల ॥

క॥ అనిపలికిమఱలఁబురికొ । ల్పునతాంగులతోడఁగూడిపొదలెడుదమినా
వనజాస్యలుగ్రమ్మఱఁబురి । కొనివిహరించిరిమనంబుకోర్కిఁదలిర్పన్ ॥ ౨౪౯.

మ॥ ఇవ్విధంబున జలకేళిఁదేలిచాలించిన ॥ ౨౫౦.

చ॥ మొనసిశిలీముఖప్రతతిముంచినపద్మిని శార్ఙ్గవిస్ఫుర
ద్ఘనశరఘట్టనన్నొగలఁదద్దళముల్ విరియించినారమిం
కనిచటభంగమొందికలఁగంబడియుండెడువీనినొంపఁగా
ననుచితమంచునోవెడలిరబ్జముఖుల్ మహోన్నతిన్ ॥ ౨౫౧.

సీ॥ విసముమైనిలుపుటవసముగాదనుచునోతడియొత్తులనుమేనుతళ్కుదుడిచి
కపటముల్దొల్చుటఘనముగాదనుచునోతడిసినపావడల్ సడలఁదన్ని
అప్పదీరెనుభోగమొప్పనింకనుచునోవలిపెంపుఁజలువదువ్వలువలూని
ఘనరసంబొదలనునుపరాదనుచునోకురులార్చికొప్పులుగుమురుపఱచి
మంచికప్పురంపుగీరునామములుదీర్చి । పొదలునెత్తావిసంపంగిపూలుదుఱిమి
చొక్కతరమైనగోవకస్తూరియలఁది । యలఘుతరమైనమణిభూషలలవరించి ॥

గీ॥ వలసివల్లమిమునుమున్నసలిలకేళిఁ । దేలిచాలించివరసరస్తీరభూమి
నాత్మకింపనిశ్శృంగారమవధరించి । తలఁకుసీమంతినీలతాతన్విఁజేరి ॥ ౨౫౩.

గీ॥ కొమ్మనెమ్మదివలవంతగ్రమ్మనీకుఁ । గోర్కిఁదీరసద్భక్తికుదురుకొల్పి
కమ్మవిలుకానిపూజింతమమ్మయనుచు । నబ్జసాయకపూజనాయత్తలగుచు ॥

మనోజపూజాభివర్ణనము.

మ॥ వలపుంగ్రొవ్విరిసీటిదియేటిదరిఁజల్వల్లల్లులేఁబొన్నగు
న్నలనీడన్ బోదిగొన్నమల్లియలక్రిందన్ గప్రపున్నద్దియన్
దళుకుస్ఫటికపుఁగిటేకునన్మరునిఁదత్కాంతన్ దదీయాప్తబం
ధులఁజంద్రాదులవ్రాసి క్రొంబదనుకస్తూరిన్మదంబొప్పఁగన్ ॥ ౨౫౪.

మ॥ గరుదంచద్గుణగంధిలాయుధపద్ధంధర్వసద్వాసనా

తురగస్యందనమాధురీ పరిలసత్కోదండసంకల్పధు
గ్వరతల్పస్థలకామినీ నయనముక్తారత్నతూణీరస
ద్వరలాభంబొసఁగూర్పమీచెలికి నిర్వ్యాజప్రభావోన్నతిన్॥ ౨౬౬.

సీ॥ శారికానాసీరజవనఘోటీకృతాంబుజమిత్రునకునీకు మోడ్పుఁగేలు
కీరవాజివిహారజారీకృతాదిమబ్రహ్మచారికినీకుఁబ్రార్థనంబు
ధిక్కృతశ్రీకంఠకుక్కుటీకృతనాకవాస్తవ్యునకునీకువందనంబు
కమనభీకరబాహకామితాత్మతనూభవాకృతబ్రహ్మకునీకువినతి
జటిలకుటిలాలకాకారసదయహృదయ। దీప్రతరకీలికీలేంధనప్రతాప
సూనచాపనమస్కృతుల్ వేనవేలు। పుంశ్చలీకృతతారకాపునకునీకు॥ ౨౬౭.

మ॥ కమలాగర్భసుధాపయోధినవరాకాచంద్రకందర్ప నీ
సమలెవ్వారునులేమిమాకుఁదెలిసెన్ సర్వంసహానంవివి
క్రమసంచారగరిష్ఠులన్ హరిహరబ్రహ్మామరశ్రేష్ఠులన్
సుమనశ్చాపముఁబూనినారిదవులన్మాలోఁగల్పిబంధించుటన్॥ ౨౬౮.

సీ॥ చేతికిఁజిక్కనిచికిలికొమ్మెన్నఁజూపులెవ్వానితూపులై నివ్వటిల్లు
నిలువఁబట్టఁగరానిమలయమందసమీరమెవ్వానిదంతియైయేఁపుఁజూపుఁ
జూడ్కికిఁగనరాకసొబగొందునెమ్మనంబెవ్వానిశయనమైయింపొనర్చుఁ
జెప్పినట్టేరికిఁజేయనిజవ్వనంబెవ్వానిభృత్యుఁడైయొలమినిలుచుఁ
గంటిమొనపనిగాయముల్ గాంచిసారగు। ధరణినెవ్వానియసిధారవిరహిలోక
మిట్టినినువంటిజోదునకెవ్వరీడు। కాముకప్రార్థితకృతపూజమోమనోజ॥ ౨౬౯.

సీ॥ నలువనీమొనతూపునకుడాకారముజొచ్చివాబల్మినాకమాటవాసిఁగనియెఁ
బశుపతినీమామపాదమూదలఁదాల్చియేలమిమైఁదనయిల్లునిలుపుకొనియె
జలరుహోదరుఁడునీసఖునామమువహించిపెంపొందుసిరినిల్వఁజేరుఁగనియెఁ
దమిపులోమవిరోధిశావకసమయజ్ఞుఁడైయతిప్రమదాప్తినతిశయిల్లె
నున్నజనములనికవేటెయెన్ననేల। సాయకార్జితనిఖిలజేగీయమాన
జయరమాకామినీకేళిసదనకదన। పదనతసమస్తవిటవిటీవదనమదన॥

క॥ అనిప్రార్థింపుచుసహకా। రనవ్యమధుజిద్వచనతిరస్కృతశుకులై
నినదన్యక్కృతపికులై। యనుఁగుఁజెలుల్ దన్నుఁజేరియాదరమొదవన్॥

సీ॥ నునుగప్పుఁగొప్పవాసనగుప్పమలయమారుతమహారథునకుమ్రొక్కవమ్మ
కలికితీయనిముద్దుఁబలుకుచెచ్చెరఁగుల్కఁజిలుకసాదినినుతిసేయవమ్మ
నఖరుచుల్ విరివసంతములాడమత్తాళిసిగుణునిఁబ్రదక్షిణించవమ్మ

తటివిస్ఫురన్నవకలువతేకులనీననైనయల్లుపైదృష్టి నిలుపవమ్మ
వఱలుభవదీయమానసవాంఛితంబు । సంఘటింపంగ జలజాతసాయకునకు
హృదయసీరేరుహమునసమర్పింపవమ్మ। సాంద్రనిస్తంద్రసుచిపూర్ణచంద్రవదన॥ ౨౭౨.

క॥ అనివిన్నవింపనెమ్మన। మునఁగదులజ్జాభయములుమొనపఁగ నీష
ద్వినతాననసీరజయై । మనసిజునకుమ్రొక్కిమఱియు మదిబెగడొందన్॥

ఉ॥ తమ్ములమూఁగునంచలరుతమ్ములకున్ మగతేఁటిమేటిగీ
తమ్ములకున్ శుకాళిలపితమ్ములకున్ మృదువాతపోతజా
తమ్ములకున్ బికీలసితమ్ములకున్ భయమంచుచున్ నిశాం
తమ్ములతాంగిసేరిస్థతతమ్ములతాంతశరార్తిఁదాంతయై ॥ ౨౭౪.

{ విమల తనపుత్రియగుసీమంతిని విరహిణియగుటఁదెలి
సి తనసఖియగు చిత్రరేఖందలంప నది యేతెంచుట. }

సీ॥ తాళవృంతానిలోత్తాలవేదనకోడితాళకమిగులఁగాంతాళపడుచు
సారసారభసంఘసారచర్చలఁజేయుసారసాననలవేసారివినుచుఁ
గాయత్రితాబ్జినికాయముల్గనుఁగొనికాయజుఁడింకఁజేకాయఁడనుచుఁ
గల్పభూజలతాంతకల్పతల్లవతల్పకల్పనవిగళితాకల్పయగుచు
సన్నయెలుఁగనిచెలిచూచిసన్నగిలుచు । విన్ననైయున్నఁదద్వార్తవిన్నదగుచు
విమలకమలాయతేక్షణవిమలవచ్చి । పట్టియక్కునముద్దులపట్టిఁజేర్చి ॥౨౭౫.

క॥ నాయమ్మయిటులఁబొగులఁగ । నాయమ్మగుసేభవన్మనఃకామనమా
కీయెడఁదెలుపంగా రా । దే యనినెచ్చెలులఁజూడఁదెలిపిరివారల్॥

క॥ మునుమీయానతిసీమం । తినితోడనిదాఘమునవనీవాటికకై
చనిమేముసుమాపచయం । బొనరింపుచువేడ్కమెఱయనుండెడువేళన్ ॥

సీ॥ మరునిసోయగముపేమఱునిందనొందించుకొమరువాఁడొక్కరాకొమరుఁడచట
మఱుఁగుఁబూఁబొదలఁగ్రుమ్మరుగుళుచ్ఛపుఁదావితఱుగుఁగైకొనుచలతఱుగుగాలి
మెదలిఘుమ్మనెడుతుమ్మెదలింపుమైఁద్రొక్కికదలింపుకపురంపుఁగదలినీడఁ
జెలువమెచ్చఁగనున్నఁజెలువనాఁటినపేర్మిఁగలువతేకులచాలుఁగెలువఁజూచె
నాఁడుమొదలుగఁజెలులఁబోనాడునువిద। యామినియటన్నఘులుకదాయామనయన
కనచుడుస్వామిఁగడురోసికనదునాతి। యున్నతోరోజగతియిదియున్నరూపు॥ ౨౭౮.

చ॥ అనవుడువారికిట్లనియె నా విమలా విమలాంగి కోమ్మ నే
మనఁగలదాన నానరవరాత్మజువంశమునూరుఁజేరుఁ జెం
పునువినకేగుదెంబలిరిమోసమువచ్చెను చిత్రరేఖయుం

డిన నిపుడింతయుం దెలియనేరకవచ్చునె వంతహెచ్చునే ॥ ౨౯.
రాదయ్యేఁబోయితడయుట । కేదినిమిత్తంబొ తెలియదేమియునని త
న్నాదేవిదలఁపన్నతతి । నాపరమునఁజిత్రరేఖయుటకే తెంచెౕ॥ ౩౦.

ఆశ్వాసాంతము.

శా॥ క్రుధ్యన్మత్తవిరోధిజిత్తదళనస్ఫూర్జత్ప్రకారానతా
రాధ్యప్రోన్నతభాగనిర్మితసువర్ష స్వర్ణపాంచాలికా
బుధ్యాపాదకసేవనాగతసురస్ఫూర్జత్కణీకుంభభా
జ్యధ్యైయోధ్యసరోజరాగమయహర్మ్యప్రస్ఫురత్ఖేలనా ॥ ౧.

క॥ చరణానతజనభరణా । భరణాన్మఘుజప్రతాపబలవికచరణా
చరణాత్తవిమతవరణా । వరణామోదితసుపర్వవరమునిచరణా॥ ౨.

మాలిని॥ జటిలసవనరక్షాదక్షకోదండదీక్షా
త్రుటితగిరిశచాపారూఢబాహుప్రతాపా
చటులనిశితబాణాకృష్యమాణిక్యతూణా
పటిమహతనిరోధాపాదనోద్యద్విరాధా ॥ ౩

గద్యము.

ఇది శ్రీరామచంద్ర చరణారవింద మిళిందాయ
మానమానససకలశాస్త్రార్థవిదిరంసప్పిడిమర్తి
పద్మనాభాధ్వరివతంసకృపాభూషణ
పర్వతరాజతనయ వేంకటపతివిర
చితంబైన చంద్రాంగదచరి
త్రంబనుమహాప్రబంధం
బునందుఁజతుర్థా
శ్వాసము.

❊

శ్రీ శ్రీధరాయనమః.

చంద్రాంగదచరిత్రము.

పంచమాశ్వాసము.

క॥ శ్రీమహితనూజనాయక । సాముద్రమదాపహారిసాయకసుమనో
భూమీధరకార్ముకభృ। ద్భామానుతదివ్యనామ దశరథరామా॥ ౧.

వ॥ అవధరింపుము తదనంతర కథాక్రమంబెట్టిదనిన నట్లుచిత్రరేఖ నిజనగరంబు సొత్తెంచి ॥ ౨.

క॥ మచ్చికఁదన్నునెమకొను । నెచ్చెలులనుజూచియేమినెవ్వగమిమ్ముం
గ్రుచ్చినకైవడినున్నా । రచ్చెరువని చిత్రరేఖ యడిగినవారల్ ॥ ౩.

గీ॥ పూసగ్రుచ్చినట్లుపువుఁబోఁడివృత్తాంత। మెఱుకపడఁగఁదెలిపియిందుకిప్ప
డింపుముఖులువెనకముందఱఁగానక । కుందియున్నవారుకువలయాక్షి ॥

చ॥ అనవుడునెమ్మదిన్నిగులహర్షముఁజెందియెఱుంగనట్టుల
జ్జనపతిదేవిఁజేరిమగనిచయ్యన నాయమచే సమస్తముం
వినుచుమహాద్భుతాకలన నివ్వెఱచేనటియించి తన్మనం
బునఁగలచింతకొంతతెగ మోదమునం బలికెం మహోన్నతిం॥ ౫.

నిషధన్విరహమునఁగుందునొక రాకొమరు వర్ణించి వాని చిత్రఫలకమును చిత్రరేఖ యొసంగుట.

మ॥ సకియా నే భవదీయశాసనముచే సర్వక్షమానాథులం
మకరాంకప్రతిమానరూపుల నిలింపగ్రామణీభోగభా
గ్యకళారూఢుల వ్రాసితెచ్చుతఱి నాహా నైషధక్ష్మాతలాం
తికసీమన్గనుఁగొంటి నొక్కవనమెంతేవేడ్కఁదీపింపఁగం॥ ౬.

వ॥ కనుంగొని ॥ ౭.

క॥ ఇంపుననేఁడిటునిలిచి యి । దంపురభూవరకుమారదర్శనమున్నా
వింపుదునని యచ్చటవిహ । రింపుచుఁబరికింపనొక్కక్రేవం దేవా॥ ౮.

సీ॥ వదనప్రభాసరోవరనీలతటులునా డంబైనబవరిగడ్డంబువాఁడు
కమలావధూటిచొక్కపుటెదురిండ్లునా నాయితంబగుగన్నుఁదోయివాఁడు
వలతేఁడునవలాలవలపుటేటికినిడ్డయొడ్డుకైవడినొప్పునురమువాఁడు

తారుణ్యసంవాసతనుసౌధకనకకుంభములనామించునంసములవాఁడు
బాగయినవాఁడుమరుమామబాగువాఁడు। మేలయినవాఁడుభూచక్రమేలువాఁడు। పెం
పుఁగలవాఁడుపగతురఁజంపువాఁడు। కొమరుఁగలవాఁడుపుడమిరాకొమరుఁడొకఁడు॥

మ॥ చిగురుంజొంపపుగుజ్జుమామిడికడన్ జిన్నారిపొన్నారి లే
జిగిసంపంగిబెడంగుపూవుఁజవికన్ జెంగల్వపూఁబాన్పునన్
దగమైఁజేర్చినచెల్మికానితొడమీఁదన్ దార్చుకెంగేలిపై
వగఁగన్పట్టఁగఁజెక్కుఁజేర్చిమదనవ్యాలీఢచిత్తంబునన్ ॥ ౯.

క॥ రారాయనుచున్ దనసో। రారా పిలిచి మదనశరహతినీమే నా
రా రాపడెననుచున్ దా। రారాజనిభాస్యనన్వడయుటెన్నఁడొకో॥ ౧౦.

ఉ॥ చక్కెరవింటిబోయయొకసక్కెములన్నియుఁదెల్పిమ్రొక్కినన్
గ్రక్కునలేవనెత్తిబిగికౌఁగిటఁజేరిచిముద్దుబెట్టి నీ
వక్కటనాకుఁగా సుమశరాసనుక్రొవ్విరియంపకోలలన్
జిక్కితివంచుమేనిమిరిచేడియయెన్నఁడుగారవించునో॥ ౧౧.

చ॥ ఇటువలెమచ్చరించుహృదయేశయుఁదైనలతాంతధన్వికొ
క్కటఁగడువెక్కసంబడరఁగా నునువట్రువయబ్బురంపులేఁ
జిటిపొటిసిబ్బెపుందళుకుఁజిక్కనిచక్కనిగుబ్బచన్నులన్
దిటముగఁగౌఁగిలించిసుదతీమణినాపగదీర్చుటెన్నఁడో ॥ ౧౨.

చ॥ వెడవిలుకానిపూసరుడువ్రేటులచేగెలనాటిదప్పిచేఁ
బడలితినింకజంకునడపన్ బనిలేదధరామృతంబుగ్రు
క్కెఁడువెసనిచ్చిడప్పియడఁగించిచెలీననుఁబ్రోవుమంచునే
వడిదయబుట్టనాడసతివాతెఱఁగ్రోలఁగనిచ్చుటెన్నఁడో॥ ౧౩.

సీ॥ కొసరికొమ్మనుచుఁజక్కసగంబుఁగొఱికిన తెలనాకుమడుపువాతెఱనుజాపి
అడియాసఁగొలిపినాకదియీకగికురింపవలుకకసేనునవ్వలఁగఁబారల
నలయించితిట్టిచెక్కిలిగొట్టిరాకొట్టిబలిమిమైఁబట్టితమ్మలముఁబెట్టి
మొనపంటనూనికెమ్మోవితేనియనానిగబ్బిగుబ్బలనొత్తికౌఁగిలించి
యలుక నీకేలరా యేలరా యటంచు। నవ్వి నవ్వించి మరునిదుండగము లెంచి
మనసుఁగరఁగించి మన్నించి మమతఁబెంచి। యింతిమైకొనికూడుటయెన్నఁడొక్కొ।

వ॥ అనిమఱియును ॥ ౧౫.

ఉ॥ ఎంతయువెచ్చనూర్చుచురహింపఁగఁజిత్రపటంబునందు నీ
మంతినివ్రాయువ్రాసి పలుమాఱునుదప్పకకాంచుఁగాంచి తా

కంతరవీథిఁ బాయనితదాకృతికిన్ సరిజూచుఁ జూచి తన్
జెంత నెవా్రియు వా్రసి బళి చేడియ యీడగు నీకు నాకనున్॥ ౧౬.

ఉ॥ ఏలవె నన్ను నీయలుకయేల వెలందియనుంగుఁ బచ్చబా
బాలవె డాడి రాఁడొడఁగొబాల వెడంగె మరుండు వానిచేఁ
గూలవె ప్రాణముల్ ధరణిఁ గూళవె కావె యుపేక్షఁ జేసినన్
జాలవె సన్నినున్ బొదువఁ జాలవె పాపములింతిరో యనున్॥ ౧౭.

చ॥ నిగనిగలీను కుందనపు నిగ్గులవట్రువ పుట్టులింగముల్
జిగిబిగిగల్గు గుసీతళుకు సిబ్బెపుగుబ్బలటంచు మొ్రక్కఁగాఁ
దగనటు జేరినా మనసు దక్క జెనంగితి మొ్రక్కవచ్చునన్
నగరను దోఁచుకొన్న గతి నాయమె నీకు మృగేక్షణాయనున్॥ ౧౮

సీ॥ చలిఁబాసి వత్తిల్లుసమయమౌ నిది చేర్చి కలకంఠకంఠిరో పలుకరాదె
యలరారు తమిఁ జెంచునవసరంబిది పాటలామోద యామోదమందరాదె
తాపంబు హరియింపఁదగు వేళయిది బర్హిణవేణిరో నటనఁ గావింపరాదె
కలఁగిన జీవనంబలరించు తఱియిది బిసరుహానన తెల్వి నెనసఁగరాదె
పనికిమాలిన లజ్జ యీపాటి చాలుఁ। బదరి మదనుండు చూరఁబారిపదను మోవఁ। గులుకుఁ గ్రొవ్వాడి చిగురాకుఁ గుఱుచపిడెము। కొలఁదిఁ గ్రుమ్మినఁ దాళుకోఁగలనె యనుచు॥

వ॥ ఇవ్విధంబున మోహావేశంబునఁ బలవింపుచు నయనబాష్పధారాతిరోహితదర్శనుండై చెలికానితో నిట్టులనియె॥ ౨౦.

సీ॥ కనుఁగొంద మే కాంత కమనీయతర కుంతలములఁ బోల్ భృంగజాలముల సొబగు। లరసివత్తమె రామయభిరామకరతామరసము బోల్ మరునినారసముతళుకు। వీక్షింతమే సారసేక్షణకుచకోరకములఁ బోల్ చక్రనాకముల బెడఁగుఁ। బోయి చూతమె బాలభుజమూలరుచి మోలగములఁ బోల్ సుమపరాగముల మెఱుఁగు। లనుచు ననుచుఁ గోర్కులఁ జాలఁ బెనుచుకొనుచు। మనుపననుపమాతనువహ్ని వెనుపుజొనుపు। కొలఁకుఁ గెలఁకుల తేనియఁ జిలుకుఁ గులుకు। గుమురుపూఁదీవియలఁ జూడఁ గోరి విభుఁడు॥ ౨౧.

క॥ వెడవెడఁ బోడుమెడుయార్పుం। దడదుములగములు విరులగనితోడిబడఁ బైపై
బడఁ దివిరెదుఁ దమ్మిదలని। జడియుచు లతికాగృహంబుఁ జయ్యన వెడలెన్॥

క॥ అంతలతాంతనిశాంతా। భ్యంతరమున కేగి చిత్రపటమున్ గొని నే
జెంతేర యమునవచ్చితిఁ। గాంతాతిలకంబ నిన్నుఁ గనుఁగొను వేడ్కన్

మ॥ ఇదెయీచిత్రపటంబుఁ జూడుము చెలీ యింతెంత యున్నించు న
మ్మదనాకారు గభీరు సారగుణసంభారున్ మహాదారుఁ జం

చదపాంగాకలనాపసారితసుధీసందోహదైన్యప్రచా
ర దయాస్మేరముఖారవిందజితతారాధారుని న్నావుడున్‌॥ ౨౪.
క॥ తామసమిఁక నేటికిమీ। సీమంతినిసముఖమునకుఁ జెలి వేచని యెం
తే ముద మొదవఁ జూపుము। నా, మేలనిచిత్రరేఖనైపుణి మెఱయన్‌॥ ౨౫.

చిత్తరువుంజూచి సీమంతిని పరితపింపననునయించుట.

మ॥ చెలిమిన్‌ జిత్రపటంబుఁ జూపుటయు నా సీమంతినీకాంత యం
త లతాంతాయుధకుంతసంతతి నితాంతావ్యాకులస్వాంతయై
వలపున్‌ గోరికసిగ్గుసాధ్వసముభావంబంచుఁ దోఁ ద్రోఁపుచే
సొలయంగాఁ బులకించు నెంచుఁ దలవంచున్‌ బ్రీతి నెంతేఁ దగన్‌ ॥ ౨౬.
సీ॥ పటచిత్రితాకారపతిరేఖ కనుడాయ విప్పు తెప్పల చేత నప్పళించె
నప్పళింపఁగ నీకగప్పనఁగను దోయి నలమిపైఁ బడ లజ్జ యడ్డకట్టె
నడ్డకట్టఁగ నీకనలకేకరాక్షులు వెడలజ్జపారఁ జించి వెడలఁ బాతె
వెడలఁ బాఱఁగ నీక వడిఁ గేకరాక్షులఁ గన్నీటి వెల్లువ గప్పుకొనియెఁ
గప్పఁగన్నీటి వెల్లువ కడకుఁ దేలు। మొలకచూపులు నాఁగఁ జెక్కుల రహించెఁ
బులకలిరువంకరతికంతులలుక నేయ। మొనపు మొనముల్కులనఁగ నవ్వనితకపుడు ॥
క॥ ఏవంవిధఘనసాత్త్విక। భావావృతి నాలతాంగి భావోదితల
జ్జావనతాననసీరజ। యై వసివాడంగఁ జెలులు హాసనోన్ముఖులై ॥ ౨౭.
సీ॥ మనబోఁటికి నిహితంబా నరింపఁదగునట్టి నిఖిలవిశ్వంభరానేత యితఁడు
విమలాత్మజాసమాహామికఁ బోకార్చిన పరమలావణ్యసంపన్నుఁడితఁడు
సీమంతినీమనస్సీమ నేల్బడి సేయు భావమానతనూవిలాసుఁడితఁ
డాగిరి స్తనిభాస్వదతనుప్రతాపంబు సమకూర్చు రాజన్యచంద్రుఁడితఁడు
చూడ రేయంచుఁ దమలోనఁ గూడికూడి। నర్మఘటనా చమత్కారిమర్మభేది
వచనమాధుర్యధుర్యతాహార్యరచనఁ। గదిసి గజ్జలకోలలుగ దిరినటుల॥
సీ॥ భావించి తప్పక పలుమాఱుఁ జూచినధనువున కెంతయు దృష్టి తాఁకుననియొ
దట్టంపుమరుకాఁక నిట్టూర్పు సోఁకినఁ జక్కని పతిమేను బాక్కుననియొ
కందర్పుబారికగ్గము సేయునని నాథుఁ గట్టిగాఁ దలఁ జేయిఁ జెట్టుమనియొ
తాలిమిఁ దూలించి తలకెక్కవలపిష్టజీవితేశ్వరనిరీక్షింపుమనియొ
జిగిబిగి యొయారిబిత్తరిచికిలితళుకుఁ। గులుకు క్రొవ్వాఁడి మొనయోర జళుకుజళుకు
సొగసునిడువాలుఁజూపులఁ జూచిచూచి। యవనతాననయగుటసారంగనయన ॥
సీ॥ ఉడికించు నిజనాథునురముఁ గ్రుమ్మి పగుల్పఁ గులుకుగుబ్బలతోడఁ దెలుపుకొఱకొ

నీకాంతుఁబాయని నెలఁతోపైఁ దెంపునమదినున్న మరుని వాల్ వెదకుకొ అకొ
నీయందుహృదయమానిలిచిన నావిభుఁడొలఁగనంపితివంచుదూఱుకొ అకొ
యితనిఁదెచ్చిన కాంతకెచ్చు మెచ్చేసఁగఁగానురుహార మొకటి నేర్పఱచుకొ అకొ
కట్టుమటనిలిచినీకు సాక్షాత్కరించు । నంగసంభవనిభునినీప్రాణవిభునిఁ
గాంచులీడేఱఁగన్నులకఱువుదీఱ । గనుఁగొనుటమానితలవంచికొనుటయబల

సీ॥ నీరూపుఁగైకొనినీప్రాణనాథుని నెనసియుండెడుకొమ్మయెవ్వతమ్మ
యెవ్వతె వేయింతియెలమినావిభుతోడఁ గలసియుండఁగనంచుఁబలుకవమ్మ
పలుకకూరకయున్నఁదొలఁగిపోవఁగనీకచయ్యనచేపట్టితివియవమ్మ
తివిచివైచినచోటఁదేటగానీపతి దెలుపునుత్తరమప్డు దెలియవమ్మ
తెలియకేరీతినాతనివలనలేని । నేరమొక్కటిఁగల్పించినీవు నేఁడు
చుఱుకుఁగ్రొవ్వాఁడిచూపులఁజూచిచూచి। మగువతలవంచికొనియుండఁదగునటమ్మ॥

సీ॥ భవదీయధైర్యసంపద లెఱింగినయట్టి కాయజన్మఁడుతాపికాఁడుగాఁగఁ
దరితీపుఁజూపునీతళుకుఁగ్రొవ్వాఁడిబిత్తరిచూపుప్రాఁకుడుత్రాడుగాఁగఁ
దావకీనదురంతతమమోహపుంజంబుగ్రమ్మినయంధకారమ్ముగాఁగఁ
దావకసాత్వికభావానుభావసామగ్రిచల్లినసాక్కుమందుగాఁగ
నైజలావణ్యమనెడికన్నంపుఁగత్తి। బూనిమదిఁగన్నపెట్టినమానచోరు
నితనిఁదెచ్చినమాకునీవీయకున్న। మెచ్చఁగానైనవలదచ్చేమచ్చకంటి ॥33.

మ॥ అనినర్మోక్తులుపల్కునెచ్చెలులవాక్యప్రౌఢికిన్ జాలకాఁ
గినబుద్ధిన్ గడకేగియొంటినాకచక్కిన్నిల్చిసీమంతినీ
వనజాతాయతనేత్రచిత్రపటదివ్యన్నాథసౌందర్యద
ర్శనకౌతూహలమందలేమి యటమూర్ఛాక్రాంతయైయుండఁగన్॥ 34.

క॥ వేదండగమనయొక్కతె । కైదండయొసంగవిమలగలఁగుచువాడున్
బూదండపగిదిఁదగు నవ। లా దండకుఁజేరిమిగులలాలనమొదవన్॥ 35.

క॥ మున్నిటఁబొడముతరగల । పెన్నిటికిన్ గడవఁజాలిపెనుపగు నుడుకుం
గన్నిటఁదేలుకనుఁగవఁ । బన్నీటను దుడిచితేర్చిబరవసమలరన్॥ 36.

మ॥ తనయా కుందకుమీభవజ్జనకుఁడేతద్వార్తమున్మున్నెగం
టనిప్రేమన్ విని తాస్వయంవరముఁజాటన్పంచినాఁడెల్లినే
టనైభూపాలురువత్తురంత నెనరంటన్నీమనోవల్లభున్
గనిపెండ్లాడుదుగాని యందనుకఁజిక్కంబట్టుమీధైర్యమున్ ॥ 37.

వ॥ అనుచు నుపలాలింపుచుఁజెలువఁ గాపాడుమనుచుఁ జెలులకొప్పనజేసి ని

జాంతస్వాంతంబునకున్ జనియెనంత ౩౮.

సూర్యాస్తమయవర్ణనము.

గీ॥ వెలఁదివిరహాగ్ని మిన్నంది వెలుఁగుచుండఁ । బడమరకుఁ గ్రుంకెడుఁ జల్లఁబడియెఁ బ్రొద్దు
ధరణి "సుష్ణముష్ణేన శీతల" మటంచుఁ । బలుకుఁ బలుకు యథార్థమై పరిఢవిల్ల॥ ౩౯.

సీ॥ కొండలెల్లను బసిండికొండలై విలసిల్ల నదులెల్ల వాజ్నామనదులు గాఁగ
లతికలెల్లఁ బ్రవాళలతికలై రహిమించ విరులెల్ల మోదుగువిరులు గాఁగ
ఖగములెల్ల రథాంగఖగములై చెలువొంద మట్టియెల్లను నెట్టిమట్టి గాఁగ
నాకులెల్లను జిగురాకులై పెనుపొందఁ బండ్లెల్లఁ గాకరపండ్లు గాఁగ
నిండెఁ గనుపండువగుచు నిర్నిద్రజలజ । పటలసౌభాగ్యభాగ్యసంపత్పరంప
రానుభవనాశసూచకరక్తవర్ష । మనుకరింపుచు జరఠారుణాతపములు॥ ౪౦.

క॥ తనజనకు నెదురువారల । వెనుకొని పోరాడి యతఁడు వీఁగినఁ బతిఁ జే
ర నరుగు యమునాసలిలము । లనఁ దూరుపుదెసకు నిగుడి యరిగెం జాయల్॥

సీ॥ మొనమెత్తఁబడు గల్వమొగడలు బరికించుఁ బరికించి కడుమెత్తపాటుఁ గాంచు
నరమోడ్పువగలందు నరవిందములఁ గాంచుఁ గాంచి కన్నఱమోడ్చి కళవళించుఁ
గరఁగఁ బారెడు చంద్రకాంతముల్ గనుఁగొనుఁ గనుఁగొని మదినంతఁ గరఁగఁబాఱు
రవికాఁక నడరెడు రవికాంతములఁ జేరుఁ జేరి తా రవికాఁకఁ జిక్కి పొగులు
జగమగని బిగిదెగుటకుఁ జిన్నఁబోయి । నాగులు నెగులును దిగులును బుగులుఁ గొనఁగ
మగనిఁ దగిలిన వగలను బాగిలి పొగిలి । కందె వెఱఁగంది యొక్క జక్కవవెలంది॥ ౪౨.

ఉ॥ చేరఁగ వచ్చె రాజసతి చేరకుఁ డిచ్చటికెవ్వరంచుఁ జెం
పారఁగఁ బాటి పక్షిసముదాయము చారితవక్షదేశమై
చారు రుతిచ్ఛలంబునను సారె బరాబరి సేయఁ గాంచి వో
సారసబాంధవుండ పరశైలము దాపునఁ జేరె నత్తఱిన్॥ ౪౩.

సీ॥ రవికాంతములమంట రతిరాజు మదిఁ జేరె రతిరాజుకాంతి చక్రముల దూఱెఁ
జక్రసంఘము చెల్వు చాలఁ గల్వల మీఱెఁ గలువల నిద్ర తమ్ములను గోరె
నలతమ్ము చెల్వంబు నెలపుల్గులను గోరె నెలపుల్గు కాఁక పాంథులను జేరెఁ
బాంథసంతతి యాశ పరగ జారులఁ జేరె ఘనజారభీతి మానినులఁ దారెఁ
జకితమానినిమానముల్ సడలఁ బాఱె । బత్తు లెల్లను గూండ్లకై పరుగుఁ బాఱె
నింగి లేసంజ కెంజాయ నిగుడఁ బాఱె । వెలితిచీఁకట్లు దిక్కుల వెడలఁ బాఱె॥

మ॥ స్ఫురితాంభోరుహజాతభావ ముదయంపుంజోకలన్ దెల్పి య
ర్వరకాక్కమ్మడిఁ బిట్టుపట్టుపగ లుగ్రస్ఫూర్తి సూచించి సా

గరశాయిత్వము వాసరాంతమున వేడ్కన్ జూపఁ జింతించి యో
యరవిందాప్తుఁడు వేగ జేర్చెఁ దన మేనంభోధిమధ్యంబునన్ ॥ ౪౫.

సాయంసమయాదివర్ణనము.

సీ॥ శరణార్థియై వచ్చు నరుణున కెదురుగా నరుగుదెంచిన బాడబానలంబొ
కవ జక్కవలమీఁదఁ గనలి దర్పకుఁ డేయు నాగ్నేయబాణ సితాగ్రరుచులొ
సలిలేశుఁ డిపుడ రాజకమంచు నస్తాద్రి ఘటియించు గండమంగళపుశిఖలొ
యినుని వెంబడి నేగు దినలక్ష్మి యిడుకొన్న మేలిమి జాళువా మేలిముసుఁగొ
దినకరనిశాకరులు పాలు దీర్చుకొనఁగ । దిననిశామధ్యమస్థలంబున ఘటించు
తళుకుజిగికెంపుఁబాలిమేరచలుపయో య। నంగఁ గనుపట్టె నపుడు సంధ్యావిభూతి॥
సీ॥ సాంధ్యరాగాన్వితచంద్రకాంతముఁ జూచి మద్భృంగుఁ డితఁడంచు మమతఁ బెంచు
నలిగరుదుద్ధూతహల్లకరేణువుల్ గాంచి యాతపమంచు గారవించుఁ
గడకుఁ బాఱఁగఁ దీరు ఖద్యోతపఙ్క్తులు రవికరంబు లటంచు రతి వహించు
మధుమత్తమధుకరీమాలికల్ బరికించి ఛాయాసతియటంచు సంతసించుఁ
గదిసి కాకున్నఁ దలవంచుఁ గళవళించుఁ। దత్తరించుఁ జలించు నందత వహించు
నెగసి యెగిలించుఁ బొంచుఁ గన్నీరునించుఁ। వగయొడఁదగాఁడి జక్కవ చిగురుఁబోఁడి॥
సీ॥ సమయపితృప్రసూసమవలోకాయత శమనసోదరి మేనిచాయలనఁగ
బహువిధతాండవభ్రమణవేగోద్ధ్వాంతహరకంఠగతహాలహలమనంగఁ
దారకాజనిత క్తభ్రాంతినందిన కాకనీడోద్భవానీకమనఁగ
జలధిప్రవేశనసమయారుణత్యక్తరథరజ్జుకాలసర్పములనంగఁ
బధికహరణసముద్దండబాహుదండ। తోయరుహకాండరోదసీతూణనిహిత
నీలజలజాతసాయకజాలమనఁగఁ । గటికిచీఁకటి జగమెల్లఁ గప్పుకొనియె॥
సీ॥ బ్రహ్మరైయెయుదయించి భానుండు లయమొంద నెరసిన చతురబ్ధినీరమనఁగ
సమయంపుయవనుండు జాబిల్లికుపహారమొసఁగ దెచ్చిన చొక్కమిసిరియనఁగ
హరుఁడు సంజ నటింప నతని మెచ్చి దిశాధిపతు లిచ్చు గజచర్మపటములనఁగఁ
గవగూడి యువకోటిఁ గలఁచ నేరని సుమాంబకుఁ జెందు నపకీర్తిపంకమనఁగ
రాజకాంతోడుపథదండరాజరాజ। మాన రోదసిచతురంతయానమునకుఁ
బరఁగఁ గప్పిన నీలికప్పడమనంగ । నల్ల నల్లనఁ దిమిరంబు లాక్రమించె॥ ౪౯
చ॥ సులభముగాఁగ మన్మణివసువ్రజమాఁగిన వాని వంకవీ
నిలయమణీగణంబనుచు నింగిఁ దటాలున వానియాదలన్
జలమునఁ బెట్టి పట్టుపిడి సానలనన్ గనుపట్టె దుర్దశా

కలిత తదగ్రకజ్జల నికాయమమేయమనోహరస్థితిన్ ॥ ౫౦.

తారకోదయాది వర్ణనము.

సీ॥ అతివేలగగనలక్షితపతంగశతాంగకంఖాణఖురచంద్రకళలనంగ
గాఢతమోదంభకాదంబనికురుంబశకలీకృతమృణాళజాలమనఁగ
బరమేష్ఠిలిఖితసౌభాగ్యకారణనిశాలీలావతీఫాలలిపులనంగ
సాయమర్చాలిప్సుసకలదిశానీతసముచితస్ఫటికలింగములనంగ
రజనిముఖజాతతాండవభ్రమణవేగ। మండలితకీర్ణతరబంభ్రమత్పురాణ
శబరవరస్వామిపలితకేశములనంగ।విమలగతిఁదోఁచెఁదారకాసముదయంబు

సీ॥ పగలింటికాఁకకైగగనాధ్వగుల్ రచించిన తేటచదలేటిచెలమలనఁగఁ
బవమానవశతఁగల్పకసూనములనుండిరాలినపుష్పాడిరాసులనఁగఁ
గాదంబినీమార్గకేదారముననిండమొనపినవెన్నెల మొలకలనఁగ
వడిసాఁవియడుకువిన్ బడిగంటబలుమబ్బుకొక్కుగుంపులకిడ్డకాలుకులనఁగ
సంజకెంజాయమెఱుపులజాఁదుకొనుచుఁ।గటికిచీఁకటికార్మొగుల్ గ్రమ్ముకొనఁగఁ
గనిభయంబునమానసంబునకునరుగు । కలికిరాయంచలనఁగఁజుక్కలుపెలింగె॥ ౫౧.

గీ॥ కెలసినెలపుల్గుగములుగ్రుక్కిళ్ళుమ్రింగఁ। గ్రమ్ముకొనువచ్చువెన్నెలచెమ్మయేనఁగఁ
దాలుఁదెలుపుదోఁచెఁదూర్పునఁగ్రమ్మల్లమబ్బు।నుసురునకుఁజెట్టుబలితంపుటెసురువోలె॥

సీ॥ రమణఁగాలపుబోయరాజీవహృతికిఁజాఁచినవెండిగాలపుఁజివ్వయనఁగ
సమయకులాలుండుచక్రమొక్కటఁద్రిప్పఁ ంచుమౌక్తికదండమనఁగ
దటిపేరిమబ్బుతత్తడిరౌతుతామసావలినొంపనెత్తినవజ్రమనఁగ
వేళాజలదపాళివెసఁగ్రోఁగుకువలయంబారయనిడుసుధాధారయనఁగ
గగనతలమునఁగిరణమొక్కటియతోఁచె।మొనపెనావెంటనేరెండుమూఁడునాలు
గంతఁగ్రమమునమఱికొన్నియధిగమించెఁ । జంద్రకిరణమ్ములీలీలసాంద్రగరిమ ॥

సీ॥ రేభర్తకుముదినీప్రియుఁడని మొగమెత్తఁజేసెనోయనసంజచెలువుమీటె
వరునిరాకకువిభావరికప్పువెఱిగొప్పుసవరించననఁదమస్సంఘమడరె
రాఁడాయెవిభుఁడనిరాత్రినించినబాష్ప కణములోయన నుడుగణములమరె
విటుఁడురానెదురేగువేడ్కయామినిగంధమలఁదెనాఁదూర్పునఁదెలుపుదనరెఁ
బతియిడుతమిస్రనఖరేఖపగిదిఁగిరణ।మధిపుఁజాగున నిశయొల్లె నన నళిరుతి। కిను
కఁబియుబాయుఁతఃపయూర్పులనుదొవలను।వెవకుతమిచూపనఁజకోరవితతిచెలఁగె

చంద్రోదయ వర్ణనము.

చ॥ సమయపయోనిధిన్ బొడమిసర్వములోఁగొనఁజేరుకాలకూ

టముప లేఁజేఁకటుల్నలుగడల్వేలసెన్ దదుపేత ఫేనబృం
దముఁబలేఁదారకల్వాలిచె దానిగ్రహించు మహేశ్వరుండునాఁ
గమలవిరోధియొప్పె మెడకప్పనఁగప్పెఁ గళంకమత్తఱిన్॥ ౫౭.

మ॥ జలజాతాప్తునిజోడుకోడెయగుటన్ జంద్రుండుదాఁబుట్టు ని
చ్చలపుంగెంపునబ్రహ్మభూయమువళత్కుస్ఫూర్తినీశత్వమున్
దళుకుంగప్పనఁగృష్ణభావమునుదోనల్ దాల్చిసారస్వతో
జ్జ్వలదభ్యున్నతినాని మించఁగనియెన్ జంచత్కళాపాళియై॥ ౫౮.

సీ॥ కరసాన వికచపంకజనవశ్రేణికిఁగమ్మడీఁడుకువేలకాండమునకుఁ
జలువఁదెచ్చినదీముచంద్రకాంతమ్ములకుగ్గుగిన్నెచకోరయూథములకు
సూతికాభవనంబుసురవధూరాజికి నాకర్షణంబుసుధాంబునిధికి
నరిపలాయనసూత్రమరికదంబమునకు సంజీవకరణంబు శంబరారి
కనఁగఁబొగడొందెమానినీజనవితాన। మానసానూనసంధానమానవార్ధి
దానసంశోషణకళానిధానఘనవి। ధారఘువరుఁడుమింటసుధాకరుండు॥

మ॥ ముకుళత్పంకజపుంజగర్భములసంపూర్ణంపుభీతిన్ దమో
నికరంబుల్ వడిఁజొచ్చి యందరుణకాంతిన్ గాంచి డాఁగంగ నే
గుకడన్ దొంగలచేతిబాధయనుచున్ గూపెట్టుచందంబునన్
బ్రకటంబయ్యెఁదదీయగర్భగతశుంభద్భంభరీఝంకృతుల్॥ ౫౯.

మ॥ రజనీకాంత వియత్తలంబుచవుటన్ రత్నాల్పుదీప్రాసిత
ధ్వజకాదంబముమంచుపేరరవబర్వన్ నిండుజాబిల్లి పూ
రజపుంగుప్పను నత్తమిల్లి పొదలన్ రాల్నున్నపెంధూళి రీ
తి జగావెన్నెలమించెఁబాంథజనతాదృగ్బాష్పసంపాదియై॥ ౬౦.

గీ॥ చుక్కకొప్పివ్విరిమేల్కట్టుచొక్కటంపుఁ। జదలుచవికలొచంద్రికాచంద్రవదన
చెలువుపైకొనజాఱువిచ్చిన్నహార। గళితమణివారమనహైమకణములొలసె॥ ౬౧.

సీ॥ అరివర్గవర్ధనంబనుచితంబనుచునో యలజక్కవలతాపమార్పదయ్యె
సద్వస్తుబయలుబుచ్చంగరాదనుచునో రిక్కగుంపులనేర్పరింపదయ్యె
రాజచిహ్నమడంపరాదుగాననుచునో కలువనెచ్చెలికప్పఁగప్పదయ్యెఁ
బంకజోజ్జృంభణబాగుగాదనుచునో యెసఁగఁదమ్మికిమోదమొసఁగదయ్యె
ననిఖిలలోకములకుశైత్యంబుఁగూర్చి। యడరివస్తులనెల్లఁగన్పడనొనర్చి
నలుపులనుసప్పి విరులకుఁజెలువుగుప్పి। వెలసెనిస్తంద్రచంద్రికావిభ్రమంబు॥

పంచమాశ్వాసము.

వెన్నెలవచనము.

మఱియు నప్పుడు వెన్నెల నిజనాయకసందర్శనానందకందళితబాష్పజలబిం
దుసందోహాస్పందితంబులగు నయనంబులచందంబున నందంబులగు నమలద
మరందనిష్యందంబులఁ గ్రందుకొను నిందీవరబృందంబుల సందులసందడిం
చునిందిందిరవారంబుల ఝుంకారంబులు శిశిరకరుండు కరఖరనఖర శిఖరం
బులం జులుకంటఁగ వజక్కవనిక్కఁగబ్బిగుబ్బలు నొక్కఁదఱి వెడవెడఁ బొడ
ము సీత్కారంబుల వడువునఁ గడలుకొనఁ బరవశయగు నిశా విశాలలోచ
న చెదరఁ బాఱిన నెఱికురులం దవిలికొఱలు క్రొవ్విరులసంచునమించు తరుచ్ఛా
యలమించుగలపొడవెన్నెలలు తాప నివారకంబులగు పటితకోరకంబులని
యేఱుకొన గమకించి చేతికిఁదగులకున్న విన్ననగుముగుదకన్నెలఁ గని ప
కాపకనవ్వుపోఁడిజవ్వనులచేరజపుటారజపు నవ్వులపేరఁ బెడబొబ్బలిడు
వెడవిలుకానిధాకలఁ గుందుడెందంపు టరవిందంబులఁ బొడమిన వియోగా
గ్నిపొలుపుఁ దెలుపుపొగలవగలఁ గనుపట్టు పట్టంపువెట్టనిట్టూర్పుదట్టంబులె
చ్చటం జొరసందులేమిఁ దమకుడౌ కారంబుఁ జొచ్చు కటికిచీఁకటిబాగున మె
లఁగలోఁ గొనునిగనిగలతొగలమగలని వగలవెగడు విటులమొగములన ల్ల
నల్లన వెల్లివిరియు వెల్లఁదనములతో నల్లిబిల్లి గాఁగలసి యుల్లసిల్లుచు, సుధా
కరుండు చెంగలువకేదారంబులకుఁ దీర్చిన తేటపన్నీటి కాలువలజాలువలె ధ
ళధళని వెలివెలుంగు చలువలజలజలనఁ దొలఁగు సలిలములు దొట్టినీరుచిచ్చు
గొని యంచులసంచరించు రాయంచబోదలవాకుగాముక్కునఁ బక్కప
క్కనఁ బొడువనొక్కించుక విచ్చు మెట్టనెత్తమ్మిమొగడలవెడలుకట్టావి వెట్ట
గిలిపొలయ యలుకఁ గలికి చిలుకలకొలుకులు మనములు బెగ్గడిలఁ జులుకంటఁ బొ
లసి వారలయలుక లపనయించి ప్రాణనాయకులం గూర్చి రతాంత తాంతలగు
నాకాంతల కుచలికుచంబులం బుట్టు సన్నచెమటలఁ బదునైన సారఘనసార
గంధసారచర్చల సేదఁదేఱి మధుమత్తమత్తకాశినీ వదనవాసితాసవంబులు
వారలుపతులతోడఁ గూడి పొత్తారగించి లాహిరిఁగొని పథికయువజనముల
మీఁదనిగుడి శిశిరసుఖంబులగుట వారిహృదయంబులఁ గ్రమ్ముకొనినమదనాగ్నిఁ
జైఁకి నెగయించు జాడఁ దదీయబాహాంతరస్థలస్థాపిత కహ్లారదళపుటాంతర
స్థగితసరాగపరాగపుంజంబుల రేఁచికొనుచు మీఱెనమలయవలయనిలయూని
లాంకూరంబులనెక్కి వియోగులపైఁ దండువెడలు నుద్దండుండగు కుసుమకోదం
డుండా కర్ణాంతంబుగాఁ దివియు నెడముష్టిబిగువున వెడలు రసదాళి చెఱకు

వింటిరసముతో నెయ్యమున వియ్యమందుచు నత్యంతసౌహార్దంబులుగల
వారలంబోలెనతిత్వరితగతిజలకములువట్టి చలువలుగట్టనిచ్చి యిష్టాహారం
బులసంతుష్టులంజేసి గంధసారకస్తూరికాదివిలేపనంబులనలంకరించి కపురం
పువిడియంబులొసంగి పాదసంవాహనాదికంబులఁ బతులనిదురవుచ్చిగమక
మ్ములగు తమకమ్ములు తమకునెత్తులువెట్టనలఘుతరసాహసైకసహాయలగు
తాపికత్తియలదాఁపుల సంకేతస్థలంబులకుం జేరి యంతకుమున్న యచ్చట
నిలిచి తమరాకకెదురుచూచుచుఁ జందమామఁబాడుచునాడుచునుండు న
నుంగుబొజుఁగులంగని యుప్పొంగి సరససల్లాపంబులంగొంత తడవుప్రొ
ద్దుగడపి మదనకదనపరాయణులై యాలింగనాధిక్షేపణకేశాకర్షణచుంబ
నమణితరణితాదికంబులక్ జొక్కి రతిసల్పియంతసురతాంతతాంతులై యు
డఁగలసి యన్యోన్యనఖక్షతాలోకనముల నితరేతరమధురాధరక్షతసందర్శ
నంబులఁబరస్పరసురతవైపరీత్యవైయాత్యపాండిత్యకథనంబులనిరంతదురం
తరతికాంతసామ్రాజ్యంబేలుసట్లురి పెఱమగలచే నంపించుకమఱలు నపు
డు భయంబుగదిరినమనంబుల బెదరి బెదరి నలుదిక్కులఁగనుంగొనుచు వ
చ్చుతఱి వెంటవెంటవచ్చునిజచ్ఛాయలంగని తమ్మునంతసంతఁజూపెట్టుకవ
చ్చునొంటునితమ్మికంటులని యప్పట్టునగట్టువాతనంబులు గనుపట్టతమనేరి
మివారిపైనారోపించిచిక్కితిరిమాచేత నింకమిమ్మునాగడమ్మునేయకవిడువ
మనిపెదపెదమాటలాడు సమయంబున నప్పలుకులాలించి ఛటీనంజనుదెం
చుతలవరులంజూచి తెలిసితప్పించుకొనక వలంచి కలుఁదాగ్రిగుడుజగరాగ
జంతలజాడదోఁపమునుపటియట్లపలుమఱుంబలుకుచునాడుచునందందుకుఁ
చాటఁబాడుచు వారింగికురించి మెల్లమెల్లననిజగృహంబులంజేరి జారచో
రాహ్వానమంత్రంబులకరణి మెఱయు గుఱుకలనాడతెఱుంగక నిదురించునా
యకులప్రక్కల గ్రుక్కుమిక్కనక పవళించి విటకృతనఖక్షతాదికములు
పతులకుఁదేటపడకుండమఱుఁగువెట్టుందలంచినిదురమంపునంబలెనట్టునిటుఁ
బొరలివారలలేపిచెన్నకితమిరేఁపివారు మాఱుఁజెనకిన మునుపటివన్నియును
వారిచేఁతలుగానెన్ని యపుడు నడుపు కుచాది నఖక్షతాదికంబులన్నియుం
జూపి పెద్దలుగన్న నేమందురోయనక నిటువఱెదుండగంబులునేతురా య
నుచు బొమలుముడుచుకొనివేకినుకఁబూనుతమ్ముఁదిలకించి తమసౌశీల్యంబు
లకుమోదించి మదిమెచ్చుచు నేటికిమానేరములు మన్నించిదయఁజూడుం
డనిపాదప్రణామంబులునేయు విభులననుగ్రహించుట సూచించుటకుంబోలె

వారియవివేకంబులకునవ్వుయిత్వరిజనంబులనవ్వులతో మవ్వంపుఁజెలిమిఁబూనుచుఁగగనమును నేడాకుటనఁటిచప్పరంబున నుప్పరంబెగసి తెప్పలుగానాప్ప రాలుకపురంపురజంబులసరణి సమయ మాయానారాయణి నెలపులుఁగుపలుకుచిలుకనూఁకలబంతిసాగించి వడ్డించుధారాళమధురసుధారసధారరీతిఁ బగలుఖరకరాలోకసంతప్యమానదేహలగు దశదిశావరారోహలయవయంబులనలంచుచందనంబుభాతివిజృంభించె నయ్యవసరంబున॥ ౬౩.

వెన్నెట సీమంతినీకాంత యలయుట.

క॥ రాకాకోకారివదన । చీకాకై కానఁబడినచిత్తాబ్జమునా
శ్రీకానీకాతిధిమా । శ్రీకానేకాస్త్రశస్త్రవిదళితమైనన్ ॥ ౬౪.

ఉ॥ సీయను దైవమారమెటు జేసెననున్న గుబాటువచ్చెనా
హాయను నెవ్వరింపకుసహాయమునన్ గడతేరుటెట్టులో
కోయను దీనికింతయనుకోవలెనాయను జీవమింత తీ
పాయను నిప్పుడుండెగువఁబాసినలోకమునవ్వదే యనున్ ॥ ౬౫.

క॥ అనితనమనమునఁదమకము । జెనఁగొనఁగాజాలుఁబైటబిగియించితటా
లునఁదెలివెన్నెలబయలికిఁ । జని జీవితవాంఛవిడిచిసఖులుదలంకన్ ॥ ౬౬.

సీ॥ కనుమొఱంగకదృష్టిఁగంజారిపైనిల్పి గెలివిమైవికచపంకేజవదన
వెనుఁబాపకెదిరించుపెలికిగప్పినగాడ్పు మొలకకుఁదెగువనంభోదవేణి
యొకయింతచాటుఁగోరకవెన్నెలకెదుర్చుఁగోదకకచక్రవక్షోజయుగళ
వాయోడకనదర్పువరకీరడింభము నతిసాహసమునబింబాధరోష్ఠి
యసురుఁదెమ్మెరలీమేనమసలుచునికి । నకటవలరాచవిచ్చుఁజల్లార్పఁదరమె
యనుచునుసురసురనుచునత్యంతపరమ । పావనగుణాఢ్యపున్నాగపదముఁగదియ॥

క॥ అటువలెఁదెగువకుఁజొరఁబడు । కుటిలాలకబిగిచిపట్టికొండటుచెలువల్
నిటలాలకములుచక్కఁగ । ఘటియింపుచుఁదోడితేరఁగా నచ్చోటన్ ॥

మ॥ నెలతా తీనియ మేనుఁజేర్చికలకంఠీరత్నమేడ్చెన్ వదా
కులకాషాయవిలోచనాశ్రుకణముల్ గుప్పించిచన్నబ్బిగు
బ్బలఁజిత్రింపఁగ నాత్మమానసపథపాంథేశసంబోధని
శ్చలకందర్పశరాసనస్థిరతరజ్యాజాత నాదంబునన్ ॥ ౭౦.

క॥ అనుగుంజెలియపుడొక్కతె । కనికరమునఁజేరనరిగికనుఁగవఁదనమే
త్తనివలిపెచలువపయ్యెద । కొనకొంగునఁదుడిచిముడిచికురులిట్లనియెన్ ॥

చ॥ నడుపకుమమ్మ యీతెగువ నాయముఁదక్కి కులస్వభావము

ర్గిడపకుమమ్మ నీదుసరిలేమటుఁజూచి నగంగఁదాల్మివే
రడపకుమమ్మ చన్నుఁగవయందపుఁగండపుఁబూఁతయంఘ్రిలన్
దడపకుమమ్మ కాఁకఁబడితల్లడమందకుమమ్మ మ్రొక్కెదన్ ॥ ౭౧

కం॥ అనిబుజ్జగించియొయ్యన । నెనరంటినమనముతోడ నెచ్చెలిపలుకుల్
దనలోఁ గుములుచు సీమం। తినిపైనిగనిగవెలుంగు నెలఁగనిపలికెన్॥

చంద్రదూషణము.

మ॥ రవిఁ దీవ్రద్యుతియండ్రు పావకుని నారా మంటమారండ్రు వా
రివిధంబుల్ పెనుపంజుక్రింది దివియల్ రేరాజ నిన్నెన్నుచో
నవునాఁదావక తేజమోర్వక సుమీ యబ్జాప్తుఁడబ్ధింబడున్
భవనంబుల్ వడిఁజొచ్చునిచ్చశిఖిదీపశ్రేణిదంభంబునన్॥ ౭౩.

సీ॥ తనువెండితోడుబంపెనాదక్షజామాతయఖిలలోకైకసంహరణగరిమఁ
బాలుబెట్టెనొపట్టఁబడికృపీటభవుండుకల్పాంతభవదాహకరణమహిమ
దాఁచఁబెట్టెనొవార్ధిఁదలుచుచోమిత్రుండుకరశైత్యసముదగ్రగౌరవంబుఁ
గైకొనఁజేసెనోకనిపూర్వశైలంబుకఠినతరాకారగర్వపటిమ
బాళిబంధుతమైత్రిసద్వ్యక్తిఁజంద్ర । యటులగాకున్ననిట్టిసంహారణదాహ
కరణకరశైత్యసాతత్యభరణకఠిన। తాచరణశక్తినీయందుఁదనరుటెటులు॥

కం॥ హరునళికాలంజోరఁబడి । శిరమునకున్ వెడలెనీదుసితఖండముచం
దురయదినెలవడినేఁడున్। దొరఁగెడుఁబులినీరు గాంగతోయముపేరన్॥

చ॥ అమృతకరుండవంచునినునంటసుధాకరుఁడంటనేతద
ర్థమె యటులైననీకరముతాపముఁగూర్చునెదానికన్యప
క్షమమృతకారికాఁడనుటకాదు వియోగులనీవుచంపుటన్
క్షమపయినింతకన్నమృతకారియెలేఁడనియంటచంద్రమా॥ ౭౬.

గీ॥ గంగయొద్దున నుడుపాళిగడపఁజాలి । యలరుతలబోయతలమిన్నవైననీవు
పుడమిరామోపకారివైనడచుటుచిత। మెడసిరామాపకారివైనడువఁదగునె॥

ఉ॥ ఓరిమృగాంక నాజడకునోడినరాహువుకన్నఁనంకమున్
జేరవిసంబునీయొడలఁజేరఁగఁగోరలఁగొద్దినొక్కెదు
ర్వారనిజత్వదీయకరవారవిషంబులనొంచసాగెఁబె
స్వైరముఁబూనియిప్పుడిదినీదగునేఁతగఁజూడకెమ్మెయిన్॥ ౭౮.

మ॥ ధరచక్రద్విజవైరమూని గురుకాంతంగూడి కల్ నీళ్ళకున్
కరముల్సాచి సరోజినీచ్ఛదనరేఖాజాతరూపాహృతిన్

గరమొప్పారి మధుప్రియాంగభవసాంగత్యంబునన్మించి ని
ష్కరుణ; గ్రుమ్మరునిన్నుఁజూడనఘమౌఁగాఁబూర్ణదోషాకరా ॥ ౭౯.

సీ॥ ఘనఖరాహవముఖంబునసంచలించి సారస్వతప్రాప్తవర్ధనముఁగాంచి
నక్షత్రవరవర్తనములఁజెంపువెలార్చి యుత్పలోత్సవవృత్తినుదుటుమీఱి
యయుతభైరవవితానాతిశాత్రవమూని చక్రద్విజాసహ్యచర్యఁబూని
యలమహానటవతంసాచారములఁబొంది నిజకళాదఖ్యాతినెగడుఁజెంది
తగుకళంకివియించుకదాతవగుట । రాజవనుచునుమఱిద్విజరాజవనుచుఁ
బలుకుటనుగాదెయెటువంటిప్రాజ్ఞులైన। కవులకెంతయుఁదిరిపెముల్దవిలియుంట ॥

చ॥ అవనిభవత్కళాది విజయాధికశక్తులుమాకుఁదెల్పెనీ
దవుద్విజరాజభావమునకర్థముతేటపడంగద్వంద్వసం
భవమనికాకయున్నఁగనుపట్టునెఁచీకటితప్పనేఁతపు
ట్టువుఁగలనీకళంకముముడుంగకనావటమైసుధాకరా ॥ ౮౧.

మ॥ అకటా నీరజసూతిశ్రీహరికిజ్యేష్ఠాపత్యమైమేనమా
మకుగండంబుగఁబుట్టినన్నజనులాత్మన్మోదమందంగనో
ర్వకజైవాతృకుఁజేసెనిన్నునతఁడేఁపట దన్నునాయొచ్చమొం
డకయుండంగసుధాకరా విరహిణీదౌర్భాగ్యమే శాంతిగన్ ॥ ౮౨.

గీ॥ అయ్యమాదర్శనంబునీవందునపుడు । అయ్యమాదర్శనంబునీవందితనుచు
నయ్యమాదర్శనముచల్లనయ్యెఁజంద్ర। పూర్వమగుపక్షమిటుడించిపోవుకతన॥

వ॥ ఇప్పగిదిఁ గందించుచు వేదనాదోధూయమానమానసయగుచునున్న యెడ ॥

క॥ వెన్నకుఁబన్నులువచ్చెన । నన్నెలధవళకిరణరదనమ్ములమేనె
ల్లన్నమలెనశేయనియ । కన్నియనాకసకియచేరిగారవమలరన్ ॥ ౮౩.

గీ॥ ముక్కుపచ్చలారకెక్కుచకోరంపు । నిసువుమెసవుకరమునిశితమనుచు
నేకువాఁడిచేసిఁయిపుడేలపలికెదు । వీనివిధముఁజెలియవినుముతెలియ॥ ౮౪.

మ॥ పవనాశ్వంబుహరింపఁగా మునుజటాపాళింజగత్ప్రాణమూ
ర్తివిరోధించితదశ్వమున్గానియొ నీ రేప్రొద్దుదానిన్మెడన్
దవులంగట్టిఖపీథిద్రిప్పివడినాతండభ్ధిదోయింపనీ
నివెసన్ వచ్చెనొకాక రాజెటులఁదింద్రించున్మృగాంకంబునన్ ॥ ౮౫.

మన్మథదూషణము.

చ॥ అనియొకయింతనెమ్మదికిహాయిజనింపఁగఁబల్కునెచ్చెలిన్
గనుఁగొనివానిఁబోవిడిచికందినెపంబునవీనిఁజేరితా

ననయమయోగినీజనమహంకృతిఁబాపఁగబోధసేయునీ
మనసిజుఁడంచునల్కబాడమఁ జెలిమారుగుణించియిట్లనున్॥ ౮౮.

సు॥ అకటా నిన్నెగట్టార్పఁగంఠగతసర్వానీకముంబంపువె
ట్టకనీనెచ్చెలినెచ్చెలిన్ దన లలాటజ్వాలిఁబంపెంబురాం
తకుఁడెంతేనదిచంపుఁజంపదనిడెందానన్విచారంబుఁజే
యకసర్వజ్ఞతనేతిబీఱగతినస్వర్థంబుగా మన్మథా॥ ౮౯.

మ॥ భ్రమసర్వజ్ఞుఁడువేదబాహ్యుఁడనుటల్ భావించిచూడన్ జదీ
యమతంబాగమసిద్ధమాకతననానాలేకసర్వజ్ఞుఁడా
త్మమహాఫాలశిఖిన్ బశూభవదమందత్వద్వపున్ వ్రేల్చినాం
తముగానిష్టియొనర్చునే తలఁపనాత్మప్రీతిగా దర్పకా॥ ౯౦.

క॥ లలిఁగొప్పెక్కించితిమధు। పుల శుకుల నడుగుపఱచితి పుష్పాస్త్రా మా
లలకునుమంచంబులు బా। పలకును పీఁటలనుమాటబళినిజమయ్యెన్॥ ౯౧.

క॥ కలవారిబిడ్డవైనన్। గలిగిభుజింపవలెఁగాకగర్వించి యనా
థలనేపుదురే మదనా। మలయుచుమతిసిదుమదముమంటంగలియన్॥ ౯౨.

ఉ॥ పుట్టినతావులంజెలుపఁబుట్టినమాత్రననన్నిసామ్యమే
పట్టునఁజేయరాదతఁడుపట్టినఁగానిదహింపలేఁడుకే
ల్మట్టకఁగాల్పఁజాలుమవులోవెలినేనుఁగుదోమవాసియూ
గట్టిగనీకునాతనికిఖండితకాముకదర్ప దర్పకా॥ ౯౩.

క॥ నీయాశరజాతికిసరి। నైయుండెడుమాధవుండుహానినునావ్వన్
జేయకకూడుటయదిగా। దే యబలలపూజ యాదిదేవతనూజా॥ ౯౪.

సీ॥ హామహాదేవారివగుచుఁగ్రుమ్మరునిన్నుదండింపఁడేలకోదనుజహంత
మధుసహాయమునఁబల్మాలిగ్రిమ్మరునిన్నుమడియింపఁడేలకోమధువిరోధి
గ్రహరాజమిత్రతఁగాంచిమించిననిన్నుఁజాడింపఁడేలకోదైత్యభేది
యాదిమరుద్వృత్తిహంకరించిననిన్నునదలింపఁడేలకోయసురవైరి
శిష్టరక్షణంబుదుష్టశిక్షణమను। నతనిబిరుదమునకునమ్మచెల్ల
యాత్మజాతమోహమాదేశమయ్యెనో। యేముసేయుపూజయోమనోజ॥

మ॥ అకటా యోరిమనోజ నీజనకుఁడాహాపుట్టునిర్భిన్నరే
ణుకయైనట్టికృపాణినీకొసఁగినిన్నున్ సంప్రదాయంబుఁద
ప్పకయుండన్నడిపింపఁదవ్విధముదెల్పన్నోచెలుఁగాకున్నని
ట్టికృపాహీనతచిత్రమట్టిబలుపట్టెంబందిఖండింతువే॥

క॥ సరసిజనయనలందఱమెదు । కరణింపదలు మ్రొగరోదుగాఁగాయజశం
కరునింబగఁగొననిన్నా । పురఘస్మరుఁడింతబూదిబొట్టుగఁజూడక॥ ౯౭.

సీ॥ అవివాహమునమించునగ్నిభట్టారకుస్వాహావఘ్నాటితో సంఘటించి
పరమహంసస్ఫూర్తిఁబరఁగుభాస్కరునకుఛాయాలతాతన్విజాయఁజేసి
దండియైధర్మవర్తననుండుయమునకుఁగుంతీలతాంగిపైఁగూర్మిఁజేర్చి
పాశుపతఖ్యాతిఁబ్రబలుమృత్యుంజయునవనీధరతనూజనంటఁజేనచి
కేరలియీలీల ననుచితక్రియలనడుపు । నీకునేడకృటకటనిర్నిద్రగరిమ
భువనజాతవిరోధియుబోధఁజేసి । వెంటఁదిరుగంగనుడుగుదువేమనోజ ॥

చ॥ హరి యుదరానఁ బుండువలెనంగజనీవుజనింపఁగోరించభ
ద్రురుఁడనువెజ్జుఁజేసి కనుకుంపటిమంటలఁగాఁగఁగుఁజూపుగోరిం
బరుసపుఁగోవలూఁదినసుమానకవేసెలవారితత్ప్రభూ
దరగతలోకమంటివెతఁదార్చెదవందుకుమందుబుట్టమిక్ ॥ ౯౯.

⟶ మలయమారుతోపలంభనము. ⟵

వ॥ అనుచుమదనునిందించితదీయవాహనంబగుమలయానిలంబుపైనలుకపొడమి॥

చ॥ తనువనిచూడకెంతయుసదాశివుఁడష్టతనుండునిన్నుఁజా
యనిరుపఁజూచిపాంసులుఁడవంచుఁగదాయహీకోరపాలుగా
నొనరిచెనిర్దయుండగుచునాచ్చెమువచ్చినఁబండితోత్తముల్
దనువుఁబరిత్యజించుటుచితంబగుఁగాదెసమీరయారయక్ ౧౦౧.

మ॥ అతనుస్యందనగంధవాహవిరహవ్యాలోలబాలాపురా
కృతదుష్కర్మపుజీవనౌషధముశక్తింగాకనేజెల్లనే
గతినీకుంబ్రతుకంగవచ్చుభిదురోగ్రస్ఫారధారాముఖో
ద్ధతిఁగాలాహిముఖాగ్నికల్పగరసంతాపంబులక్ మ్రగ్గకక్॥ ౧౦౨॥

ఉ॥ దయ్యమువేలుపేరుకుచితంబగుసోఁకుడుసోఁకునేఁతలో
యొయ్యనఁదెల్పఁబాలుపడియుండుఁబ్రభంజనశక్తియుండఁగక్
దయ్యమనంగవేఱెకలదాధరనొక్కటుమమ్మునేఁచఁగా
దయ్యమవీవభీరుజనదారుణకారణ యో సమీరణా ॥ ౧౦౩.

చ॥ కలువలవిందునెన్నడిమికందునెపంబుననేఁడుబూదిలోఁ
గలయుమనోజుమేనిరొమకల్లలితున్వరపేరనీచతక్
గిలుబుచుఁదోడుబోతుగతిగిట్టినవానిఁబిసాసిఁజేసిబా
లలపయిబంపువెట్టివెతలంబరుపందగునా సమీరణా॥ ౧౦౪.

క॥ మునివాహనుఁడై నహుషుం । డనుభూవరుఁడుదొలుత భవదాహరమునన్
మనుగతిశుకవాహనతం । గనుమరుఁడున్నిన్నుఁగోరెఁ గలఁడుసమీరా॥ ౧౦౫.

ఉ॥ చక్రిసుతుండతం డహితచక్రివినీవు కుమారగుర్వస
హ్యాక్రముఁడాతఁ డీవుపరమాప్తకుమారగురుండ వాహతా
ప్తక్రుధశంబరుండతఁడు పాలితశంబరవాజివీవు న్యా
యక్రియఁ బాయసేయకుమనా పవనా హరిసూనుసంగతుల్॥ ౧౦౬.

మ॥ బళిరే చంప వహింప నొంప వెఱపింపంగోరి సర్వజ్ఞ ను
జ్జ్వలదేహంబులలోన నొక్కరుఁడవై వైశ్వానరస్నేహివై
జలజాప్తోష్ణవమందిరాలయుఁడవై సామంతమాంసాశివై
వెలయంగోరుటలెల్లఁ బాంథజనవిద్వేషార్థమే మారుతా॥ ౧౦౭.

గీ॥ తొలుతజగమొంటిఁజనిమంటఁగలుపునీకుఁ । గొంపజెఱుపరిపారుగుసుగూడెనిప్పుడు
శంకయొకయించుకయులేకనింకనెన్ని । క్రొంపలెత్తించనున్నావొకో సమీర॥ ౧౦౮.

క॥ అనిమదిఁజింతిలుసీమం । తినిచెవులకునింపునింపు నిపుణోక్తులచే
ననుఁగుఁజెలుల్ చెలిఁగరుణిం । పనిమరుబలములకునయముభయముందోఁపన్॥

సీ॥ ఘనకైశ్యయనినీవుచెనకరాకుసమీర భుజగరోమావళిపువ్వుఁబోఁడి
మీనాక్షియనినీవుమీఱకుకోకంబ చంద్రికాహాసయీచంద్రవదన
బింబోష్ఠియనినీవుబెదరింపకుశుకంబ సాంకవామోదయీసన్నతాంగి
కంజాస్యయనినీవుకలహింపకుమృగాంక స్వర్భానువేణియీవనజపాణి
శ్వాసవచనాస్యవక్షోజబాంధవముల । బంధువులుగానమీకుఁజెప్పంగవలసె
నట్లువినకయున్నఁబరువులిడుటయొగరి । పడుటవదరుటకందుటఫలముసుమ్ము॥

వ॥ అని పలుకుచుంజేరి తమలోన॥ ౧౧౦.

మ॥ మరులెచ్చంగడునొచ్చునెచ్చెలియ నీమాపెల్లఁబోవన్ స్వయం
వరమందిచ్చకువచ్చునాథు నిజభావాధీశ్వరుంగాంచినం
స్థిరపుంబ్రీతివహించి తేపె సుఖవార్ధిందెప్పలందేలునం
చరయంబొప్పఁగశైత్యవస్తువులురాసుల్ గూర్చియొక్కన్నడిన్॥ ౧౧౧.

సీ॥ విరహాగ్నికీలలువెడలికైపైనిండుకైవడిఁదోఁపఁజెంగావిఁగట్టి
యాదలకెక్కుమోహపుఁదేటినురువులసరణిగన్పడవేణివిరులఁజుట్టి
వడిఁగ్రుమ్మవిటగినవలరాచకరికొమ్ముగతిమించబిసముఁజన్నవఘటించి
మదినున్నపతిఁగూడనాదపుఘర్మజలంబుపసఁగాంచుగల్వపూరసముఁజమిరి
వెన్నెలబయళ్లఁదొట్టుబల్వెట్టఁబుట్టు । బొబ్బలడఁగంగఁబూసినబూదిపోల్కిఁ

బొదలcబన్నీటమెదవుపుప్పొడియలంది । చెలులు శైత్యోపచారముల్ జేసిరెలమి॥౧౧౨.

వేకువవర్ణనము.

ఉ॥ ఆయెడcబంచబాణసముదగ్ర సమగ్ర జయోగ్ర దోస్సమా
ఖ్యాయితచిత్రసేనతనయాతనుసంభృతపాండిమాహృత
చ్ఛాయతcబోలెనెంతయునుజక్కవలొక్కటజొడుగూడ వే
వేయరియాడc దోడ రహివీడె వినిర్మలసాంద్రచంద్రికల్॥ ౧౧౩.

సీ॥ జలజాప్తమండలహాసమితిcజూడcగcగోరిచనుదెంచునారదమునియనంగ
నీరజసంభవాకారంబుననుదోcచురవిcజేరనిల్చుశారదయనంగ
ధవుcడైనలోకబాంధవుcగూడిరతిసల్పిచనుదెంచు సితసరోజినియనంగ
ఘనకళంకినిcజంద్రుcగనకుండcజాటుగా నరుణునకిడువెండిహరిగయనcగ
వెన్నెలముసుంగుదొలcగమేల్బొన్నతూర్పు। కలునకంటివజ్రంపుముంగరయనంగ
జక్కవలుగేరcగలువలలెక్కుజాఱc। జొక్కుతరమైనవేగురుజుక్కబొడిచె॥

మ॥ ధరణిన్ బాణిని నెత్తcబట్టి నాకసూత్రంబేర్చితొల్దొల్తను
ద్వరకంఠప్రభవస్వరంబనుచు తేవంజంకదాటించుచున్
గురుకంఠస్వరయుక్తిమైcదగవెసన్ గోయంచుఘోషించు వై
ఖరిcబుంజల్కొమెసన్ బ్రదిలింగగతిఁజెక్కసారెకల్లార్చుచున్॥ ౧౧౪.

చ॥ తనపతి రాcగలండిపుడుతామరచూలివిధంబుcదాల్చియా
తనికడకేగుచో నతని తన్వివిధంబువహింపcగావలెన్
దనకనిపల్కుచేడియవిధంబు వహించె శుచిప్రవీణతన్
గనుప్రభలేనిచో సితముగైకొనుపెట్లుప్రభాతదీపముల్॥ ౧౧౫.

మ॥ పతియస్తంగతుcడైనచో ననుగమింపన్ యుక్తమేపట్టునన్
సతులౌవారికినంచుcజంద్రుcడుసనన్ దారల్ప్రభాతాగమో
న్నతసంధ్యారుణిమచ్ఛలాహితచితిన్ వ్రాలెన్నిజంబట్లుగా
నితరన్ జంద్రుcడుగ్రుంకcగన్పడకయున్నే తారకానీకముల్॥ ౧౧౬.

శా॥ కొక్కోకోరతిశాస్త్రచర్యయనుచున్ ఘోషించుచందంబునన్
గొక్కోకోయనికూసెcబుంజులుమెఱుంగుంజుక్కలేలాలకున్
గొక్కోకోయనవేగుcజుక్కబొడిచెన్ గ్రుంకెన్విధుండేది ది
క్కొక్కోకోమలకైరవాళికనcగా నుద్యత్ప్రభాతాగతిన్॥ ౧౧౭.

మ॥ వనజశ్రీలహరించియేగుచుc దదావాసంబులజ్జారతాc
జనుమంటల్ దవిలించెనాc గొలcకులొప్పెన్ పేకువన్ సంజ చా

యి నభోవీథిని తేఁట్లు దోఁచెఁ బాగ చాయన్వానినీడల్ భయం
బునఁ బాతాళము దూఱఁ బాఱెడు తమఃపుంజంబునా రంజిలెన్॥ ౧౧౯.

సూర్యోదయ వర్ణనము.

సీ॥ మొనకట్టు నెత్తమ్మి మొత్తమ్ములనకురచ్చపట్టు రమానభూపరివృఢునకు
దారికట్టుకు వేళపళకదంబమునకు నడ్డపెట్టు నీసారెకాంగనలకు
వాకట్టు నెలపుల్గుమూఁకకుఁ గెంపుసాపటబొట్టు ప్రాగ్దిశాపద్మముఖికి
గనకట్టు కౌశికఖగసముత్కరమున కాటపట్టు త్రయీరహస్యమునకు
నాలమున గిట్టు వీరులకనురరాజ। పట్టణము మెట్టు జాళువాపసిఁడి మెట్టు
పెట్టు జిగిదొట్టు చను పోల్కి పిట్టచుట్టు। మట్టి మెడఁదోఁచెఁ దొలిగట్టు పట్టుతువను॥

మ॥ అతినిద్రం బడి లెమ్ము లెమ్మనెడి చాయం దొంటి లేఁ దెమ్మెరల్
రతిఁ గూపెట్టు రథాంగజాతి రుతి పేరన్ జేరి మేల్కొల్ప నా
యతపద్మేక్షణమాలికల్ దెఱచి భృంగారావదంభాచ్యుత
స్తుతిఁ గావించి ప్రభాతవేళ జిగిమించున్ బద్మినీసంఘముల్॥ ౧౨౧.

మ॥ సరసీజాహితుఁ డొక్కపక్షమున భాస్వద్యోగపారీణుఁడై
పరిపూర్ణద్విజరాజభావము వహింపం బూనిచ కాంత్యోఘముల్
పరిపూర్ణద్విజరాజభావము వహింపం గోరియో తామన
స్వరబోధంబున మించె వేగుతతి భాస్వద్యోగపారీణతన్॥ ౧౨౨.

చ॥ ఇనుఁ డరుదెంచువేళయని యింపుజనింపఁ బ్రభాతవేళఁ బ
ద్మినులు మిళిందగానములు తేటపడన్ వడిఁ గేలనెత్తు కాం
చనపరికీర్ణపూర్ణకలశంబుల నంగను పట్టి మించె నూ
తన వికచాబ్జపత్ర సముదంచిత యోగ రథాంగదంపతుల్॥ ౧౨౩.

స్వయంవరాగత రాజవర్ణనాదికవచనము.

వ॥ అట్టిసమయంబున నట స్వయంవరోత్సవంబునకుఁ జనుదెంచి నగరంబుచుట్టును దిగియున్న విశ్వవిశ్వంభరావర లోకంబు, కాల్యకృత్యంబులు నిర్వర్తించి, గంధమాల్యాలంకరణంబులు దివ్యాభరణంబులు నలవరించి, చతుర్విధ వాద్యంబులు మొరయ, బిరుదకథాకథన ప్రవీణులగు వందిమాగధులసంస్తుతులు నెఱయ, నిజవిజయసంకేత నికేతనమ్ములగు కేతనమ్ములు మెఱయ, వేత్రధర హుంకారంబులు బెరయ, మత్తమాతంగ తురంగ శతాంగభటతరంగంబుల బృంహిత హేషిత చంక్రియా కలకలమ్ములు దారయఁ దరియన్ జేరి చిత్రసేనమహీకాంతుండు కైచెఱఁబట్టి తెచ్చిన నవద్వయద్వీపధరావర పురందరులకీర్తి ప్రతాపంబులు కరణిఁ దదుత్సవాలోకనాగత హిమాచల

కైలాసాచల సురాచల రోహణాచల సంతానంబులసరణి సీమంతినీకాంతా దిదృక్షాపర నరవర నికరహృదయ పుటవిపాటనంబునకు సన్నద్ధుండగు కుసుమకోదండుండుతండోప తండంబులుగా నాలికిరాసులుగాఁబోయు కుసుమకిసలయవిసరంబులయందంబున నిరుపహతిస్థలంబగుట నచటినిఖిలభువనవిహారమాణ సౌభాగ్యలక్ష్ములు తమకు ఘటియించుకొనుమసృణ ఘనసార ఘుసృణజలపూరవిలేపనస్నిగ్ధంబులగు సౌధయూథంబుల చందంబున వజ్ర మౌక్తిక పద్మరాగ విద్రుమచ్ఛటా సమంచలంబులగుమంచంబుల నధివసించుతతిశిరసావహించిన శృంగారరసంబు పగిదిమరకత మణిమయమకుటంబుడంబునంబొదల దుష్టశిష్టజనశిక్షణరక్షణంబులు నెఱపుటకు విన్నపంబునకు డగ్గఱి రౌద్రకరుణారసంబుల తెఱంగు పరంగిలాగి కెంపులపోఁగులబెడంగుఁజూప సీమంతినీకాంత నయనారవిందంబులకు నింపునింపలేని సౌందర్యంబులందగు రాజుల విలాసంబుల రొదనిజహృదయ సదనుండగు మదనునకుఁబొడమ బీభత్సరసంబు రుచిర వక్షస్థలంబునఁదోఁచిన విధంబున నీలంపుఁదాళి తళుకుసంఘటింపఁదనకుసరిగాని మరుని యాకార రేఖలంగనుంగొనుసమయంబున నవయువ ముఖంబులంగనుపట్టు హాస్యరసంబుకైవడిఁదారహారచ్ఛాయా నికాయంబునసందడింపఁగరగతంబగు వీరరసంబువడువునగోమేధికత్సరుద్యుతి స్ఫూర్జితకృపాణి పాణిరాణిల్ల భవదీయవిమతరాజన్య మానసంబుల నెపుడునెడబాయక నున్నదాననని పాదమంటుభయరసంబువైఖరివైదూర్యంబుగండపెండెరంపు గండుమెఱయ పిడికిట నడంగునెన్నడిమి సోయగంబద్భుతాకారంబగుటఁదదద్భుతరసంబు సాకారంబైకనుపట్టు పోలికపుష్పరాగ పటుస్ఫుటస్థగిత కటిసూత్రంబుచెన్నొలయ పొగరుఁదఱిగి నాదుమఱుఁగునంబరఁగు పగఱలంగావుమని కరతలంబుల వ్రాలినశాంతరసంబురీతి మగవాతి హంవీరతాయెతుసొంపునింపఁ గళావిలాసంబున సంపూర్ణ చంద్రబింబంబు జయించికైకొనిన దదీయనిస్తంద్రసాంద్ర చంద్రికలీల మందస్మితంబు ముఖారవిందంబున జెన్నొందు దళుకు నును తేటలధారాళమధురసుధారసధారలం గెలిచి చేకొనినఁ దన్మధురిమలాగునఁ దియ్యదనంబు పలుకులనెలకొన నాప్తులతో సంభాషణంబు సలుపుచుఁదాన విద్యనభ్యసింపఁజేరిన లేఖతరుశాఖలాసించుజాడఁజెలికాని కైదండఁ గొనుచుఁ జం ద్రాంగదక్షమాతలేశ్వరుండొక్క మణిమంచంబునఁ బర్వతశిఖరంబున వసియించు సింగంపుఁగొదమ వైఖరి నధివసించియున్న సమయంబునఁ జిత్రసేనధరారమణుండు చిత్రరేఖంగనుంగొని సీయనుంగునెచ్చెలివైన సీమంతినిందోకొని రమ్మనియానతిచ్చిన నవ్విలాసిని యంతఃపురంబునకుంజని విమలకుఁ దద్వృత్తాంతంబువిన్నవించి తదీయాజ్ఞఁగైకొని సీమంతినింజేరి కైసేసి విజ్ఞానజనకుండగు నీజనకుండు నిన్నుఁదోడ్కొనిరమ్మనె స్వయంవరంబునకు విచ్చేయు.

 Tel. 1394

దేవోత్తంస సుధామయూఖ విగళద్దివ్యామృతాన్విత గం
గా వాఃపూర ఝుళంఝుళధ్వనికి ధిక్కారంబుఁ గల్పించుచున్॥ ౧౩౦.

ఉ॥ లాటవిభుం గనుంగొను విలాసవతీ మదను న్మహేంద్రశై
లాటవికు ద్రిపుక్షత మృగాదిరమోదిత తేజు ఖడ్గ లా
లాట విలోచనాప్రతిమ లాస్యవికీర్ణ జటాహితాహ వే
లాటవిరోధి కంఠసముదంచ దసృగ్జలధారుఁ గోమలీ॥ ౧౩౧.

మ॥ నిరతోత్సాహుఁ డితం డమశ్చ్రితవింటే కొమ్మ యీరాజు భీ
కరఖడ్గం బసుదానమందినది నిక్కం బాది నాత్మీయులౌ
ధరణీనాథులచే నటంచు మదిలోఁ దర్కించి తద్వక్త్రి మా
దరవృత్తిన్ గలనేనిఁ గన్గొనరు ప్రత్యర్థి క్షమాపాలికల్॥ ౧౩౨.

సీ॥ సంతతసామ్రాజ్య సంపన్నుఁడగుమేటి యెల్లరాజులఁ దాన యేలుఱేఁడు
నిరతంబుగురుభక్తి నెగడురాజన్యుండు కంసుఁగుందనులేని ఘనయశుండు
సర్వజ్ఞసన్నుతిఁ జాలఁగల్గినధీర వరరూపవిభ్రమ వైభవుండు
జాతికెల్లను వన్నె సవదరించినరాజు కుజనుల శిక్షించు కోవిదుండు
మాళవాధిపుఁ డీతఁడో బాల చూడు। వీనితో సాటి సేయంగఁ బూని యహహ
తలఁపవచ్చునె యొక్క సౌందర్యవిభవ।మాత్ర నలరాజు రాజు మన్మథుని మధుని॥

మ॥ తరుణీ విక్రమశాలి యీనృపతి యేతత్ఖడ్గకృత్తారి భూ
వరవర్గంబు సురత్వమొంది సుమముల్ వర్షించు మున్మున్న ని
ర్జరు లెంతేని ప్రసూనవృష్టి గురియన్ స్వారాజ్య సౌఖ్యాప్తి వి
స్ఫురణం గూర్చిన మేల్దలంచి యితనిం బూజించు చందంబునన్ ॥ ౧౩౪.

సీ॥ ఈ రూపకందర్పుఁ జేరియుండఁగఁ జుమీ యిల నందములకంద మేరుపడియె
నీ కళాపాంచాలు నెనసియుండఁగఁ జుమీ నెఱనీటునకు నీటునివ్వటిల్లె
నీ మహీదేవేంద్రు నెలమిఁ జెందఁగఁ జుమీ భోగంబులకుఁ జాల భోగమొదవె
నీ రాజపరమేశుఁ గోరి పొందఁగఁ జుమీ నెగడుపాండితికిఁ బాండితిఘటిల్లె
నారయనియంచ మించు నపార వరక్ర। పా రమాపాల విభుని నేపాలవిభుని
తనుసామ్రాజ్యకరకటాక్షాంచలములఁ। జెలువుగనుపట్టఁగనుఁగొం టెకలువకంటి॥

లలనామన్మథుఁ డీతఁ డేతదరిజాలం బార్తిమైఁ గానన
స్థలి బాలై చనుచుండి యెండలకు నోర్చంజాలకెంతే శిరం
బులపైఁ జెక్కిన పల్లవంబులు కడున్ బాల్పారు భస్మగ్గునన్
గలయంగా నఱకాలిమంట తలకెక్కం బారు చందంబునన్॥ ౧౩౬.

మనుటయు మనంబుననుల్లసిల్లి పరివేష్టిత సహస్ర మధుపాలకియగు పాలకి నెక్కి సకలదేశాధీశనూత్న చిరత్నరత్నకోటీర కోటిదివ్యన్మణి ఘనఘృణి వితాన కల్పిత విచిత్రవితానరంగంబునా నొప్పు స్వయంవరరంగంబుఁ బ్రవేశించియచ్చటఁబల్యంకికావరోహణంబాచరించి॥ ౨౮.

స్వయంవరాగతసీమంతినీ వర్ణనము.

సీ॥ వలరాజుటెక్కెల గెలుచు నేత్రములు నా వలరాజుటెక్కెలఁ గలమొగంబు
మెఱుఁగుఁదీఁగలమించు నా అపుచక్కని మేను మెఱుపుఁదీఁగలమించు మెఱుపుఁ గేలు
రసదాళి రుచిమీటు నాసపరికెమ్మోవి రసదాళిరుచిమీటు ముసురు కురులు
నగజాతిభూతిని నవ్వు పాలిండ్లు పన్నగజాతి భూతిని దెగడు నారు
కుందనము గేఁరు చెక్కు కుల్కుందనంబుఁ। బల్లవమునవ్వు చరణ సంపల్లవంబు
రంజిలఁగ మించు శుభగుణారామవాటి। నిబిడరుచికోటి సీమంతినీ వధూటి ॥

సీ॥ తనలేఁతకెమ్మోవి తళుకుటీరెండల మోహంపు చీఁకట్లు ముంచుకొనఁగఁ
దనమోముజాబిల్లి గొనబు వెన్నెలలను హృదయారవిందంబు లెదురుకొనఁగఁ
దనమేని సంపంగి తావిపూఁగొమ్మను చూపుతుమ్మెదగుముల్ జుట్టుకొనఁగఁ
దన నీలధమ్మిల్ల దర్వీకరంబుపై వలపు టూరుపుగాడ్పులొలయఁదివుర
సొగసియాశ్చర్యమునఁ దన సోయగంబుఁ। గాంతులెదనూరఁ గన్నుల కరువుదీర
రాణదనరారఁ గడునాయారంబు మీఱఁ। జూచునృపతులధైర్యంబుఁజూఱఁగొనుచు॥

క॥ నడ రత్నపుబొమ్మ గతిఁ। వెడవిల్తుని మత్తదంతి విధమున నచటన్
విడివడి తిరిగెడు రతి చెం। పుడు చిలుకబలెన్ సఖీసమూహావృతయై॥

సీ॥ తమ్ములఁ జెనఁగొన్న తరణిదీధితులునాఁ గరపద్మరాగ కంకణము లలర
గగనంబు వలగొన్న గాంగఝరంబునా మించుఁగొనున హీరకాంచి మెఱయఁ
గిసలయంబుల మూఁగు భసల జాలములునా నంఘ్రుల నీలంపు టందెలెసఁగ
గిరులపైఁ బారలు నిర్ఝరుల తుంపురులునాఁ జనుదోయిముత్తెసరములమరఁ
బుష్పరాగంపు టుంగరములు గిరీటి। పచ్చ తాయెతుల్ పగడంపు బన్నసరను
వాలుగోమేధికపు మొలనూలి ఘంట। లడర వైడూర్యములతాళి జెడఁగుఁజూప॥

క॥ కలయఁగ నంతటఁ దనపై। నిలిచిన నిఖిలావనీశ నికర కటాక్షాం
చలధారంబునఁ బోలెం। బొలఁతుక యతిమందగమనమునఁ జనుదెంచెన్॥

* చిత్రరేఖ సీమంతినికి సకలదేశాధీశులవేఱ్వేఱ వర్ణించిచెప్పుట.

శా॥ ఆవేళం జనువొప్పఁగా సకల దేశాధీశులంజూచి నా
చావైలక్షణి చిత్రరేఖ పలికెన్ సంధ్యాతినృత్య స్పృహా